LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక 202, | పేజీలు -12 | గురువారం - 21 - మే - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## భారత పర్యటనకు రష్యా అధ్యక్షుడు పుతిన్..

సెప్టెంబర్‌లో రానున్న రష్యా అధ్యక్షుడు



- ధృవీకరించిన రష్యా అధ్యక్ష భవనం
- బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనున్న పుతిన్
- ఏడాది వ్యవధిలో రెండోసారి భారత్‌కు

## నైజీరియాలో ఐసిస్‌పై వైమానిక దాడులు.. 175 మంది ఉగ్రవాదుల హతం



- నైజీరియాలో అమెరికా, స్థానిక బలగాల సంయుక్త దాడులు
- ఉగ్ర స్థావరాలు, ఆయుధ డిపోలు ధ్వంసం
- ఇటీవలే ఐసిస్ సెకండ్ ఇన్ కమాండ్‌ను మట్టుబెట్టిన దళాలు

## తెలంగాణలో భగభగ: 47 డిగ్రీలకు చేరనున్న ఎండలు, పలు జిల్లాలకు రెడ్ అలర్ట్



- గురువారం నుంచి మరింత పెరగనున్న ఎండల తీవ్రత
- పలు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ
- రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 47 డిగ్రీలకు చేరే అవకాశం


# ప్రాజెక్టుల భూసేకరణనూ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి

### 1226 గ్రామాలకు తాగునీరు : మంత్రి ఉత్తమ్

- 'పాలమూరు'కు యుద్ధప్రాతిపదికన భూసేకరణ
- జిల్లాలోని ఇతర ప్రాజెక్టుల పెండింగ్ బిల్లులను చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- భూసేకరణలో జాప్యం జరగకుండా తక్షణమే బిల్లుల చెల్లింపులు జరిగేలా చూస్తాం
- జూరాల పూడిక తొలగింపు



హైదరాబాద్: పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియను దగ్గరుండి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టుల భూసేకరణనూ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. భూసేకరణలో జాప్యం జరగకుండా తక్షణమే బిల్లుల చెల్లింపులు మిగతా..2లో




- ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం కొత్త హెల్త్ స్కీమ్
- మెరుగైన వైద్య సేవల కోసం కొత్తగా "ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్" ఏర్పాటు
- అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ
- కుటుంబ సభ్యుల వివరాలతో సహా పూర్తి డేటాను సమర్పించాలి



## 23న మంత్రివర్గ భేటీ

- 23న యాదగిరిగుట్టలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన
- రెండోదశ ఇందిరమ్మ ఇళ్ల పథకం జూన్ 2 నుంచి ప్రారంభం
- లబ్ధిదారుల ఎంపికలో విధివిధానాలు, మార్పులపై మంత్రివర్గంలో చర్చ
- హ్యామ్ రోడ్లు టెండర్ల ప్రక్రియ ముగియడంతో.. పనుల వేగవంతంపై కీలక నిర్ణయం

# 21వ తేదీన పూర్తిస్థాయి కేంద్ర మంత్రివర్గ సమావేశం

### బీజేపీ రాజకీయం.. కేంద్ర కేబినెట్‌లో సమూల మార్పులు?

- మంత్రివర్గ విస్తరణ తథ్యమంటూ ఢిల్లీలో రాజకీయ చర్చలు
- పార్టీతోపాటు ప్రభుత్వంలోనూ కొత్త సమీకరణాలకు బీజేపీ అధిష్టానం తెరలేపే అవకాశం



న్యూఢిల్లీ: దేశ రాజకీయాల్లో కీలక పరిణామాలకు అధికార బీజేపీ రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. కీలకమైన ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రక్రియ ముగియడంతో మంత్రివర్గ విస్తరణ తథ్యమంటూ ఢిల్లీలో రాజకీయ చర్చలు జోరందుకున్నాయి. వచ్చే ఏడాది వివిధ రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలు, మిగతా..2లో




## రాష్ట్రంలో ఏఐతో చేపడుతున్న ప్రాజెక్టులపై డాక్యుమెంటేషన్..

- ప్రపంచ బ్యాంకు రుణానికీ ఏఐ కీలకం!
- అంతర్జాతీయ సమావేశంలో వివరాల సమర్పణ

హైదరాబాద్: ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లో కృత్రిమ మేధ(ఏఐ) వినియోగం విస్తృతమవుతోంది. వైద్య రంగంలోనూ ఏఐ ఆధారంగా అనేక ఆవిష్కరణలు వస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రానికి మంజూరు మిగతా..2లో

# దేశం భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని చూడబోతోంది..

### మోదీ విధానాలపై రాహుల్ గాంధీ ఫైర్

- మోదీ విదేశీ పర్యటనలపై విరుచుకుపడ్డ రాహుల్ గాంధీ
- దేశంపై పెద్ద ఆర్థిక తుపాను విరుచుకుపడుతుందని హెచ్చరిక
- ఆర్థిక సంక్షోభం సామాన్యులనే దెబ్బతీస్తుందని వ్యాఖ్య
- అదానీ, అంబానీలు, మోదీ ప్యాలెస్‌లో సురక్షితంగా ఉంటారని విమర్శ



ఢిల్లీ: దేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశాల్లో పర్యటిస్తున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. సొంత నియోజకవర్గమైన రాయ్‌బరేలీలో పర్యటించిన ఆయన చురువా హనుమాన్ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా మిగతా..2లో

## స్విచ్‌లు నొక్కడం తప్ప జగన్ చేసిందేమీ లేదు: షర్మిల

- వైఎస్సార్ ఆశయాలకు జగన్ తూట్లు పొడిచారన్న షర్మిల
- బటన్లు నొక్కినంత మాత్రాన మళ్లీ సీఎంలు కాలేరని ఎద్దేవా




అమరావతి: వైసీపీ అధినేత, తన సోదరుడు జగన్ పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ ఆశయాలకు జగన్ తూట్లు పొడిచారని ఆమె ధ్వజమెత్తారు. వైఎస్సార్ పేరు చెప్పుకుని 'ఒక్క ఛాన్స్' అంటూ సీఎం అయిన జగన్, ఐదేళ్ల పాలనలో కేవలం స్విచ్‌లు నొక్కడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కేవలం బటన్లు నొక్కితే మళ్లీ మళ్లీ సీఎంలు కాలేరని, కనీసం ఎమ్మెల్యేలు, ఎంపీలకు కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వని పరిస్థితి నాడు ఉందని మండిపడ్డారు. విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. తండ్రి ఆశయాల పేరిట ఓట్లు వేయించుకుని, అధికారంలోకి వచ్చాక ఆ ఆశయాలనే జగన్ నాశనం చేశారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో ప్రజలపై భారాలు మోపిన వైసీపీ నేతలు, ఇప్పుడు ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. జగన్ సీఎం అయ్యాక కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి తల ఊపుతూ, అక్రమ పొత్తు పెట్టుకున్నారని షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు.

## అందరి డేటా నా దగ్గర ఉంది




- ప్రసంగాలు సరే.. పనితీరు మెరుగవ్వాలి..
- అధికారం ఉందని పదిమందిని వెంటేసుకుని తిరగడం కాదు. అలా చేస్తే పార్టీ నిర్వీర్యమవుతుంది
- పార్టీ కోసం పనిచేసేవారిని వదిలి.. మీ ఇళ్లలో ఉండేవారికి పదవులు ఇవ్వడం, ఆపై మీరే పెత్తనం చేయడం తగదు
- దురుసుతనం తగ్గించుకుని.. అందరితో కలిసి వెళ్లాలి'
- రాష్ట్రంలోని ఎమ్మెల్యేలందరిలో కావలి ఎమ్మెల్యే 107వ స్థానంలో ఉన్నారు

# విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం

### మత్స్య ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్‌లా వ్యవహరిస్తా

- మత్స్య ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్లా వ్యవహరిస్తానన్న సీఎం చంద్రబాబు
- వేట నిషేధ సమయంలో 1.30 లక్షల కుటుంబాలకు రూ. 262 కోట్ల ఆర్థిక సాయం
- మత్స్యకార మహిళల కోసం సీఫుడ్ సాగు, 60% సబ్సిడీపై 200 మెకనైజ్డ్ బోట్లు
- మన జలాల్లో గస్తీ పెంచి ఇతర రాష్ట్రాల బోట్లను అడ్డుకుంటామని హామీ
- జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం, తీర గ్రామాలకు మెటల్ రోడ్ల ప్రకటన



అమరావతి: గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో విధ్వంసానికి గురైందని, మత్స్య రంగం కూడా తీవ్రంగా దెబ్బతిందని చంద్రబాబు ఆరోపించారు. మిగతా..2లో

# తెలంగాణలో భగభగ: 47 డిగ్రీలకు చేరనున్న ఎండలు, పలు జిల్లాలకు రెడ్ అలర్ట్

తెలంగాణ: తెలంగాణ అగ్నిగుండంలా మారుతోంది. రాష్ట్రంలో ఎండల తీవ్రత ప్రమాదకర స్థాయికి చేరింది. గురువారం నుంచి ఉష్ణోగ్రతలు మరింత పెరిగి 47 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మంగళవారం వడదెబ్బ కారణంగా రాష్ట్రంలో నలుగురు మృతి చెందడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు

మంగళవారం రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏకంగా 19 జిల్లాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఎండ తీవ్రతకు నిదర్శనంగా నిలుస్తోంది. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం అయిలాపూర్‌లో అత్యధికంగా 45.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. నల్గొండ, నిర్మల్, సిద్దిపేట, మంచిర్యాల, పెద్దపల్లి, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, సిరిసిల్ల, ఆసిఫాబాద్ జిల్లాల్లో అనేకచోట్ల 45 డిగ్రీల మార్కును దాటింది. హన్మకొండ, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి వంటి జిల్లాల్లో 44-45 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. హైదరాబాద్ నగరంలోనూ ఎండ తీవ్రత 43 డిగ్రీలకు చేరింది.

రెడ్ అలర్ట్, వడగాల్పుల హెచ్చరిక

రానున్న రెండు రోజులు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, వరంగల్, జనగామ, భూపాలపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45-47 డిగ్రీల మధ్య నమోదవుతాయని, ప్రజలు మధ్యాహ్నం వేళ ఇళ్లకే పరిమితం కావాలని సూచించింది. మరోవైపు నిజామాబాద్ జిల్లాలోని అన్ని మండలాల్లో మంగళవారం 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవడంతో అక్కడ కూడా రెడ్ అలర్ట్ జారీ చేశారు.

ఎండవేడికి ప్రమాదాలు.. అకాల వర్షాలు

ఎండల తీవ్రతకు ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై మంగళవారం మధ్యాహ్నం ఓ కారు ఇంజిన్‌లో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. మరోవైపు, కొన్ని ప్రాంతాల్లో అకాల వర్షాలు, గాలివాన బీభత్సం సృష్టించాయి. నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలంలో గాలివానకు భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్‌లో గాలి దుమారానికి ఇళ్లపై రేకులు ఎగిరిపడ్డాయి. మెదక్, సిద్దిపేట జిల్లాల్లోనూ అకాల వర్షం కురిసింది.

వడదెబ్బతో నలుగురి మృతి

రాష్ట్రంలో మంగళవారం వడదెబ్బకు నలుగురు ప్రాణాలు కోల్పోయారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన రైతు రాచర్ల రాజు (50), వికారాబాద్ జిల్లాకు చెందిన కార్మికుడు సామెల్ (35), ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కనక లచ్చు (52), శాంతినగర్‌కు చెందిన బిరుదుల కిరణ్‌కుమార్ (45) వడదెబ్బ తగిలి మృతి చెందారు.

# 23న మంత్రివర్గ భేటీ

హైదరాబాద్: రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈనెల 23వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరగనుంది. తొలుత ఈనెల 21న నిర్వహించనున్నట్లు ప్రభుత్వం జీవో విడుదల చేసినా.. అదేరోజు సరస్వతి అంత్య పుష్కరాలు ప్రారంభం కానున్నందున 23వ తేదీకి మంత్రిమండలి సమావేశాన్ని మార్చుతూ సర్కారు నిర్ణయం తీసుకుంది. 23న యాదగిరిగుట్టలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో.. అదేరోజు అక్కడే క్యాబినెట్ భేటీ ఉంటుందనే ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వవర్గాలు మాత్రం హైదరాబాద్‌లోనే మంత్రివర్గ సమావేశం ఉంటుందని స్పష్టం చేశాయి. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. రెండోదశ ఇందిరమ్మ ఇళ్ల పథకం జూన్ 2 నుంచి ప్రారంభం కానుండటంతో.. లబ్ధిదారుల ఎంపికలో విధివిధానాలు, మార్పులపై మంత్రివర్గంలో చర్చించనున్నారు. హ్యామ్ రోడ్ల టెండర్ల ప్రక్రియ ముగియడంతో.. పనుల వేగవంతంపై కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. భూముల విలువల్లో సవరణ, సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యోగులు, పింఛనుదారుల ఆరోగ్య కార్డులు, ఉద్యోగ నియామకాలు, ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణ, జర్నలిస్టుల ఇళ్లస్థలాల అంశాలను చర్చించే అవకాశాలున్నాయి. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నూతన సంక్షేమ కార్యక్రమాలు, పథకాల ప్రారంభంపై ఈ సందర్భంగా చర్చించనున్నట్లు తెలిసింది.

# ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం కొత్త హెల్త్ స్కీమ్

హైదరాబాద్: ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా "ఎంప్లాయి హెల్త్ కేర్ ట్రస్ట్"ను ఏర్పాటు చేసింది. ఈ కొత్త హెల్త్ స్కీమ్ అమల్లో భాగంగా రాష్ట్ర ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకం ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు వైద్య భద్రత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోంది. ఉద్యోగుల ఆరోగ్య సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల పూర్తి సమాచారాన్ని సేకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించింది. ఆర్థిక శాఖ సూచనల ప్రకారం ప్రతి ఉద్యోగి, పెన్షనర్ తమ కుటుంబ సభ్యుల వివరాలతో సహా పూర్తి డేటాను తప్పనిసరిగా సమర్పించాలి. ఈ సమాచారం భవిష్యత్తులో ఆరోగ్య సేవలు, క్యాష్‌లెస్ చికిత్స వంటి ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుంది. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగుల వివరాలను ఐఎఫ్ఎంఐఎస్-హెచ్ఆర్ పోర్టల్లో మే 31వ తేదీలోపు అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నిర్ణీత గడువులోగా సమాచారం నమోదు చేయాలని లేదంటే భవిష్యత్తులో ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# భారత పర్యటనకు రష్యా అధ్యక్షుడు పుతిన్..

ఢిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది సెప్టెంబర్ 12, 13 తేదీల్లో భారత్ లో పర్యటించనున్నారు. భారత్ ఆతిథ్యమిస్తున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీ రానున్నట్లు ఆ దేశ అధ్యక్ష భవనం 'క్రెమ్లిన్' మంగళవారం అధికారికంగా ధృవీకరించింది. భారత్, రష్యా మధ్య వ్యూహాత్మక, రక్షణ రంగ బంధం బలపడుతున్న తరుణంలో పుతిన్ పర్యటన ఖరారు కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. గత డిసెంబర్‌లో జరిగిన 23వ భారత్-రష్యా వార్షిక సదస్సు కోసం పుతిన్ ఢిల్లీకి వచ్చారు. ఆ సమయంలో మోదీతో కలిసి ద్వైపాక్షిక సంబంధాల విస్తరణపై చర్చలు జరిపారు. ఆ పర్యటన జరిగిన ఏడాదిలోపే పుతిన్ రెండోసారి భారత్‌కు వస్తుండటం గమనార్హం. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం 2022లో ప్రారంభమైన తర్వాత పుతిన్ గతేడాది డిసెంబర్‌లోనే మొదటిసారి భారత్‌లో అడుగుపెట్టారు. దానికి ముందు ఆయన 2021లో ఢిల్లీని సందర్శించారు. భారత్-రష్యా మధ్య ఏటా ఒకసారి ఇరు దేశాల అధినేతలు భేటీ అయ్యే సంప్రదాయం ఉంది. ఒక ఏడాది భారత్‌లో జరిగితే, మరో ఏడాది రష్యాలో ఈ వార్షిక సదస్సు జరుగుతుంది. భారత్ నేతృత్వంలో ఢిల్లీలో జరగబోయే ఈ ప్రతిష్ఠాత్మక బ్రిక్స్ సదస్సులో.. ప్రపంచ భద్రతా సవాళ్లు, ఆర్థిక సహకారం బలోపేతం చేయడం వంటి కీలక అంశాలపై సభ్య దేశాల అధినేతలు చర్చించనున్నారు.

# నైజీరియాలో ఐసిస్‌పై వైమానిక దాడులు.. 175 మంది ఉగ్రవాదుల హతం

ఢిల్లీ: పశ్చిమాఫ్రికా దేశం నైజీరియాలో ఇస్లామిక్ స్టేట్ (ఐసిస్) ఉగ్రవాదులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. దేశ ఈశాన్య ప్రాంతంలో అమెరికా, నైజీరియా బలగాలు సంయుక్తంగా జరిపిన వైమానిక దాడుల్లో 175 మందికి పైగా ఐసిస్ ఫైటర్లు హతమయ్యారు. ఈ విషయాన్ని నైజీరియా సైన్యం అధికారికంగా ధ్రువీకరించింది. నైజీరియా ఆర్మీ అధికార ప్రతినిధి సమైలా ఉబా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. "యుద్ధ క్షేత్రంలో 175 మందికి పైగా ఐసిస్ మిలిటెంట్లు హతమయ్యారు" అని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఉగ్రవాదుల చెక్‌పోస్టులు, ఆయుధ డిపోలు, లాజిస్టిక్స్ కేంద్రాలతో పాటు వారికి నిధులు సమకూర్చే నెట్‌వర్క్‌ల ప్రధాన కార్యాలయాలను కూడా ధ్వంసం చేసినట్లు వివరించారు. కొన్ని నెలలుగా నైజీరియా, అమెరికా మధ్య సైనిక సహకారం గణనీయంగా పెరిగింది. గత వారం కూడా ఇరు దేశాల బలగాలు సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో ఐసిస్ గ్లోబల్ సెకండ్-ఇన్-కమాండ్ అబు-బిలాల్ అల్-మినుకి హతమయ్యాడు. తీవ్రవాదంపై పోరాటంలో ఇది ఒక కీలక సహకారానికి నిదర్శనమని నైజీరియా అధ్యక్షుడు బోలా టినుబు పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌పై అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, తన ఆదేశాల మేరకు అమెరికా, నైజీరియా బలగాలు ఈ క్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశాయని తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో తెలిపారు. లక్ష్యాలను గుర్తించడంలో, నిఘా సమాచారాన్ని సేకరించడంలో నైజీరియా బలగాలు కీలక పాత్ర పోషించాయని ఆఫ్రికామ్ కమాండర్ డాగ్విన్ ఆండర్సన్ వెల్లడించారు. ఐక్యరాజ్యసమితి నివేదికల ప్రకారం, 2009 నుంచి బోకో హరామ్, ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థల కారణంగా నైజీరియాలో 40,000 మందికి పైగా మరణించగా, 20 లక్షల మందికి పైగా నిరాశ్రయులయ్యారు.

# అందరి డేటా నా దగ్గర ఉంది

అమరావతి: అధికారం ఉందని పదిమందిని వెంటేసుకుని తిరగడం కాదు. అలా చేస్తే పార్టీ నిర్వీర్యమవుతుంది. పార్టీ కోసం పనిచేసేవారిని వదిలి.. మీ ఇళ్లలో ఉండేవారికి పదవులు ఇవ్వడం, ఆపై మీరే పెత్తనం చేయడం తగదు. కొన్ని క్లస్టర్లు, పంచాయతీల్లో పరిశీలిస్తే.. పార్టీ పరిస్థితి సీ గ్రేడ్‌కు పరిమితమైంది. అందరినీ కలుపుకొని పోవాలి. పార్టీలోనే ఉంటూ కొందరు అలకబూని ఇంట్లో ఉంటున్నారు. ఇది చాలా ప్రమాదకరం. ఎమ్మెల్యేగా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించాలి. దురుసుతనం తగ్గించుకుని.. అందరితో కలిసి వెళ్లాలి' అని కావలి ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డికి సీఎం చంద్రబాబు సూచించారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం తుమ్మలపెంటలో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. 'రాష్ట్రంలోని ఎమ్మెల్యేలందరిలో కావలి ఎమ్మెల్యే 107వ స్థానంలో ఉన్నారు. అందరి డేటా నా దగ్గర ఉంది. కార్యకర్తలు కూడా రోడ్లపైకి రావాలి. ప్రతిపక్షంలో ఉంటేగానీ జ్ఞానోదయం కాదా? మహిళలకు సగభాగం రిజర్వేషన్లు అని చెబుతున్నా.. కార్యక్రమంలో మహిళలు తక్కువగా ఉండడమేంటి? ఈ ఏడాదిలోనే సహకార, స్థానికసంస్థల ఎన్నికలు జరుగుతాయి. వాటిలో కూటమి అభ్యర్థులు విజయం సాధించాలి. 2019-24 మధ్యలో జరిగిన పాలనను ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకోవాలి' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం

మొదటి పేజి తరువాయి

"గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలు చేస్తోంది. బాబాయ్ హత్య నుంచి కుట్రల వరకు వారిది విధ్వంసమే. ఆ విధ్వంసాన్ని సరిదిద్దడానికి మాకు 23 నెలలు పట్టింది. ఇప్పుడు రాష్ట్రం బుల్లెట్ స్పీడ్‌తో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది" అని అన్నారు. రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులతో 24 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తున్నామని, రాయలసీమలో డిఫెన్స్, ఏరోస్పేస్ పరిశ్రమలు, తిరుపతి వద్ద రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్లాంట్ వస్తున్నాయని వివరించారు.

బీసీల సంక్షేమమే టీడీపీ డీఎన్ఏ

టీడీపీ డీఎన్ఏలోనే బీసీలు ఉన్నారని, వారికి దశాబ్దాల అనుబంధం ఉందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. బీసీలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి రుణం తీర్చుకుంటామని చెప్పారు. చేనేతలకు, నాయీ బ్రాహ్మణులకు, వడ్డెర్లకు, గీత కార్మికులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, వారి జీవన ప్రమాణాలు పెంచడమే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, అచ్చెన్నాయుడు, ఫరూఖ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

"చేపలు పట్టడమే కాదు, వాటిని అమ్ముకోవడంలోనూ మత్స్యకారులకు అండగా ఉంటాను. మీ ఉత్పత్తులకు మంచి ధర వచ్చేలా, ప్రపంచవ్యాప్తంగా గిరాకీ సృష్టించేలా ఒక మార్కెటింగ్ మేనేజర్‌లా నేను వ్యవహరిస్తాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. చేపలు మంచి పౌష్టికాహారమని, ప్రోటీన్లు అధికంగా ఉండే ఈ ఆహారానికి ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉందని, ఈ అవకాశాన్ని మన మత్స్యకారులకు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. కేవలం వేటకే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతికతతో, కొత్త ఆదాయ మార్గాలతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం, తుమ్మలపెంట గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా, చేపల వేట నిషేధ కాలానికి గాను 1,30,796 మత్స్యకార కుటుంబాలకు, ఒక్కొక్కరికి రూ. 20,000 చొప్పున మొత్తం రూ. 261.50 కోట్ల ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి వారి ఖాతాల్లోకి జమ చేశారు. సీఎం ప్రసంగిస్తుండగానే లబ్ధిదారుల ఫోన్లకు డబ్బులు జమ అయినట్లు సందేశాలు రావడంతో వారు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

మత్స్యకారుల హక్కులు, వనరులపై పూర్తి అధికారం

"ఈ తీరం మనది, ఈ బోటు మనదే, ఇక్కడి సంపద కూడా మనదే. ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదు," అని ముఖ్యమంత్రి చంద్రబాబు గట్టిగా చెప్పారు. మన సముద్ర జలాల్లోకి పొరుగు రాష్ట్రాల బోట్లు వస్తే సహించేది లేదని, తీరప్రాంతంలో గస్తీ పెంచి మత్స్యకారుల హక్కులను కాపాడతామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లు, చెరువులు నిండుగా ఉన్నాయని, ఆ నీటి వనరుల్లో చేపల పెంపకం చేసుకునే హక్కును మత్స్యకారులకే కట్టబెట్టామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఫిష్ సీడ్ అందించాలని మత్స్యశాఖను ఆదేశించినట్లు వెల్లడించారు. మత్స్యకారుల వేటను సులభతరం చేసేందుకు, 60 శాతం సబ్సిడీతో 200 కొత్త మెకనైజ్డ్ బోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు సీవీడ్ సాగు

మత్స్యకార పురుషులతో పాటు, మహిళల ఆర్థిక సాధికారతకు కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. మత్స్యకార, డ్వాక్రా సంఘాల మహిళలకు అదనపు ఆదాయం కల్పించే లక్ష్యంతో 'సీవీడ్' (సముద్రపు నాచు) సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సీఎస్ఎంసీఆర్ఐ సహకారంతో మహిళలకు సీవీడ్ సాగులో శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దీని ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతామని ఆయన హామీ ఇచ్చారు. సభా వేదిక వద్ద ఏర్పాటు చేసిన సీవీడ్, తీరప్రాంత నిఘా కేంద్రం స్టాళ్లను ఆయన సందర్శించి, అధికారుల పనితీరును అభినందించారు.

అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన

తీరప్రాంత అభివృద్ధిలో మత్స్యకారులను భాగస్వాములను చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. రూ. 288 కోట్లతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేపడుతున్నామని, దీని ద్వారా మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలోని 25 మత్స్యకార గ్రామాలను కలుపుతూ మెటల్ రోడ్లు నిర్మిస్తామని, నార్త్ బకింగ్‌హామ్ కెనాల్ పూడికతీతకు రూ. 6.19 కోట్లు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. కావలి ప్రాంతంలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటుతో స్థానికులకే ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. తుమ్మలపెంట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

# ప్రాజెక్టుల భూసేకరణనూ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి

మొదటి పేజి తరువాయి

భూసేకరణలో జాప్యం జరగకుండా తక్షణమే బిల్లుల చెల్లింపులు జరిగేలా చూస్తామన్నారు. ఎంసీఆర్‌హెచ్ఆర్డీలో మంగళవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో ఆయన సమావేశమై సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తికి కీలక సూచనలు చేశారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టుల పెండింగ్ బిల్లులను చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై సంబంధిత జిల్లాధికారులతో జిల్లా మంత్రులు సమీక్షించి పనుల్లో పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు.

1226 గ్రామాలకు తాగునీరు : మంత్రి ఉత్తమ్

పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు తొలిదశ కింద నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట, వికారాబాద్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లోని 1226 గ్రామాలకు తాగునీటి సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రతిష్ఠాత్మక పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు అనుబంధ సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని కరువు పీడిత జిల్లాల్లో 12.30 లక్షల ఎకరాలకు సాగునీటితోపాటు తాగునీరు, పారిశ్రామిక నీటి సరఫరా అందిస్తామన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మంగళవారం జిల్లా ప్రాజెక్టులపై సచివాలయంలోఉత్తమ్ సమీక్షించారు. ప్రాధాన్యతలను పున:సమీక్షించడానికి, పనులను వేగవంతం చేయడానికి పక్షం రోజుల్లోగా మరోసారి జిల్లా ప్రాజెక్టులపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని జిల్లా ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చారు.

జూరాల పూడిక తొలగింపు

గత బీఆర్ఎస్ పాలనలో పాలమూరు ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ అన్నారు. పూడికతో జూరాల ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం 8 టీఎంసీల కంటే తగ్గిపోయిందన్నారు. జలాశయాల పునరుద్ధరణకు కేంద్రం అమలు చేస్తున్న 'డ్రిప్'పథకం కింద జూరాల ప్రాజెక్టును చేర్చి ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర జలశక్తి శాఖకు ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. డ్రిప్ కింద పూడికతీతతోపాటు ప్రాజెక్టు భద్రత, నిల్వ సామర్థ్యం, నిర్వహణ మెరుగు అవుతుందని తెలిపారు.

# 21వ తేదీన పూర్తిస్థాయి కేంద్ర మంత్రివర్గ సమావేశం

2029 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీతోపాటు ప్రభుత్వంలోనూ కొత్త సమీకరణాలకు బీజేపీ అధిష్టానం తెరలేపే అవకాశముందని సమాచారం. ఈ నేపథ్యంలోనే ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈనెల 21వ తేదీన పూర్తిస్థాయి కేంద్ర మంత్రివర్గ సమావేశం జరగనుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రభుత్వ పథకాల అమలు, వివిధ మంత్రిత్వ శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై రేపటి కేబినెట్ సమావేశంలో సమీక్ష జరగనుందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్, అస్సాంలో మెరుగైన ఫలితాలు సాధించడం, పుదుచ్చేరిలో ఎన్డీయే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం వంటి పరిణామాల నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. 2027లో ఉత్తరప్రదేశ్, పంజాబ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఎన్నికల రాష్ట్రాలకు ప్రాధాన్యం ఇస్తూ కొత్త మంత్రివర్గం, పార్టీ జాతీయ బృందం రూపుదిద్దుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. యువత, మహిళల్లో కొత్త వారికి అవకాశం కలి?పస్తూ, కొంతమంది సీనియర్ నేతలను పార్టీ సంస్థాగత బాధ్యతలకు అప్పగించేలా కేబినెట్ పునర్వ్యవస్థీకరణకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాని రెండోసారి అధికారం చేపట్టాక 2.0 ప్రభుత్వంలో 2021 జూలైలో కేబినెట్‌లో భారీ మార్పులు చేపట్టారు. మొత్తం 12 మంది మంత్రులను తప్పించారు. కొత్తగా 36 మందిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు.

# దేశం భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని చూడబోతోంది..

మీడియాతో మాట్లాడారు. దేశంలో సంక్షోభ పరిస్థితులు ఉన్నాయని.. ప్రజలను బయటకు వెళ్లొద్దని ప్రధాని పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయనేమో ప్రపంచమంతా చుట్టేస్తున్నారని రాహుల్ ఎద్దేవా చేశారు. ముందుముందు దేశంపై ఒక పెద్ద ఆర్థిక తుపాను విరుచుకుపడబోతోందని రాహుల్ గాంధీ హెచ్చరించారు. "రాబోయే ఆర్థిక సంక్షోభం అదానీ, అంబానీ, మోదీని ఏమీ చేయలేదు. వాళ్లంతా తమ ప్యాలెస్‌లలో భద్రంగా ఉంటారు. కానీ దేశ యువత, సామాన్య ప్రజలు దీనివల్ల తీవ్రంగా దెబ్బతింటారు. ఇంతకుముందెన్నడూ చూడని భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని దేశం చూడబోతోంది. కష్టకాలం ముందుంది. మోదీ ఆర్థిక విధానాలే ఇందుకు కారణం" అని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రధాని మోదీ ఐదు దేశాల దౌత్య పర్యటనలో భాగంగా మంగళవారం రాత్రి ఇటలీ చేరుకోనున్నారు. అంతకుముందే ఆయన యూఏఈ, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే దేశాల పర్యటనలను పూర్తి చేసుకున్నారు. మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా దేశం రానున్న రోజుల్లో తీవ్ర సంక్షోభం ఎదుర్కోనుందని మోదీ ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని సూచించారు. బంగారం కొనొద్దని, ప్రజా రవాణాను వినియోగించుకోవాలని, వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విదేశీ పర్యటనలను వాయిదా వేసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ తాజాగా ఆయన్ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేశారు.

# రాష్ట్రంలో ఏఐతో చేపడుతున్న ప్రాజెక్టులపై డాక్యుమెంటేషన్..

మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలో రాష్ట్రానికి మంజూరు చేయనున్న రుణంలో కృత్రిమ మేధ సాంకేతికతను ఏ మేరకు వినియోగిస్తున్నారన్న అంశానికి ప్రపంచ బ్యాంకు ప్రాధాన్యం ఇవ్వనుంది. తాజాగా జకార్తాలో 'డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ రెస్పాన్సిబుల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ పీపుల్ సెంటర్డ్ హెల్త్' అనే అంశంపై అంతర్జాతీయ సమావేశం జరగ్గా.. 17 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రం నుంచి కుటుంబ, ఆరోగ్య సంక్షేమ శాఖ కమిషనరేట్ అధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలో ఏఐ సాంకేతికతతో ఏయే ప్రాజెక్టులను ప్రభుత్వం చేపడుతోంది, భవిష్యత్తులో ఈ పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆరోగ్య రంగంలో సేవలను ఎలా మెరుగుపరచనున్నారో ఈ సమావేశంలో పాల్గొన్న ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు రాష్ట్ర అధికారులు వివరాలు అందజేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖకు ప్రపంచ బ్యాంకు రూ.4,500 కోట్ల వరకు రుణం అందించేందుకు ఆమోదం తెలిపింది. ట్రామా, క్యాన్సర్ కేర్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం లాంటి అంశాలతో డీపీఆర్ సిద్ధం చేసి ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు సమర్పించారు. అయితే, రుణం మంజూరు కావడానికి వరల్డ్ బ్యాంకు అనేక అంశాలను పరిగణిస్తుంది. వైద్య ఆరోగ్య శాఖ 'ఏఐ'ని ఎంత సమర్థంగా వినియోగిస్తోందన్న అంశానికి ప్రాధాన్యం ఇస్తోంది. ఈ నేపథ్యంలోనే అధికారులు మనం చేపడుతున్న ఏఐ ఆధారిత ప్రాజెక్టుల గురించి వివరించారు.

రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో లంగ్ క్యాన్సర్‌ను కృత్రిమ మేధ ద్వారా గుర్తించి సర్కారు ఆసుపత్రుల్లో నాణ్యమైన చికిత్స అందించే కార్యక్రమం చేపట్టనున్నారు. రాష్ట్రంలో నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ జబ్బుల తీవ్రత అధికంగా ఉంది. దీని కట్టడికి కృత్రిమ మేధ వినియోగించి ఆరోగ్య సేవలను పెంచాలని సర్కారు నిర్ణయించింది. గర్భిణుల్లో వచ్చే సమస్యలు, మరణాలు తగ్గించేందుకు ఏఐ ఆధారంగా ప్రభుత్వం ఓ ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. ఆయా ప్రాజెక్టుల వివరాలను అధికారులు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు అందజేశారు. కృత్రిమ మేధ ద్వారా చేపడుతున్న ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకు ప్రాధాన్యం ఇస్తోందని జకార్తా సమావేశానికి హాజరైన కుటుంబ, ఆరోగ్య సంక్షేమ శాఖ కమిషనరేట్‌లోని ఎన్‌హెచ్ఎం విభాగం చీఫ్ ఐటీ అధికారి మంజునాథ్ నాయక్ తెలిపారు. రుణంలో మొదటి విడత నిధులు అందడానికి మరో కీలక సమావేశం జరగాల్సి ఉందని ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

# ఒప్పందం కుదరకుంటే విరుచుకుపడతాం



వాషింగ్టన్: పశ్చిమాసియా యుద్ధానికి సంబంధించి తాజాగా తీవ్ర ఉత్కంఠ పరిణామాలు చకచకా చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం తెరవెనక సాగుతున్న చర్చల్లో ఒప్పందం కుదరకుంటే... 2-3 రోజుల్లోనే.. లేదంటే వచ్చే వారం ఆరంభంలో తాము ఇరాన్‌పై దాడులతో విరుచుకుపడతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. "ఇరాన్‌తో భారీస్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. అవి సఫలమై.. మా దాడి ప్రణాళిక శాశ్వతంగా అటకెక్కుతుందని ఆశిస్తున్నా. టెహ్రాన్ చేతికి అణ్వాయుధాలు దక్కకుండా ఉండే ఒప్పందం మాకు ఆమోదయోగ్యమవుతుంది" అని శ్వేతసౌధంలో విలేకర్లతో మాట్లాడుతూ ట్రంప్ పేర్కొన్నారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై భారీ స్థాయిలో వెంటనే దాడులు చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని తమ అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. మంగళవారమే భారీ స్థాయిలో దాడులు జరపాలనుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే అరబ్ దేశాల నేతల విజ్ఞప్తి మేరకు చివరి నిమిషాల్లో ఆ ప్రణాళికను తాత్కాలికంగా పక్కనపెట్టానన్నారు. టెహ్రాన్‌తో చర్చలు సీరియస్‌గా సాగుతున్నాయని, అందరికీ ఆమోదయోగ్యమైన ఒప్పందం కుదిరే అవకాశాలు ఉండటం వల్లే దాడుల నిర్ణయాన్ని ప్రస్తుతానికి ఉపసంహరించుకున్నామని తెలిపారు.

మమ్మల్ని ఓడించడం సాధ్యం కాదు

-ఇరాన్

అమెరికా-ఇజ్రాయెల్ మళ్లీ దాడులు చేస్తే.. తాము యుద్ధరంగంలో కొత్త సాధనాలతో, సరికొత్త విధానాల్లో విరుచుకుపడతామని ఇరాన్ హెచ్చరించింది. తమను దిగ్బంధించడం, ఓడించడం ఎవరికీ సాధ్యం కాదని పేర్కొంది. టెహ్రాన్‌లోని వాలియాస్ స్క్వేర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆ దేశ సైన్యాధికారి బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ అక్రమీనియా ఈ వ్యాఖ్యలు చేశారు. తమ సాయుధ దళాలు గతంలో కంటే ఇప్పుడు మరింత బలంగా, సన్నద్ధంగా ఉన్నాయని ఇరాన్ పేర్కొంది. సైన్యం ట్రిగ్గర్‌పై వేలు పెట్టి సిద్ధంగా ఉందని హెచ్చరించింది.


ట్రంప్, నెతన్యాహులను హతమారిస్తే రూ.560 కోట్లు!

అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహులను హతమారిస్తే.. 58 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.560 కోట్లు) బహుమతిగా ఇస్తామని ఇరాన్ త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు 'ఇస్లామిక్ రిపబ్లిక్ భద్రతా దళాల ప్రతిచర్య' పేరిట బిల్లును సిద్ధం చేస్తున్నట్లు ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ ఇబ్రహీమ్ అజీజ్ తెలిపారు. దీనిపై త్వరలోనే పార్లమెంటులో ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. తమ దేశంలోని బరకాహ్ అణు విద్యుత్కేంద్రంపై ఇటీవల దాడి చేసిన డ్రోన్లు ఇరాక్ భూభాగం నుంచి దూసుకొచ్చాయని యూఏఈ రక్షణ శాఖ మంగళవారం వెల్లడించింది. ఇరాన్ మద్దతున్న షియా మిలీషియాలు వాటిని ప్రయోగించి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

యుద్ధంతో జీవ వైవిధ్యానికి దెబ్బ

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఇటీవల చేసిన దాడులు పర్యావరణానికి హానికరంగా మారి, జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ ఆయిల్ రిఫైనరీపై జరిగిన ఓ దాడితో సముద్ర జలాల్లోకి చమురు చేరి.. అలల ద్వారా పర్షియన్ గల్ఫ్‌లోని శిద్వార్ దీవిపైకి కొట్టుకొచ్చింది. అది జనావాసాల్లేని దీవి. వన్యప్రాణులు చాలానే ఉన్నాయి. చమురు వ్యాప్తితో వాటి మనుగడకు సమస్యలు తలెత్తుతున్నాయి.

# కేంద్రంలో బీజేపీ రాజ్యం కూలబోతోంది: మమత హెచ్చరిక



కోల్‌కత్తా: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీని త్వరలోనే కేంద్రంలో అధికారం నుంచి తొలగిస్తామని మమత చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో బెంగాల్‌లో సువేందు ప్రభుత్వం మైనార్టీ వర్గాలను లక్ష్యంగా చేసుకుందని.. వారి ఇళ్లను, దుకాణాలను అన్యాయంగా కూల్చివేస్తున్నారని ఆరోపించారు. మాజీ సీఎం మమతా బెనర్జీ తన నివాసంలో టీఎంసీ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ..'పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా ఏర్పడిన బీజేపీ ప్రభుత్వం మైనారిటీ వర్గాలను, రోడ్డు పక్కన దుకాణాలు నడిపేవారిని లక్ష్యంగా చేసుకుంటోంది. మైనారిటీ వర్గాలను టార్గెట్ చేస్తున్నారు. దుకాణాలను బుల్డోజర్లతో కూల్చివేస్తున్నారు. ఈ ప్రభుత్వం మన రాజ్యాంగ భావనలు, విలువలతో చెలగాటం ఆడుతోంది. దేశాన్ని పాలిస్తున్న జాతీయ ప్రజాస్వామ్య కూటమికి నాయకత్వం వహిస్తున్న బీజేపీ, సమీప భవిష్యత్తులో కేంద్రంలో అధికారాన్ని కోల్పోతుంది. రాబోయే రోజుల్లో ఢిల్లీలో బీజేపీని అధికారం నుంచి తొలగిస్తారు' అంటూ ఘాటు విమర్శలు చేశారు. అలాగే.. తాను, తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీ ఎలాంటి బెదిరింపులకు లొంగబోనని స్పష్టం చేశారు. ఇక, మమతా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా హాజరయ్యారు. దక్షిణ కోల్‌కతాలోని తన ఇంటిలోని అనధికార కట్టడాలను కూల్చివేయాలని కోల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్ (కేఎంసీ) పంపిన నోటీసుపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ..'వారు ఏం చేయాలనుకున్నా చేయనివ్వండి... నా ఇంటిని కూల్చివేయండి, నాకు నోటీసు పంపండి. నేను ఈ విషయాలకు తలవంచను. మన రాష్ట్రానికి చాలా మంది ముఖ్యమంత్రులు ఉన్నారు, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి లాంటి వారు ఎవరూ లేరు. కెమెరా ముందు డబ్బులు తీసుకుంటూ(2014లో వివాదాస్పద నారద స్టింగ్ ఆపరేషన్) కనిపించిన వ్యక్తిని ముఖ్యమంత్రిని చేశారు. ఏది ఏమైనప్పటికీ, బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుంది అంటూ వ్యాఖ్యలు చేశారు. అయితే, కూల్చివేత నోటీసు పంపిన కేఎంసీ ఇప్పటికీ టీఎంసీ నియంత్రణలోనే ఉందని, మమతకు సన్నిహితుడిగా భావించే ఆ పార్టీ ఎమ్మెల్యే ఫిర్హాద్ హకీం కోల్‌కతా మేయర్‌గా ఉన్నారని ఇక్కడ ప్రస్తావించడం గమనార్హం.

# నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రభుత్వ పాఠశాలలను కే పి జి హెచ్ ఎస్ బొట్టుగూడ లాగా అభివృద్ధి చేయాలి.

తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు,

పూర్వ ఎమ్మెల్సీ అల్లుబెల్లి నర్సిరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మే 20. (లోకల్ గైడ్)తెలంగాణ పౌరస్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పూర్వ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి వసతులు,



విద్యార్థుల సంఖ్యను పరిశీలించగా నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రభుత్వ ఉన్నత ఉ ప్రాథమిక పాఠశాల బొట్టు గూడలను, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తమ కుమారుని పేరిట ఏర్పాటు చేసిన కోమటిరెడ్డి ప్రతీక్ ట్రస్టు ద్వారా ఆధునిక సౌకర్యాలతో కొత్త భవనాన్ని నిర్మించి కల్పించిన సౌకర్యాల కారణంగా అత్యధిక సంఖ్యలో అడ్మిషన్లు జరిగుతున్నవి.పాఠశాలలకు ఆధునిక వసతులతో కొత్త భవనాన్ని నిర్మించడం వలన అడ్మిషన్ల వెల్లువ కొనసాగుతుందని ఈ సంఘటన నిరూపిస్తున్నది. ప్రభుత్వ పాఠశాలకు ఆధునిక సౌకర్యాలతో భవనాలు ఉంటే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి సిద్ధంగా ఉన్నారని ఈ ఘటన తెలుపుతుంది. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 44044 విద్యార్థులు 1వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్నారు. వీరిలో 89.7% ప్రైవేటు పాఠశాలల్లో, 10.3% ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. నల్లగొండ కార్పొరేషన్ లో 56 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అందులో 38 ప్రాథమిక, 3 ప్రాథమికోన్నత, 15 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. కావున ఇదే పద్ధతిలో మరి కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక సౌకర్యాలతో భవనాలను నిర్మిస్తే, నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తూ, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తల్లిదండ్రులకు పిల్లల చదువుల భారం తగ్గుతుంది. నల్లగొండ కార్పొరేషన్ లోని 23 డివిజన్ లో ఉన్న రామగిరి , బోయవాడ పాఠశాలలను విలీనం చేసి ఒకే చోట ఏర్పాటు చేస్తే సుమారు 1000 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉంటుంది. 4 వ డివిజన్ లోని కేశరాజు పల్లి, 27 వ డివిజన్ లోని జేబీఎస్, 15వ డివిజన్ లోని చర్లపల్లి, 14 డివిజన్ లోని మర్రిగూడ, 9 వ డివిజన్లోని అక్కలాయగూడెం పాఠశాలలను కే పి జి హెచ్ ఎస్ లాగా అభివృద్ధి చేస్తే ఆయా ప్రాంత విద్యార్థులకు అనుకూలంగా ఉంటుంది అని కోరుతూ రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి (వారి పీఏ ద్వారా) , నల్లగొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య రెడ్డి లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పౌర స్పందన వేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షులు పాల్వాయి అంజిరెడ్డి, కోశాధికారి వాణిశ్రీ, కార్యదర్శులు జి బిక్షమయ్య, ఎస్ వెంక రెడ్డి, టీఎస్ యుటిఎఫ్ నుండి నర్రా శేఖర్ రెడ్డి, నలపరాజు వెంకన్న లు పాల్గొన్నారు

# పేరేపల్లి ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికై ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆర్ధిక సహాయం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మే 20 : మండలంలోని పేరేపల్లి గ్రామంలో యాదవ సంఘం కుటుంబ సభ్యులు ప్రతిష్టమ్మకంగా నిర్మిస్తున్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి గాను వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను ఆలయ సభ్యులు బుధవారం నాడు క్యాంపు ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గ్రామ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాల గురించి సర్పంచ్ , నాయకులను అడగడం జరిగింది. గ్రామ అభివృద్ధి కొరకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాను అలాగే ప్రతీ ఒక్క ప్రభుత్వ పథకం ప్రజలకు చేరేలా ప్రతి కార్యకర్త ముందుండి నడవాలని కోరడం జరిగింది. ఆలయ నిర్మాణం కై ఎమ్మెల్యే రూ.10,116 / రూపాయలు ఆర్థిక సహాయం యాదవ సంఘం సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ దుర్గాప్రసాద్ , కాంగ్రెస్ నాయకులు బానోత్ వీరభద్రం , మల్లెల నాగేశ్వరరావు , యాదవ్ సంఘ సభ్యులు బండారి నరసింహారావు , బండారి నాగేశ్వరరావు , బండారి మురళి , బొల్ల మధు , బచ్చలకూరి సుందర్ , నున్నా లక్ష్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట పోలీస్ స్టేషన్ బాధ్యతలు స్వీకరించిన నూతన సి ఐ శ్యాంసుందర్

## కాజిపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే(లోకల్ గైడ్ న్యూస్):కాజిపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముఖ్య కార్యకర్తలు,స్టేషన్ బాధ్యతలు స్వీకరించిన నూతన సి ఐ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుంచు చంద్రయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్ యాదవ్, 47 డివిజన్ కాంటెస్ట్ కార్పరేటర్ సందెల విజయ్ కుమార్, రాడపక కిషన్, గంగుల రాజి రెడ్డి, కాసర్ల నాగేష్ ,సత్యవరం మధుకర్, ఇమ్మడి బాబు, సురేందర్, దంచనాల రవీంద్ర చారి, యాసిన్ చిన్న ,మహిళా నాయకురాలు మద్దెల శోభ, మాచర్ల శేఖర్, దేవర రమేష్ ,వెలగంటి రాజానంద్, చింటూ అక్షయ్తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కాంగ్రెస్ నిరసన

## మోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు..




హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే20(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ : పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. హనుమకొండ డీసీసీ భవన్ నుంచి అశోక జంక్షన్ వరకు మోదీ దిష్టిబొమ్మతో



ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికలు పూర్తైన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రజలపై అదనపు భారం మోపిందని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గుతున్నప్పటికీ దేశంలో ఇంధన ధరలు...

# గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని కార్మికులుగా గుర్తిస్తూ కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

జిల్లా కలెక్టర్,లేబర్

కమిషనర్లకు వినతి పత్రాంలి

వరంగల్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు

చింతకింది కుమారస్వామి....వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,మే(లోకల్ గైడ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఆన్ లైన్ పారిశుద్ధ్య సిబ్బందిగా (ఎం పి డబ్ల్యూ) పనిచేస్తున్న వారికి కేవలం 9,500 మాత్రమే గౌరవ వేతనం ఇస్తూ, ఆఫ్ లైన్ వారికి 5000 నుంచి 7000/-లోపు మాత్రమే ఇస్తున్నారని ఈ వేతనాలు ఏ మూలకు సరిపోవడం లేదన్నారు ఇకనుంచైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని కార్మికులుగా గుర్తిస్తూ కార్మిక



చట్టాలను అమలు చేయాలని కార్మిక చట్టాల ప్రకారం మినిమం వేజెస్ ని వర్తింప చేయాలని కోరుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో కు, లేబర్ కమిషనర్ కార్యాలయ అధికారికి ఏఐటీయూసీ అనుబంధ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది సంఘం వినతి పత్రాలు అందజేశారు. వరంగల్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి, తో కలిసి సంఘం నాయకులు మామిడిపల్లి సంపత్, శనిగరం చిరంజీవి, మామిడిపల్లి రవి, దండెం రాజు, అంబి రాజుల ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఈ వేతనాలు ఏ మూలకు సరిపోవడంలేదని విధినిర్వహణలో ఏదైనా ప్రమాదం జరిగినా ప్రభుత్వం నుండి వైద్య ఖర్చులు గాని విశ్రాంతి సెలవులు గాని విశ్రాంతి సమయంలో జీతాలు ఇవ్వడం కానీ జరగకపోవడం వలన పారిశుద్ధ్య సిబ్బంది అప్పుల ఊబిలోకి దిగబడవలసిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. పండుగల సమయంలో జాతర్ల సమయంలో అదనపు శ్రమ చేస్తున్నప్పటికీ గ్రామ పంచాయతీల ద్వారా అదనపు వేతనం అందడం లేదన్నారు .కొన్ని గ్రామపంచాయతీలో ఆదివారం కూడా సెలవు ఇవ్వడం లేదన్నారు. మండల కేంద్రమైన నల్లబెల్లి, గ్రామపంచాయతీలో ఇద్దరు ఆన్లైన్ కార్మికులకు తీర్మానం లేదనే పేరుతో 7వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. గ్రామపంచాయతీలలో నెలల తరబడి ఈ వేతనాలు కూడా అందడం లేదన్నారు.ఇకనుండైనా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు గా గుర్తిస్తూ మినిమం వేజెస్ ప్రకారం ఇరవై ఒక్కవేల రూపాయల జీతాన్ని అందించాలని అదనపు పనులకు అదనపు వేతనాలు ఇవ్వాలని ప్రమాదాలు జరిగిన యెడల విశ్రాంతి సమయంలో జీతాలు చెల్లించేలాగా దానికి అవసరమైన వైద్య ఖర్చులు గ్రామపంచాయతీలు లేదా రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు చట్టపరమైన రక్షణ కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయవలసిందిగా వరంగల్ జిల్లా కలెక్టర్, లేబర్ కమిషనర్ లకు మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జన్ను సుదర్శన్, కొత్తపల్లి సదయ్య, పి యశోద, జి స్వప్న ,ఎం సునీత, ఎం సాంబయ్య, లోనే లింగయ్య, ఎం భద్రయ్య , రమా, బి సాంబయ్య, దిలీప్, కనకం, కోర్నేలు, తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 24 న డ్రాయింగ్, వ్యాసరచన, నినాదాలు, సంప్రదాయ దుస్తులు, పాటల పోటీలు...

ప్రముఖ చిత్రకారిణి, సంస్థ డైరెక్టర్ డా మంజుల...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ కు చెందిన ప్రముఖ చిత్రకారిణి స్థాపించిన సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ హెల్పింగ్ సొసైటీ 4 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 24 ఆదివారం పబ్లిక్ గార్డెన్ పక్కన ఉన్న టీటీడీ హాలు హనుమకొండ లో



ఉదయం10 గంటల నుండి డ్రాయింగ్ పోటీలు, వ్యాసరచన పోటీలు, పాటల పోటీలు (దేశభక్తి గీతాలు) నినాదాల (దేశ నాయకుల స్లోగన్స్) పోటీలు, సంప్రదాయ దుస్తుల పోటీలు నిర్వహిస్తున్నామని సంస్థ డైరెక్టర్ డా మంజుల సాగంటి ఒక ప్రకటనలో తెలిపారు. విభాగాల వారీగా పోటీ ఉంటుందని పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ ఇస్తామని, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు కూడా ఉంటాయని తెలిపారు... పిల్లల్లో దేశభక్తి పెంచేలా "మేరా భారత్ మహాన్ " అనే అంశం పైనే పోటీలు ఉంటాయని తెలిపారు... ఆసక్తి ఉన్నవారు 8143643337 నెంబర్ లో సంప్రదించలన్నారు...

# బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రముఖ ప్రైవేట్ పాఠశాలల్లో దళిత విద్యార్థులకు సీట్లు కేటాయించాలి.

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . మే 20. (లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కీం క్రింద దళిత విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వమే పూర్తి వ్యయభారం భరించి నల్లగొండ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాబోధన నిర్వహిస్తున్నదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లభిస్తున్నప్పటికీ ప్రస్తుతం కొన్ని పరిమిత ప్రైవేట్ పాఠశాలలకే బి ఏ ఎస్ స్కీం పరిమితం కావడం వల్ల అనేక మంది దళిత విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సెయింట్ ఆల్ఫోన్సస్, లిటిల్ ఫ్లవర్ వంటి ప్రముఖ పాఠశాలల్లో బి ఏ ఎస్ స్కీం కింద సీట్లు కేటాయించేవారని గుర్తుచేశారు.ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు, సౌకర్యాలు కల్పిస్తున్న నేపథ్యంలో పేద దళిత, గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలను ఒప్పించి బి ఏ ఎస్ స్కీం కింద ఎక్కువ సంఖ్యలో సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నల్లగొండ పట్టణంలోని క్రింది ప్రముఖ విద్యాసంస్థల్లో బి ఏ ఎస్ స్కీం అమలు చేయాలని కోరారు:

1. ఎస్పిఆర్ స్కూల్2. ఎంవిఆర్ స్కూల్3. ఏకలవ్య స్కూల్4. సెయింట్ ఆల్ఫోన్సస్ స్కూల్5. లిటిల్ ఫ్లవర్ స్కూల్6. నారాయణ స్కూల్7. శ్రీ చైతన్య స్కూల్8. గౌతమ్ మోడల్ స్కూల్9. వేదాంత స్కూల్10. గీతం మోడల్ స్కూల్11. మూర్తి స్కూల్12. స్రవంతి స్కూల్13. విపస్య స్కూల్14. ఓక్ ట్రీ స్కూల్దళిత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని సంబంధిత పాఠశాల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి బి ఏ ఎస్ స్కీం కింద తగిన సంఖ్యలో సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరుష రాములు జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ బొల్లు రవీందర్ జిల్లా నాయకులు మాతంగి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ మిల్స్ కాలనీలో రూ. 2 లక్షల అక్రమ మద్యం ధ్వంసం



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,మే20(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్:మిల్స్ కాలనీ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన రూ. 2 లక్షల విలువైన మద్యాన్ని ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు పోలీసులు ధ్వంసం చేశారు.మిల్స్ కాలనీ పోలీసులు సోదాల్లో స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యాన్ని జేసీబీ సహాయంతో నుగ్గు చేసి ధ్వంసం చేశారు. అక్రమ మద్యం రవాణా, నిల్వపై ఉక్కుపాదం మోపుతామని,ఎక్కడైనా ఇలాంటి చర్యలు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ రమేష్ హెచ్చరించారు.జేసీబీ సహాయంతో మద్యం ధ్వంసం చేశారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గద్వాల విజయలక్ష్మి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . మే 20. (లోకల్ గైడ్).రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా ఇటీవల నియామకమైన గద్వాల విజయలక్ష్మి బుధవారం రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం మహిళా కమిషన్ చైర్ పర్సన్, సభ్యుల బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మంత్రి ని ఆహ్వానించారు.ఈ సందర్భంగా మహిళా కమిషన్ నూతన చైర్ పర్సన్, సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.మంత్రితో పాటు కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ నాయకులు కూనంనేని సాంబశివరావు , ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ,మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఉన్నారు.

# మీడియా అక్రిడిటేషన్ కార్డులు అందజేసిన కలెక్టర్




నారాయణపేట, మే 20 :(లోకల్ గైడ్). జిల్లాలో పని చేస్తున్న గుర్తిం పు కలిగిన జర్నలిస్టులకు 2026 – 2028 కాల వ్యవధి కోసం మంజూరైన తొలి విడ త అక్రిడిటేషన్ కార్డులను జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్, కలెక్టర్ సిహెచ్ ప్రియాంక బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో లాంఛనంగా అందజేశారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, మీడియా జిల్లా ప్రతినిధులు, డీపీ ఆర్వో కార్యాలయ సిబ్బంది కలెక్టర్ చేతుల మీదుగా కార్డు లు అందుకున్నారు.ఈ సంద ర్భంగా జర్నలిస్టులు కలెక్టర్ ప్రియాంకనుసన్మానించారు.ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ ఎం ఏ రషీద్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కె. నారా యణ రెడ్డి, కే.భీమ్ సేన్ రావు,శ్రీధర్ రావు, అవుటి రాజశేఖర్, నారాయణ, రఫీ, మధుకర్, తాకి ,తదితరులు పాల్గొన్నారు.ం

# బద్రీనాథ్ ను దర్శించుకున్న ఎంపీ డి కే అరుణ



నారాయణపేట మే 20(లోకల్ గైడ్).ఉత్తరాఖండ్లోని ప్రసిద్ధ క్షేత్రం బద్రీనాథ్ ఆలయాన్ని బుధవారం బిజెపి జాతీయ ఉపాధ్యాక్షులు,పాలమూరు ఎంపీ డీకే అరుణ దర్శించుకున్నారు.ఎంపీ డీకే అరుణ కు ఆలయం తరపున ఘన స్వాగతం పలికి సన్మానించారు.బద్రీ నారాయణ స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారిని దర్శించుకుని ప్రజల సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.

## కులగణనపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం : మంత్రి వాకిటి శ్రీహరి



నారాయణపేట మే 20:(లోకల్ గైడ్).కులగణన నిర్వహణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వ డాన్ని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామిక అభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసు లు, క్రీడల శాఖ మంత్రి వాకి టి శ్రీహరి హర్షం వ్యక్తం చేశా రు. కులగణనను వ్యతిరేకి స్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చి న తీర్పు సామాజిక న్యాయా నికి బలాన్నిచ్చేదిగా ఉంద న్నారు.సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుకు కులగణన అవసరమని సుప్రీంకోర్టు పేర్కొనడం ఎంతో కీలకమని మంత్రి అన్నారు. వెనుకబడిన వర్గా ల అసలు జనాభా, వారి ఆర్థి క--సామాజిక పరిస్థితులు తెలిసినప్పుడే ప్రభుత్వాలు సరైన విధానాలు రూపొందిం చగలవని తెలిపారు. సమా జంలోని బలహీన వర్గాలకు న్యాయం చేయాలంటే ఖచ్చి తమైన గణాంకాలు అవసర మని, అదే లక్ష్యంతో కులగణ న చేపట్టాలని దేశవ్యాప్తంగా డిమాండ్ వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టుతీర్పు వెనుకబడిన వర్గాలకు నూత న ఆశలు కలిగించిందని పేర్కొన్నారు.కులగణన ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని, ఇందులో కోర్టుల జోక్యం ఉండదని ధర్మాసనం స్పష్టం చేయడం రాజ్యాంగబద్ధ పరిపాలనకు బలమని మంత్రి వాకిటి శ్రీహరి అభిప్రాయపడ్డారు. సమగ్ర అభివృద్ధి, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం సాధనలో ఈ తీర్పు చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.తెలంగాణ ప్రభు త్వం ఎల్లప్పుడూ వెనుకబ డిన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని, సమాజంలోని ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ కార్యక్రమాలు అమ లు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

## తెలంగాణ రక్షణ సమితి లో చేరికలు



నారాయణపేట మే 20:(లోకల్ గైడ్)నారాయణ పేట్ జిల్లా దామర్ గిద్ద మండలం కంసాన్ పల్లి గ్రామ హాబిటేషన్ కాల్వర్గీ గుడిసెలకు చెందిన దివాకర్ వారితో పాటు కంసాన్ పల్లి గ్రామానికి చెందిన జిల్లా నాయకులు జింక గోవిందు ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ రక్షణ సేన పార్టీ లో యువకులు చేరారు. పార్టీలో చేరిన వారిలో దేవేందర్, రవి, శ్రీను, మధు, వెంకటేష్, నరేందర్, హన్మతు, చరణ్, శానప్ప, వెంకట్రాంలు, వీరందరిని పార్టీ లోకి సాధారంగా స్వాగ తం పలికిఎజిల్లా పార్టీ అధ్య క్షులు గవినోళ్ల శ్రీనివాస్ పార్టీ లోకి వచ్చిన్నందుకు అందరికీ కండువాలు కప్పి అభినంద నలు తెలిపారు, పాంచ జన్యం ద్వారా పేదరికం లేని సమాజం వస్తుందనీ, ఉచితంగా విద్యా, ఉచితంగా వైద్యం యువత కు ఉపాధి. రైతు సంక్షేమం, సామజిక న్యాయం, ఉద్యమకారుల గుర్తింపు అనేది టి ఆర్ ఎస్ ద్వారా సాధ్యం అని గవినోళ్ల శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమం లో దుల్లక్కడి నర్సిములు, గవినోళ్ల జనార్దన్,టి ఆర్ ఎస్ జిల్లా నాయకులు జింక గోవిందు లు పాల్గొన్నారు.

## విద్యాశాఖకు సంపూర్ణ సహకారం... అభివృద్ధి సాధిద్దాం

జిల్లా కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట మే 20:(లోకల్ గైడ్) జిల్లాలో విద్యాశాఖకు సంపూ ర్ణ సహకారం అందిస్తామని కలిసి విద్యాభివృద్ధి సాధిద్దా మని జిల్లా కలెక్టర్ సీ ఎచ్. ప్రియాంక అన్నారు. నారా యణపేట జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలోటీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల, నారాయణపేటలో జిల్లా వార్షి క విద్యా ప్రణాళిక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ మేడమ్ ముఖ్య అతిథిగా హాజరై ఎంఈఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, అకా డమిక్ రిసోర్స్ పర్సన్స్, ఉపాధ్యాయులను ఉద్దేశించి మార్గదర్శక ప్రసంగం చేశారు. విద్యాశాఖకు సంపూర్ణ సహ కారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా విద్యా నాణ్యతాభివృద్ధి, అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల సమస్యల పరిష్కా రం, అవసరమైన పాఠశాల ల్లో మౌలిక వసతుల మెరుగు దల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నా రు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల అభ్యా స స్థాయిల పెంపు, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడం జిల్లా యంత్రాం గం ప్రధాన లక్ష్యమని తెలి పారు.జిల్లా విద్యాశాఖ అధి కారి గోవిందరాజు మాట్లాడు తూ జిల్లాలో చేపట్టే అన్ని అకాడమిక్ కార్యక్రమాలు సమగ్ర ప్రణాళికతో, స్పష్టమై న కార్యాచరణతో నిరంతర పర్యవేక్షణతో అమలు చేయ బడతాయని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యా ప్రమాణా లు మెరుగుపడేలా, ఉపాధ్యా యుల భాగస్వామ్యంతో ఫలితాధారిత చర్యలు తీసు కుంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ అందించిన ప్రోత్సా హం, మార్గదర్శకత్వం విద్యా శాఖ సిబ్బందిలో నూతన ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఏఎంఓ విద్యాసాగర్, ఎస్వో నాగార్జున రెడ్డి, సీఎస్ఎఫ్ ప్రతినిధులు శ్యామ్ సింగ్, జై, శ్రీహర్ష, ఆలోకిత్ ప్రతినిధులు సాయి ప్రమోద్, పవన్, నగేష్, ఎంఈఓలు నిజాముద్దీన్, ఆంజనేయులు, మాధవి, రాంరెడ్డి, గణేష్ సింగ్, బాలాజీ, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు భాగ్యలక్ష్మి, చంద్రకళ, కిషోర్ మరియు అకాడమిక్ ప్యానెల్ సభ్యు లు పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రాల సుడిగాలి తనిఖీలో ఏఎంసీ చైర్మన్:విజయ్ రెడ్డి(అమర్)

### ధాన్యం రవాణా సమస్యలపై,లారీల కొరతపై అధికారులతో మాట్లాడి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని అదేశం



తొగుట(లోకల్ గైడ్)మే20:తొగుట మండలంలోని జెప్తి లింగారెడ్డి పల్లి,వెంకట్రావుపేట, చందాపూర్,రాంపూర్, తొగుట హెడ్ క్వార్టర్,తుక్కపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి(అమర్)స్థానిక అధికారులతో కలిసి సుడిగాలి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన నేరుగా రైతులతో మాట్లాడి కేంద్రాల పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో మాత్రమే పార్టీ జెండాలు పట్టుకోవడం కాకుండా ప్రస్తుతం రైతుల జెండా పట్టుకొని వారి శ్రేయస్సు కోసం పని చేయాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ధాన్యం గింజను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.లారీల కొరత కారణంగా వడ్ల రవాణా ఆలస్యమవుతోందని రైతులు ఆయన దృష్టికి తీసుకురాగా,వెంటనే జిల్లా పోలీసు మరియు రెవెన్యూ అధికారులతో మాట్లాడి రవాణా సమస్యలు



తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామాల్లో అందుబాటులో ఉన్న డీసీఎంల ద్వారా వడ్లను మిల్లులకు తరలిస్తే,అక్కడ దింపించే బాధ్యత తాను తీసుకుంటానని రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం బాబురావు,ఏఎంసీ మార్కెట్ కోఆపరేటివ్ కమిటీ కార్యదర్శి స్వామి,సునీల్,సర్పంచులు రవీందర్,పాగాల శోభా కొండల్ రెడ్డి,బండారు కవిత స్వామి గౌడ్,ఏఎంసీ వైస్ చైర్మన్ కొంగరీ నర్సింలు,డైరెక్టర్లు కొండల్ రెడ్డి,చందా సత్తయ్య,బెజ్జనబోయిన రాములు,ఆత్మ కమిటీ డైరెక్టర్లు ప్రవీణ్,సంతోష్,సీసీలు స్వర్ణలత,చారి,భవానీ,సీఏ భాస్కర్,సుధా,లక్ష్మీ,సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి,పంది రాజు,బెజ్జనబోయిన అనిల్,గ్రామ పార్టీ అధ్యక్షులు భారత్ తేజ,బండారు రమేష్ గౌడ్,నాయకులు భాను చందర్,ప్రశాంత్,దుర్గయ్య,బిక్షపతి,రమేష్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మధిర రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసు ను ఛేదించిన ఏ సీ పి

### నిందితుడు అరెస్ట్



ఖమ్మం :మే 20,:లోకల్ గైడ్ :ఖమ్మం జిల్లా :మధిర రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణాపురం గ్రామం ఓపెన్ వెంచర్ ప్రాంతంలో 15.05.2026 తేదీన జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు.కేసు వివరాల ప్రకారం 16.05.2026 తేదీ ఉదయం 04:00 గంటలకు గోపిశెట్టి సాయిరామ్ ఏ సాయి, తన అక్క గోపిశెట్టి కల్పన (28), నివాసం మేడూరు గ్రామం, గంపలగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా, కనిపించడం లేదని కల్పన ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో ఉద్యోగం చేస్తూ ప్రతిరోజూ మేడూరు నుండి మధిరకు విధులకు వెళ్లేది. 15.05.2026 ఉదయం విధులకు వెళ్తున్నానని ఇంటి నుండి బయలుదేరిన ఆమె ఆ రోజు కార్యాలయానికి హాజరు కాలేదని సహోద్యోగి ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. అదే రోజు యార్లగడ్డ చెన్నారావు అనే వ్యక్తి “మీ అక్క నా దగ్గర




ఉంది,మాట్లాడుకోవాలి’ అంటూ ఫోన్ సందేశం పంపినట్లు ఫిర్యాదుదారు తెలిపారు. అనంతరం సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా గాలింపు చేపట్టగా, కృష్ణాపురం గ్రామ శివారులోని నక్షత్ర ఓపెన్ వెంచర్ ప్రాంతంలో కల్పన మృతదేహం లభ్యమైంది. ఆమె మెడ మరియు నోటి చుట్టూ చున్నీ బిగించి హత్య చేసినట్లు గుర్తించారు. ఇట్టి విషయం పై మధిర రూరల్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదుచేసినారు.దర్యాప్తులో భాగంగా సాక్షులను విచారించగా, నిందితుడు యార్లగడ్డ అంకుశరావు ఏ చెన్నారావు (30), కనుమూరు గ్రామం, గంపలగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా వాసి, మృతురాలితో సన్నిహిత సంబంధం కొనసాగించినట్లు వెల్లడైంది. వ్యక్తిగత సంబంధాల విషయంలో ఇద్దరి మధ్య తరచూ వివాదాలు జరుగుతున్నట్లు విచారణలో తేలింది.కేసు నమోదు అనంతరం నిందితుడు కోసం (3) ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుడుని అదుపులోకి తీసుకోడం జరిగింది. 15.05.2026 న నిందితుడు మృతురాలిని తన ద్విచక్ర వాహనంపై కృష్ణాపురం సమీపంలోని ఏకాంత ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఇద్దరి మధ్య జరిగిన వాగ్వాదంలో, తమ సంబంధం గురించి తన భార్యకు చెబుతానని మృతురాలు హెచ్చరించడంతో, కోపోద్రిక్తుడైన నిందితుడు చున్నీతో ఆమె మెడ బిగించి హత్య చేసినట్లు విచారణలో ఒప్పుకున్నాడు. 20.05.2026 తేదీన అంబరుపేట వెంచర్ ప్రాంతంలో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నారు.ఈ కేసును వైరా ఏ సీ పి సాదుల సారంగపాణి పర్యవేక్షణలో మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. మధు , మధిర రూరల్ ఎస్ఐ శ్రీమతి బి. లక్ష్మీ భార్గవి గారు మరియు సిబ్బంది సమర్ధవంతంగా దర్యాప్తు చేసి కేసును ఛేదించారు.

**ప్రజలకు పోలీసుల సూచనలు..**

వ్యక్తిగత సంబంధాల పేరుతో మోసపోయే పరిస్థితులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.పరిచయాలు, వ్యక్తిగత సంబంధాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి.బెదిరింపులు, వేధింపులు లేదా అనుమానాస్పద ప్రవర్తన గమనించిన వెంటనే కుటుంబ సభ్యులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలి.ఏకాంత ప్రాంతాలకు వెళ్లడం, వ్యక్తిగత విషయాలపై వివాదాలు తీవ్రరూపం దాల్చే పరిస్థితులను నివారించాలి.మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, సమస్యలు తలెత్తినప్పుడు చట్టపరమైన సహాయం తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.ఈ కేసు దర్యాప్తును ఎస్ సారంగపాణి ఏ సీ పి వైరా పర్యవేక్షణలో మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. మధు మరియు మధిర రూరల్ ఎస్ఐ బి. లక్ష్మి భార్గవి గారు మరుయు సిబ్బంది ఈ కేసును ఛేదించడం జరిగింది.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.



నారాయణపేట మే 20 :రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉందని దివ్యాం గులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలనీ జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. దివ్యాంగుల తల్లిదండ్రులు ధన్యులు అని, వాళ్లను పెంచడం గొప్ప విష యం అన్నారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహ ఆవర ణలో బుధవారం భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ( అలింకో), విద్యా శాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరు కాగా, పుర చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, డీ ఈ ఓ గోవింద రాజులు, సాంఘీక సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీ పీ ఆర్ వో రషీద్, సెక్టోరియల్ అధికారులు రాజేంద్ర కుమార్, నాగార్జున రెడ్డి, ఏం ఈ వో బాలాజీ, మధ్యాహ్న భోజన సమన్వయ కర్త యాదయ్య శెట్టి, అలిమ్ కో ప్రతినిధులు రోహిణి పాల్గొన్నారు.ఈ కార్యక్ర మాన్ని కలెక్టర్ పూజ, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించా రు. కార్యక్రమానికి వచ్చిన దివ్యంగ పిల్లలకు, వారి తల్లిదండ్రులు, అతిథులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల చదువు, ఎదు గుదల ఎక్కడా అగవద్దన్నా రు. ప్రభుత్వం మీ కోసం ఉందని దివ్యాంగులకు ఆమె భరోసా ఇచ్చారు. ఏదైనా అవసరం ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వారి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వ పరంగా తాము ముందు ఉంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు మాట్లాడు తూ.దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. పది ఫలితాలలో దివ్యంగ విద్యార్థి 416 మార్కులు సాధించడం గొప్ప విషయం అన్నారు. జిల్లాలోని భవిత సెంటర్ తో పాటు 11 నాన్ భవిత సెంటర్ల ను ఈ సంవ త్సరం ప్రారంభించడం జరి గిందన్నారు.ప్రభుత్వం దివ్యాంగులకు 4 శాతం ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించిందని, ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఆయన కోరారు.

**సెక్టోరియల్ అధికారి రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ**

భారత ప్రభుత్వం దివ్యాంగు లకు కూడా సమాన అవకా శాలు కల్పిస్తోందనీ, గతేడాది ఆగస్టు లో అలింకో సంస్థ శిబిరం నిర్వహించి ప్రత్యేక అవసరాలు గల 95 మంది విద్యార్థులకు 103 పరిక రాలు పంపించినట్లు తెలి పారు. దివ్యాంగులకు చదు వు లో అనేక రకాల ప్రాధాన్య త ఇస్తోందనీ, పదో తరగతి పరీక్షలలో వారికి రెండు పరీక్షలుమినహాయించిందని, ఉద్యోగాలలో రిజర్వేషన్ అవకాశం ఉందన్నారు. ఈ సారి పదో తరగతి పరీక్షలను 23 మంది దివ్యంగా విద్యార్థు లు రాశారని, అందరూ పాస్ అయ్యారనీ, 100 శాతం ఉత్తీర్ణత సాధించారనీ చెప్పా రు. 23 మంది లో ఒక విద్యా ర్థి అత్యధికంగా 416 మార్కు లు సాధించినట్లు ఆయన తెలిపారు. పది తర్వాత దివ్యంగా విద్యార్థులు ఓపెన్ ఇంటర్ చదువుకోవచ్చని తెలిపారు.అనంతరం కలెక్టర్ పుర, మార్కెట్ చైర్మన్ లతో కలిసి దివ్యంగులకు ఉచితం గా ఉపకరణాలను పంపిణీ చేశారు.

## జ్యువెలరీ షాపులు భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి:సీపీ రష్మి పెరుమాళ్

### జ్యువెలరీ షాపుల యజమానులతో సీపీ ముఖాముఖి సమావేశం





సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మే20:సిద్దిపేట పట్టణంలోని జ్యువెలరీ షాపుల యజమానులు, వ్యాపార సంస్థల సిబ్బందితో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ ఖూలా ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణతో పాటు జ్యువెలరీ షాపుల్లో తీసుకోవాల్సిన ముందస్తు భద్రతా చర్యలపై సీపీ పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ మెజర్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్-2013పై అందరికీ అవగాహన కల్పించారు.ప్రతి వ్యాపార సంస్థ చట్టం ప్రకారం భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.జ్యువెలరీ షాపుల ప్రధాన రహదారి,ఎంట్రన్స్,ఎగ్జిట్ ప్రాంతాలు స్పష్టంగా కనిపించేలా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని,కనీసం60రోజుల బ్యాకప్ ఉండేలా చూడాలని సూచించారు.సీసీ కెమెరాలకు సంబంధించిన డీవీఆర్‌ను రహస్య,సురక్షిత ప్రదేశంలో ఉంచాలని తెలిపారు.ప్రతి షాప్ ముందు సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలని,ఐఖీవీఐ,౧౧వీఐ పరికరాలతో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.షాపులలో,భవనం పరిసరాల్లో అన్ని ప్రాంతాలు కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.షాపుల యజమానులు క్రమం తప్పకుండా సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించుకోవాలని,స్ట్రాంగ్ రూమ్ భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.పక్క బిల్డింగ్‌లతో ఉన్న కామన్ వాల్స్,ఇతర మార్గాల భద్రతను కూడా పరిశీలించాలని సూచించారు.ప్రతి జ్యువెలరీ షాపులో ఆధునిక డిజిటల్ అలారం సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని,పాత ఉద్యోగుల కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు.ఎలాంటి అనుమానాస్పద ఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.డైల్100,స్థానిక పోలీస్ స్టేషన్,నాయా ఫోన్ నంబర్లను షాపుల్లో అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో అలారం సిస్టమ్ ఎలా వినియోగించాలి,పోలీసులకు ఎలా సమాచారం ఇవ్వాలనే అంశాలపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.కస్టమర్లు షాపులోకి ప్రవేశించినప్పటి నుంచి కొనుగోలు పూర్తయ్యే వరకు వారి కదలికలను సిబ్బంది నిశితంగా గమనించాలని తెలిపారు.విద్యుత్ ప్రమాదాలు నివారించేందుకు ఫైర్ సేఫ్టీ ఆడిట్లు నిర్వహించుకోవాలని,ఫైర్ ఎక్స్‌టింగిషర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు.అవసరమైతే పిప్పర్ స్ప్రేలను కూడా అందుబాటులో ఉంచాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్,ట్రైనీ ఐపీఎస్ అధికారి ఆయేషా ఫాతిమా,అదనపు డీసీపీ ఎఆర్ సుభాష్ చంద్రబోస్,ఏసీపీలు,ఇన్స్పెక్టర్లు,సిద్దిపేట పట్టణ జ్యువెలరీ షాపుల యజమానులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత కు వరంప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ




నారాయణపేట మే 20(లోకల్ గైడ్ న్యూస్):: ప్రధాని ఇంటర్న్షిప్ పథకం నిరుద్యోగ యువతకు వరమని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా నిరుద్యోగులు ఆర్థిక సహాయం పొందవచ్చని జిల్లా తెలిపారు. ప్రధానమంత్రి ఇంటర్నె షిప్ పథకం ద్వారా నెలకు రూ. 9వేల ఆర్థిక సహాయం దొరుకుతుంద న్నారు. అగ్రశ్రేణి కంపెనీలలో పెయిడ్ ఇంటర్నె షిప్ కొరకు 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారు కెరియర్ నిర్మించుకో వడం కోసం సిద్ధంగా ఉన్న ట్లయితే వెంటనే దరఖాస్తు చేసుకోవాలనీ సూచించా రు. దీనిద్వారా నిరుద్యోగులు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ పథకాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.

## బీసీ రాజ్యం రావడం ఖాయం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అన్ని వర్గాల ప్రజలం ఏకమవుదాం



జిల్లా ప్రతినిధి,మే(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అన్ని వర్గాల పేద, బడుగు బలహీన ప్రజల బిడ్డలంతా ఒక్క జెండా కింద ఏకమవుతున్నారు. తీన్మార్ మల్లన్న నాయకత్వంలో తెలంగాణలో నిజమైన బీసీ రాజ్యం రావడం ఖాయం అని ప్రముఖ ప్రజాగాయకుడు ఏపూరి సోమన్న అన్నారు. సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి మా మాదిగ జాతి బిడ్డల సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నరు. బీసీ రాజ్య నిర్మాణం కోసం మల్లన్న నాయకత్వానికి అండగా నిలబడతాం” అని ఆయన ప్రకటించారు. పాటతో ప్రజల్లో చైతన్యం,పోరాటంతో సమాజంలో మార్పు అనే నినాదంతో ఈ పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ.

## కార్పోరేట్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం అర్హులైన విద్యార్థులు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి



షెడ్యూల్డ కులాల అభివృద్ధి శాఖ, సిద్దిపేట జిల్లా

పత్రికా ప్రకటన

ఆర్.సి.నం.ఎస్ సి డి/సి/సి.సి/508/2026. తేది:20.05.2026

కార్పోరేట్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

2026-27 విద్యా సంవత్సరమునకుగాను కార్పోరేట్ కళాశాలలో ప్రవేశానికి. ఎస్.సి, ఎస్.టి, బి.సి, పి.హెచ్.సి, మైనారిటీ మరియు ఈబిసి విద్యార్థులు ఆన్ లైన్ ద్వారా https://telanganaepass.cgg.gov.in దరఖాస్తు చేసుకోగలరు. ఈ అవకాశం మార్చి 2026 లో 10 తరగతిలో ఉత్తీర్ణులు అయి GPA 7.0 ఆ పైన సాధించిన విద్యార్థులకు మాత్రమే అర్హత, ఇట్టి కార్పోరేట్ కళాశాలలో ప్రవేశానికి ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలు తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు, నవోదయ పాఠశాలలు, తెలంగాణ ఆదర్శ పాఠశాలలు, మరియు కస్తుర్బా పాఠశాలలో చదివిన విద్యార్థులు అర్హులు. కావున విద్యార్థిని / విద్యార్థులు పైన తెలిపిన ప్రకారము ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా వారి వారి పేర్లు తక్షణమే నమోదు చేసుకోగలరు.

**ముఖ్యమైన తేదీలు :-**

1) దరఖాస్తు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు తేది:20.05.2026 నుండి 05.06.2026 వరకు
2) సెలక్షన్ లిస్టు తేది: 10.06.2026
3) ఎంపికైన విద్యార్థులకు ధృవ పత్రములు పరిశీలకు మరియు కళాశాల అలాట్మెంట్ ఆర్డర్ పొందుటకు తేది: 12.06.2026.

యం.డి. హమీద్
షెడ్యూల్డ కులముల అబివృద్ధి అధికారి
సిద్దిపేట జిల్లా.

జిల్లా పౌరసంబంధాల అధికారి సిద్దిపేట జిల్లా గారికి
అన్ని దినపత్రికలలో ప్రచురణ కోరుతూ పంపనైనది.

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మే20:2026-27విద్యా సంవత్సరానికి కార్పోరేట్ కళాశాలల్లో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.డి.హమీద్ తెలిపారు. మార్చి2026లో పదో తరగతి ఉత్తీర్ణులై గ్రూా7.0కన్నా ఎక్కువ మార్కులు సాధించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,సీహెచ్‌సీ,మైనారిటీ,ఈబీసీ విద్యార్థులు ఈ ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు,జిల్లా పరిషత్ పాఠశాలలు,తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలు,ఎయిడెడ్ పాఠశాలలు,బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు,నవోదయ పాఠశాలలు,తెలంగాణ ఆదర్శ పాఠశాలలు,కస్తూర్బా పాఠశాలల్లో చదివిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**ముఖ్యమైన తేదీలు:**

1)ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు:20.05.2026నుండి05.06.2026వరకు2)ఎంపిక పరీక్ష తేది:10.06.20263)సర్టిఫికెట్ పరిశీలన,కళాశాల అలాట్‌మెంట్ ఆర్డర్ జారీ:12.06.2026 అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.డి.హమీద్ సూచించారు.

## వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఖమ్మం...




లోకల్ గైడ్’ ఖమ్మం బక్రీద్ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో పోలీసుల సమావేశంరానున్న బక్రీద్ పండుగను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపుకోవాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలతో, మసీదు కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఏసీపీ మాట్లాడుతూ..శాంతిభద్రతల పరిరక్షణ, పండుగ రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సామరస్య వాతావరణం ఉండేలా చూడాలని పోలీసులు ముస్లిం పెద్దలను కోరారు. అక్రమ పశువుల రవాణాను అరికట్టడానికి చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిఘా ఏర్పాటు చేశామన్నారు. నిబంధనలకు లోబడి, సరైన ధృవీకరణ పత్రాలతో మాత్రమే జంతువులను తరలించాలని సూచించారు. గోవధ చేయవద్దని, కేవలం అనుమతించబడిన జంతువులను మాత్రమే బలి ఇవ్వాలని సూచించారు. అదేవిదంగా జంతు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, మున్సిపల్ అధికారుల సహకారంతో వాటిని తొలగించాలని, శుభ్రత పాటించాలని కోరారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వార్తలు, వదంతులు వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఇన్స్పెక్టర్ కరుణాకర్,మోహన్ బాబు, బాలకృష్ణ, ఎస్సై లు పాల్గొన్నారు.

## ఖమ్మం ఖిల్లాలో ఘనంగా హెరిటేజ్ వాక్ నిర్వహణ...జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి




లోకల్ గైడ్ ‘ ఖమ్మంప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యాటక ఉత్సవాలుఖిల్లా చారిత్రక ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పనపర్యాటక అభివృద్ధికి హెరిటేజ్ కార్యక్రమాలు దోహదం చేస్తాయిజిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్ విజయవంతంఖమ్మం ఖిల్లాలో హెరిటేజ్ వాక్ కార్యక్రమం ఘనంగా నిర్వహించామని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖమ్మం ఖిల్లాలో నిర్వహించిన హెరిటేజ్ వాక్ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 18 నుండి మే 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పర్యాటక ఉత్సవాల నేపథ్యంలో ఖమ్మం ఖిల్లా నుండి జాఫర్ బావి వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించామని తెలిపారు. ఖమ్మం ఖిల్లా మెట్లు వద్ద ప్రారంభమైన ఈ హెరిటేజ్ వాక్ ఖిల్లా పైభాగం వరకు కొనసాగి అనంతరం జాఫర్ బావి వరకు నిర్వహించామనీ, విజయవంతంగా హెరిటేజ్ వాక్ పూర్తయిందనీ,కార్యక్రమంలో అనేక మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సహకారం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఖమ్మం ఖిల్లా చారిత్రక ప్రాముఖ్యతతో పాటు జిల్లాలోని పర్యాటక అభివృద్ధి అవకాశాలపై విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించామని తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పర్యాటక ఉత్సవాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్ నాయక్, టూరిజం శాఖ సిబ్బంది జె. చంద్రశేఖర్ ఆజాద్, హెరిటేజ్ విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు నష్టం జరిగితే సహించం టి యు జె ఎ సి రాష్ట్ర వైస్ చైర్మన్ శోభారాణి




హనుమకొండ టౌన్,మే20(లోకల్ గైడ్ న్యూస్):మ్యానిఫెస్టోలో కేటాయించిన విధంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాలను వెంటనే కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్ తమ్మల శోభారాణి అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉద్యమకారులను సముచిత స్థానం కల్పించి గౌరవించాలన్నారు. ఉద్యమ కారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వేసిన కె.కె కమిటిని పాక్షికంగా ఆమోదిస్తున్నామని, ఇంకా ఈ కమిటీ లో ఉద్యమ సంఘాల ప్రతినిదులను, మహిళను, విద్యార్థి నాయకున్ని ఇంకా 5 గురిని కమిటీలు చేర్చాలన్నారు. అన్నారు. ఉద్యమ కారులను విభజించ వలదని అందరికి 250 గజాల ఇంటి స్థలం, 25 వేల గౌరవ పెన్షన్, 100 ఎకరాల్లో అమరుల స్మృతి వనం, గుర్తింపు కార్డు, వ్యాపార నిమిత్తం 50% సబ్సీడిలో కోటి రూపాయలు రుణం, 25 లక్షల సామాన్య ప్రమాద భీమా, ఉచిత బస్ పాస్, భార్యా భర్తలకు ఇద్దరికీ కార్పొరేట్ వైద్యం ఉండాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్య అతిదిగా హాజరైన టియు జెఎసి చైర్మన్ సుల్తాన్ యాదగిరి మాట్లాడుతు ప్రభుత్వం కొందరికే ఫలాలు అందించి చేతులు దులుపుకుందామనే ఆలోచనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మనుగడ సాగించాలన్నా, వచ్చే అన్ని ఎన్నికలలో గెలవాలన్న, ఉద్యమకారుల సమస్యలు భేషరతుగా పరిష్కరించాలని, ఉద్యమ సంఘాల ప్రతినిధులను, ఉద్యమ కమిటీ అయిన కె.కె కమిటీలో చేర్చాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టీయుజెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల యాదగిరి, రాష్ట్ర నాయకులు కె. సత్య, బి. ప్రమదా దేవి, బగ్గుల రమ,కొడేపాక అన్నపూర్ణ, నరేడ్ల విజయ,మాడిశెట్టి అరుంధతి,మారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్ గ్రామాల పునరావాసానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు, పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలి,

జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా నాగర్‌కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ (ఈు=) కోర్ ప్రాంత గ్రామాల తొలి విడత పునరావాస ప్రక్రియపై జిల్లా యంత్రాంగం కీలక చర్యలు ప్రారంభించింది. కోర్ ఏరియాలోని గ్రామాల తరలింపు, భూ పట్టాల పంపిణీ, తొలి విడత నష్టపరిహారం చెల్లింపులు, పునరావాస కేంద్రాల అభివృద్ధి అంశాలపై బుధవారం జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,....... పెద్దకొత్తపల్లి మండలం బాచారం గ్రామ పరిధిలో ప్రతిపాదించిన పునరావాస కేంద్రాన్ని అన్ని మౌలిక సదుపాయాలతో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కుటుంబాలకు గృహ నిర్మాణ స్థలాలు కేటాయించడంతో పాటు, పట్టాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పునరావాస కేంద్రంలో నివాస గృహాలు, రహదారులు, తాగునీటి వసతులు, విద్యా సంస్థలు, ఆరోగ్య సేవలు, పరిశుభ్రత వంటి సదుపాయాలు సమగ్రంగా అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. నిర్వాసిత కుటుంబాలు కొత్త ప్రాంతంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవించేందుకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలన్నారు.

నల్లమల అటవీ ప్రాంతంలోని టైగర్ రిజర్వ్ కోర్ ఏరియా గ్రామాల కమిటీ సభ్యులు, నిర్వాసితుల పేర్లపై గృహ నిర్మాణ భూ పట్టాలను వెంటనే జారీ చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, కమిటీ ఆమోదం అనంతరం అవసరమైన అన్ని చర్యలు వేగంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోయే 30 రోజుల్లో లబ్ధిదారుల పేర్లపై భూ పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా తొలి విడత నష్టపరిహారం చెల్లింపుల ప్రక్రియను కూడా పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తరలింపు కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పునరావాస కేంద్రాలు ఆదర్శవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, వివిధ శాఖల అధికారులు ఆర్టీవోలు ఆయా గ్రామాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 అమలు చేయాలి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని ప్రీ ప్రైమరీ పి ఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లో కొనసాగించాలని ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని గ్రాటిటీ అమలు చేయాలని కనీస వేతనం 26,000 అమలు చేయాలని కోరుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది . అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గౌరవనీయులు ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి కి ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఐసిడిఎస్ మరియు ప్రభుత్వ విద్యనే నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వ విద్యా విధానంలో అనేక మార్పులు తీసుకురావడం లిఇది ఐసిడిఎస్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడంతో పాటు పేద ప్రజలకు తీవ్రమైన నష్టాన్ని కలుగజేస్తుందని అన్నారు ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలని ఐసిడిఎస్ సంబంధంలేని బీఎల్ఓ తదితర అదనపు పనులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కనీస వేతనం 26,000 అమలు చేయాలని చెల్లించాలని నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని అంగన్వాడీలకు ఇచ్చిన సెల్ ఫోన్లు నాసిరకంగా ఉండి అవి ఏమాత్రం పని చేయకపోవడం వల్ల అంగన్వాడీ టీచర్లు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే వెనక్కి తీసుకొని 5జి ఫోన్లు సప్లై చేయాలని పై సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో జరిగే పోరాటాలకు అంగన్వాడీ టీచర్లు ఆయాలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి పొదిల రామయ్య జిల్లా ఉపాధ్యక్షులు పర్వతాలు డివైఎఫ్ఐ నాయకులు మధు కురుమయ్య సుల్తాన్ అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి ప్రభావతి నిర్మల అలివేల వెంకటమ్మ యాదమ్మ కృష్ణవేణి నర్మదా భాగ్యలక్ష్మి లక్ష్మి పార్వతి వరలక్ష్మీ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం చిన్ననాటి మిత్రులు ఒకేచోట కలిసిన శుభవేళ

1990 - 1991 ఎస్ఎస్సి బ్యాచ్ గెట్ టూ గెథర్ సందడి



లోకల్ గైడ్ తెలంగాణ /రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలం స్నేహం అంటే ఇలా ఉండాలి అన్నట్టు 1990-1991 ఎస్ఎస్సి బ్యాచ్ చిన్ననాటి మిత్రులు గెట్ టూ గెథర్ ప్రోగ్రామ్ షాద్ నగర్ పట్టణం లోని మా కన్వెన్షన్ లో కలిసిమెలిసి జరుపుకున్నారు. అందరు చిన్ననాటి స్నేహితులు ఒకేచోట కలిసి చిన్ననాటి జ్ఞాపకాలు, ముచ్చట్లు, కలిసి చేసిన సరదాలు పంచుకుంటూ ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా స్నేహితులు అందరు తమ తమ అనుభవాలు పంచుకుంటూ ఎల్లప్పుడూ అందరు ఇలాగే మళ్ళీ మళ్ళీ కలుసుకోవాలని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

-పుష్పగుచ్చం అందించి అభినందించిన మాజీ మున్సిపల్ చైర్మన్..తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, మే 20 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పుష్పగుచ్చం అందించి వారి వివాహ వార్షికోత్సవ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజాసేవలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, కొల్లూరి చంద్రకళ గోపాల్, మంజుల ప్రమోద్ రెడ్డి, బోయిని బాలమణి బాలరాజు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లూరి రాములు, చౌటకురి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, దాసు యాదవ్, ఐలాపూర్ నర్సింగ్ రావు తదితరులు పాల్గొని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వం కీలక నిర్ణయం -హిజ్రాల పేరుతో బలవంతపు వసూళ్లపై నిషేధం

-బలవంతపు వసూళ్ల చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి




హైదరాబాద్, మే 20 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని హిజ్రాల పేరుతో జరుగుతున్న బలవంతపు డబ్బుల వసూళ్లపై కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా వివాహాలు, శుభకార్యాలు, గృహ ప్రవేశాలు తదితర వేడుకలకు వెళ్లి కొందరు హిజ్రాలు అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు అందినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జీవో నంబర్ 69ను సవరించి హిజ్రాల పేరుతో ఎవరైనా బలవంతంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ప్రజలు స్వచ్ఛందంగా ఇస్తే తప్ప ఎవరూ బలవంతంగా డబ్బులు అడగరాదని పేర్కొంది. ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం హిజ్రాల పేరుతో ఎవరైనా ఇళ్లకు, ఫంక్షన్లకు వెళ్లి బెదిరింపులు, అసభ్య ప్రవర్తన లేదా బలవంతపు వసూళ్లకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించింది. అత్యవసర సేవల నంబర్ 100కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. అలాగే చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను వేధించే వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజల గౌరవం, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలగకుండా చర్యలు చేపడుతున్నామని ప్రభుత్వం తెలిపింది.

## ప్రతి సమస్యను పరిష్కరిస్తాం.. అభివృద్ధిలో ప్రతీకగా తీర్చిదిద్దుతాం

-అమీన్పూర్,బీరంగూడ డివిజన్లలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సుడిగాలి పర్యటన

-త్వరలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

-ప్రజల సమస్యలు తెలుసుకొని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు



పఠాన్ చేరు, మే 20 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం అమీన్పూర్, బీరంగూడ డివిజన్ ల పరిధిలోని తులసివనం కాలనీ, భ్రమరాంబిక నగర్ కాలనీ, ఏఆర్ బృందావన్ కాలనీ, కేఎస్ఆర్ కాలనీ, అంజనాద్రి కాలనీ, టైలర్ కాలనీ, ఎన్ఎస్ఎల్ కాలనీ, ఎన్‌బీఆర్ కాలనీ, ఇక్రిశాట్ కాలనీలలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో నేరుగా సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, యూజీడీలు, విద్యుత్, తాగునీటి సరఫరా తదితర అంశాలపై చర్చించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను నివేదిక రూపంలో అందించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. వాటికి అనుగుణంగా నిధులు కేటాయించి నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అమీన్పూర్ పరిధిలో దశాబ్దాలుగా కొనసాగుతున్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామని, ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. నూతన కాలనీలకు కూడా నీటి సరఫరా అందించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని పేర్కొన్నారు. కాలనీలలో ప్రభుత్వ స్థలాలు, పార్కులు కబ్జాలకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా నూతన సిబ్బందిని కూడా నియమిస్తున్నామని చెప్పారు. నూతన కాలనీలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ డిమాండ్ అధికమైందని, దీనికి అనుగుణంగా కొత్త సబ్‌స్టేషన్లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు మాట్లాడటం తన నైజమని, మిగతా సమయం ప్రజల అభివృద్ధి, సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయొద్దని, అవసరమైన నిధులు అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. అతి త్వరలో బీరంగూడలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే స్వయంగా కాలనీలకు రావడం పట్ల కాలనీల ప్రతినిధులు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు బాలరాజు, కృష్ణ, యూనుస్, ఇంజినీరింగ్ విభాగం ఈఈ సురేష్, డీఈ వెంకటరమణ, జలమండలి డీజీఎం శివకుమార్, విద్యుత్ శాఖ ఏడీ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడిపై పోరాటానికి తల్లిదండ్రుల కమిటీ పిలుపు

-ఆర్టీఈ చట్టం అమలు చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

-గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



శేరిలింగంపల్లి, మే 20 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా తల్లిదండ్రులు ఐక్యంగా పోరాటం చేయాలని తల్లిదండ్రుల కమిటీ పిలుపునిచ్చింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో నిర్వహించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. విద్య ప్రతి చిన్నారి హక్కు అని, దాన్ని వ్యాపారంగా మార్చడం సమంజసం కాదని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలలో రైట్ టు ఎడ్యుకేషన్ (ఆర్టీఈ) చట్టం ప్రకారం 25 శాతం ఉచిత విద్యను తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు అధిక ఫీజుల కారణంగా విద్యకు దూరం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అడ్డగోలు ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఆర్టీఈ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని కమిటీ స్పష్టం చేసింది. "విద్య వ్యాపారం కాదు – అది ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, న్యాయవాది బండారు రమేష్ యాదవ్ మాట్లాడుతూ..తల్లిదండ్రులు తమ హక్కుల సాధన కోసం ముందుకు రావాలని, విద్యా రంగంలో జరుగుతున్న అన్యాయాలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బంధారపు నరసయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు రమేష్ యాదవ్, పటేల్ కృష్ణ, జనార్దన్ ముదిరాజ్, నర్సింగ్, విజయలక్ష్మి, నీలవేణి, దేవి, టీఆర్పీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చేసిన మేలు మరవొద్దు.. మనిషితనాన్ని నిలబెట్టేది కృతజ్ఞతే

-సాయం చేసిన వారిని గుర్తుంచుకోవడం సంస్కారం..కష్టకాలంలో అండగా నిలిచిన వారిని మరవకపోవడం మహత్తరం



శేరిలింగంపల్లి, మే 20 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మనిషి జీవితంలో ఎన్నో పరిచయాలు వస్తుంటాయి.. పోతుంటాయి. కానీ కొన్ని వ్యక్తులు మాత్రం జీవితాంతం గుర్తుండిపోతారు. ముఖ్యంగా కష్టసమయంలో చేయూతనిచ్చిన వారు, ఆకలితో ఉన్నప్పుడు అన్నం పెట్టిన వారు, బతుకు దారిని చూపించిన వారు, మనం ఒంటరిగా ఉన్నప్పుడు అండగా నిలిచిన వారు ఎప్పటికీ మర్చిపోలేని స్థానాన్ని సంపాదించుకుంటారు. డబ్బు, పదవి, ప్రతిష్టలు కాలంతో మారిపోవచ్చు..కానీ మనకు తోడుగా నిలిచిన మనుషుల విలువ మాత్రం ఎప్పటికీ తగ్గదు. ఒక చిన్న సహాయం కూడా ఒకరి జీవితాన్ని మార్చగలదు. అందుకే సాయం చేసిన వాళ్లను గుర్తుంచుకోవడం సంస్కారం..మంచి చేసిన వారిని మరవకపోవడం మహత్తరం అనే మాటలు ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తాయి. ఈ రోజులలో చాలా మంది అవసరం తీరిన తర్వాత సహాయం చేసిన వారిని మరిచిపోతున్నారు. స్వార్థం పెరిగిన సమాజంలో కృతజ్ఞత అనే విలువ క్రమంగా తగ్గిపోతుందనే భావన వ్యక్తమవుతోంది. అయితే మన సంస్కృతి మాత్రం "తిన్నింటి వాసాలు లెక్క పెట్టకూడదు" అని చెబుతోంది. మన ఎదుగుదల వెనుక ఉన్న వ్యక్తులను గౌరవించడం, వారికి కృతజ్ఞత తెలియజేయడం ప్రతి మనిషి బాధ్యతగా భావించాలి. ప్రత్యేకంగా జీవితంలో కష్టకాలం వచ్చినప్పుడు తోడుగా నిలిచిన వారిని ఎప్పటికీ మరవకూడదు. ఎందుకంటే ఆనందంలో పలువురు తోడుంటారు.. కానీ బాధలో మనతో ఉండేవారే నిజమైన మనుషులు. మనకు ఉద్యోగం చూపిన వారు, ఆకలితో ఉన్నప్పుడు అన్నం పెట్టిన వారు, అవసర సమయంలో ఆర్థికంగా లేదా మానసికంగా ధైర్యం చెప్పిన వారు మన జీవితంలో దేవుళ్లతో సమానం. మానవత్వం అనేది కేవలం మాటలలో కాదు..చేసిన మేలును గుర్తుంచుకోవడంలో కనిపిస్తుంది. మనకు మేలు చేసిన వారిని గౌరవించడం ద్వారా సమాజంలో మంచి విలువలు పెరుగుతాయి. తద్వారా పరస్పర సహకారం, ప్రేమాభిమానాలు మరింత బలపడతాయి. "మంచిని గుర్తుంచుకోవడం మానవత్వం.. మంచి చేసిన వారిని మరవకపోవడం మహత్తరం" అనే సందేశం ప్రతి ఒక్కరి హృదయంలో నిలవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## తుది దశకు చేరిన ధాన్యం సేకరణ ప్రక్రియ మరో వారం రోజుల్లో పూర్తి కానున్న కొనుగోళ్లు

వేసవి తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాల వద్ద ప్రత్యేక సౌకర్యాలు

కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 20: జిల్లాలో యాసంగి--2026 సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మరో వారం రోజుల్లోపు ధాన్యం సేకరణను పూర్తి చేసేలా చర్యలు చేపట్టామని ఆమె వెల్లడించారు.ప్రభుత్వం తరపున ధాన్యం సేకరణ కోసం ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా ఆధ్వర్యంలో ఈసారి జిల్లాలో మొత్తం 739 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 6.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తయ్యిందని, సుమారు రూ.1,500 కోట్ల విలువైన ధాన్యాన్ని సేకరించగా, రైతుల ఖాతాల్లో రూ.1,320 కోట్ల బిల్లులు జమ అయినట్లు వివరించారు. ధాన్యం సేకరణ పూర్తయిన ప్రాంతాల్లో ఇప్పటికే 430 కొనుగోలు కేంద్రాలను మూసివేసినట్లు తెలిపారు. ఇంకా మిగిలిన కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 40 వేల నుంచి 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, మరో వారం రోజుల్లో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా కొనుగోళ్లు పూర్తి అవుతాయని పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లో వరి కోతలు ఆలస్యంగా జరుగుతున్న కారణంగా ఇప్పుడిప్పుడే



దిగుబడులు వస్తుండటంతో, అలాంటి ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. కాగా, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాలు, రైస్‌మిల్లుల అన్‌లోడింగ్ పాయింట్ల వద్ద రైతులు, హమాలీల కోసం ఫస్ట్ ఎయిడ్ కిట్లు, తాగునీటి సదుపాయం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు , మజ్జిగ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కొన్ని రైస్‌మిల్లుల వద్ద మధ్యాహ్న సమయంలో ఉచిత భోజన సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ధాన్యం సేకరణ చివరి దశలో రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలిస్తూ, రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా ట్యాబ్ ఎంట్రీలను వేగవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్రాల వద్ద సరిపడా సంఖ్యలో హమాలీలు అందుబాటులో ఉండటంతో పాటు, ధాన్యం రవాణా కోసం తగినన్ని లారీలను సమకూర్చినట్లు, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ప్రజా పాలన జిల్లా స్థాయి కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్ష



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), మే 20 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22న నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్యక్రమం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ బుధవారం తన చాంబర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజాపాలన కార్యక్రమాలను చక్కగా నిర్వహించడం జరిగిందని, అదే స్ఫూర్తితో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని మరింత అట్టహాసంగా నిర్వహించేలా కృషి చేయాలన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫోటోలు, ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాలను, సంక్షేమ పథకాలకు ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించేందుకు వీలుగా సమగ్ర వివరాలతో నివేదికలను అందించాలని ఆదేశించారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సాధించిన పురోగతిని సమగ్రంగా ప్రదర్శించేలా నివేదికలు ఉండాలన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించి స్టాళ్ళను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, శాఖల వారీగా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.గీత, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, సీ.పీ.ఓ రతన్, డీ.పీ.ఆర్.ఓ ఎన్.పద్మశ్రీ, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కటాక్షాపూర్ త్రికూట దేవాలయాల్లో ఘనంగా "హెరిటేజ్ వాక్

కాకతీయుల చారిత్రక వారసత్వ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్న ప్రజాప్రతినిధులు




హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే20(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పరిధిలోని చారిత్రక కటాక్షాపూర్ హెరిటేజ్ త్రికూట దేవాలయాల వద్ద తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక "99 రోజుల కార్యాచరణ ప్రణాళిక -- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం "హెరిటేజ్ వాక్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పర్యాటక శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పర్యాటక జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కటాక్షాపూర్ త్రికూటాలయం పరిసరాల్లో నిర్వహించిన హెరిటేజ్ వాక్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని దేవాలయ చారిత్రక విశిష్టతను పరిశీలించారు.ఈ సందర్భంగా త్రికూటాలయంలో నిర్వహించిన సభలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ: కాకతీయుల కాలం నాటి చారిత్రక నిర్మాణాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలని అన్నారు. అలాంటి వారసత్వ కట్టడాలను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కటాక్షాపూర్ త్రికూట దేవాలయం అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం తరపున ఆర్థిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు ఎంతో బాధ్యతతో ఆలయాన్ని సంరక్షిస్తున్నారని ప్రశంసించారు. అలాగే ఆలయ ప్రవేశద్వారం వద్ద ఆర్చ్ నిర్మాణం చేపట్టేందుకు జిల్లా అధికారులతో సమన్వయం చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ: చారిత్రక వారసత్వాన్ని కేవలం సంరక్షించడం మాత్రమే కాకుండా పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం ద్వారా యువతకు చరిత్రపై అవగాహన పెంపొందుతుందని అన్నారు. కటాక్షాపూర్ ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రముగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ: కాకతీయుల నిర్మాణ శైలి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిందని పేర్కొన్నారు. ప్రజాపాలన కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న చారిత్రక సంపదను ప్రజలకు పరిచయం చేయడం అవసరమని అన్నారు. కటాక్షాపూర్ త్రికూట దేవాలయం చారిత్రకంగా ఎంతో విలువైనదని, దీనిని పరిరక్షించేందుకు సంబంధిత శాఖలతో కలిసి చర్యలు చేపడతామని తెలిపారు.జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం. శివాజీ మాట్లాడుతూ జిల్లాలోని పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కటాక్షాపూర్ త్రికూటాలయంలో పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు సమీప చెరువులో బోటింగ్ వంటి ఆకర్షణీయమైన కార్యక్రమాలు ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక వారసత్వాన్ని భావితరాలకు అందించాలనే లక్ష్యంతో "హెరిటేజ్ వాక్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని, కటాక్షాపూర్ వంటి చారిత్రక ప్రాంతాలను రాష్ట్ర పర్యాటక పటంలో ప్రముఖ స్థానం కల్పించే దిశగా చర్యలు కొనసాగుతాయని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ సూర్య కిరణ్ పర్యాటక ప్రేమికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు.. కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ ధ్వజం

బీసీ స్టడీ సర్కిల్ పనులు నిలిపేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై: పాల సాయిరాం ఫైర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 20:సిద్దిపేట జిల్లా కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన బీసీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణ పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తిగా నిలిచిపోయాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం మాట్లాడుతూ.. మాజీ మంత్రి టి.హరీశ్ రావ్ ప్రత్యేక చొరవతో స్థలం, నిధులు కేటాయించి బీసీ స్టడీ సర్కిల్ నిర్మాణాన్ని ప్రారంభించారని, అప్పటికి 75 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లుగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని విమర్శించారు.అసంపూర్తిగా మిగిలిపోయిన భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి నిరుద్యోగ యువతకు అందుబాటులోకి తేవాలని ఆయన డిమాండ్ చేశారు. హరీష్ రావు ప్రజల కోసం నిర్మించిన భవనాలకు



కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ నిధులతో గానీ, సొంత నిధులతో గానీ కనీసం సున్నాలు కూడా వేయలేని పరిస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు."సిద్దిపేట పౌరునిగా, బీఆర్ఎస్ ప్రతినిధిగా కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసురుతున్నా.. హరీష్ రావు నిర్మించిన భవనాలకు సున్నాలు వేసినా మీరు గొప్పవాళ్లే.. మొగోళ్లే" అంటూ పాల సాయిరాం వ్యాఖ్యానించారు.సిద్దిపేటలో నిర్మాణంలో ఉన్న బీసీ స్టడీ సర్కిల్ భవనాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రభాకర్ వర్మ, శ్రీహరి యాదవ్, బీఆర్ఎస్వి, యువజన విభాగ నాయకులు, నిరుద్యోగ యువతతో కలిసి సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని స్టడీ సర్కిల్ భవనాన్ని మంజూరు చేశారని గుర్తు చేశారు.ప్రస్తుతం పనులు నిలిచిపోవడంతో స్టడీ సర్కిల్‌పై ఆధారపడే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి మిగిలిన పనులను పూర్తి చేసి భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు.

## కంచి పీఠాధిపతులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామి శ్రీ భద్రకాళీ దేవస్థానము సందర్శించారు



హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే20(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును ఈ రోజు ఉదయం తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి కి ఆలయ చైర్మన్ డా॥ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు శ్రీయుతులు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మయూరి రామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి. నార్ల సుగుణ, బింగి సతీష్, జారతి వెంకటేశ్వర్లు పాలడుగు ఆంజనేయులు, అనంతుల శ్రీనివాస్, తొగరు క్రాంతి, సిరివోలు శ్రీధర్ రావు మూగా శ్రీనివాసరావు, ఈఓ రామల సునీత, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగ ఆదిశంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషం అధ్వర్యనమున అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.అనంతరం కంచి పీఠాధిపతులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామివారు ఆలయాన్ని సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన శ్రీ విజయేంద్ర సరస్వతీ స్వామివారిని ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి, ఈ.ఓ తదితరులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి శ్రీ విజయేంద్ర సరస్వతీ స్వామివారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ మహామండపంలో భక్తులను ఉద్దేశ్శించి తమ అనుగ్రహ భాషణం తెలిపారు. అనంతరం భక్తులకు స్వామివారు ప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో వందలాది భక్తులు పాల్గొన్నారు.రామల సునీత కార్యనిర్వహణాధికారి/సహాయ కమీషనర్, శ్రీ భద్రకాళీ దేవస్థానం, వరంగల్ వారు తెలిపారు.

## ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ నిర్వహించాలి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,మే20(లోకల్ గైడ్ న్యూస్):స్టేషన్ అధికారులు పారదర్శకంగా ఫిర్యాదుల విచారణ నిర్వహించి భాదితులకు బాసటగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ తెలిపారు. వరంగల్ సీపీ బుధవారం ఈస్ట్ జోన్ పరిధిలోని చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ ఉదయం చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పోలీస్ కమిషనర్ కు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్, ఐటీ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును సీపీ సిబ్బందిని పని తీరును



అడిగి తెలుసుకోవడం తో పాటు స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులతో పాటు, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులు, ప్రస్తుతం పెండింగ్ కేసుల రికార్డ్ లకు సీపీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుకున్నారు.చివరగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కానిస్టేబుల్ గ్రామాలను సందర్శించి శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకోవడం తో పాటు, ప్రతి గ్రామస్తుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగహనా కల్పించాలని,రోడ్డు ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలు తీసుకోవాలని,అక్రమ ఇసుక రవాణా, పాఠశాలల పరిసరాల్లో పోగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్, సిబ్బందికి తెలిపారు.ఈ తనిఖీల్లో నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్ చేన్నరావుపేట, నెక్కొండ ఎస్. ఐలు రాకేష్ రెడ్డి, మహేందర్ వున్నారు.

## రసాయన శాస్త్రంలో కేత స్వరూపకు పీహెచ్.డీ.

క్యాన్సర్ చికిత్సకు ఉపయోగపడే నూతన రసాయన సమ్మేళనాలపై పరిశోధన



పఠాన్ చేరు, మే 20 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని కేత స్వరూప డాక్టరేట్ పట్టాకు అర్హత సాధించారు. "చాల్కోన్ కలిపిన పిరిడిన్-పిరిమిడిన్, 1,2,4- ఆక్సాడయాజోల్ కలిపిన ఇండోలిజైన్-థయాడయాజోల్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, జీవ మూల్యాంకనం" అంశంపై ఆమె పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు డాక్టర్ చిత్తలూరి సుధాకర్ మార్గదర్శకత్వం వహించారని, బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. డాక్టర్ స్వరూప పరిశోధన ప్రధానంగా క్యాన్సర్ చికిత్సలో ఉపయోగపడే నూతన రసాయన సమ్మేళనాల అభివృద్ధిపై కేంద్రీకృతమైందని పేర్కొన్నారు. ఔషధపరంగా ప్రాముఖ్యత కలిగిన రసాయన నిర్మాణాలను ఏకీకృతం చేస్తూ జీవశాస్త్రపరంగా విలువైన రెండు శ్రేణుల సమ్మేళనాలను రూపొందించి, సంశ్లేషించినట్టు వెల్లడించారు. సంశ్లేషించిన సమ్మేళనాలను ఎన్ఎంఆర్ స్పెక్ట్రోస్కోపీ సహా పలు ప్రామాణిక విశ్లేషణ పద్ధతులతో నిర్మాణాత్మకంగా విశ్లేషించి, వాటి జీవ క్రియాశీలతను మూల్యాంకనం చేసినట్టు తెలిపారు. ఈ పరిశోధనలో రూపొందించిన అనేక సమ్మేళనాలు ప్రోత్సాహకర ఫలితాలను చూపించాయని, భవిష్యత్తులో ఔషధ అభివృద్ధికి అవి దోహదపడే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ అధ్యయనం ఔషధ రసాయన శాస్త్ర రంగానికి విలువైన అంతర్దృష్టులను అందించడం తో పాటు, క్యాన్సర్ చికిత్సకు సమర్థవంతమైన చికిత్సా విధానాల అభివృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుందని పేర్కొన్నారు. డాక్టర్ స్వరూప పీహెచ్.డీ.పట్టాకు అర్హత సాధించడం పట్ల ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, డీవీవీఎస్ఆర్ వర్మ, డాక్టర్ ఎం.రెజా, డాక్టర్ గౌసియా బేగం తదితరులు అభినందనలు తెలిపారు.

## స్వయం ఉపాధి ద్వారా ఎస్సీ కుటుంబాల ఆర్థికాభివృద్ధే లక్ష్యం.

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ జాయింట్ ఐడెంటిఫికేషన్ ఇంటర్వ్యూల నిర్వహణ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మే 20 .(లోకల్ గైడ్)నల్లగొండ నగరంలోని షెడ్యూల్డ్ కులాల కుటుంబాల ఆర్థికాభివృద్ధి , స్వయం ఉపాధి ప్రోత్సాహం లక్ష్యంగా 2025-26 ఆర్థిక సంవత్సర కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో జాయింట్ ఐడెంటిఫికేషన్ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి. శరత్ చంద్ర పాల్గొని లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాల ప్రాముఖ్యతను వివరించారు. అర్హులైన అభ్యర్థులను పారదర్శకంగా ఎంపిక చేసి బ్యాంకు రుణం ,కార్పొరేషన్ సబ్సిడీతో జీవనోపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు .2025-26 ఆర్థిక సంవత్సర కార్యాచరణ ప్రణాళిక ప్రకారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్‌లకు గాను మొత్తం 47 యూనిట్లు మంజూరు చేయబడినట్లు తెలిపారు. ఈ యూనిట్లకు సంబంధించి మొత్తం 442 మంది అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. విభిన్న పథకాల కింద వచ్చిన దరఖాస్తుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.్ ఈ వి టూ వీలర్స్ -- 23 యూనిట్లు, 243 దరఖాస్తులు.్ ఈ వి త్రీ వీలర్స్ -- 10 యూనిట్లు, 177 దరఖాస్తులు. ్ ఎనిమల్ హస్బంఢ్రీ ( మిల్క్ అనిమల్స్ ) -- 12 యూనిట్లు, 17 దరఖాస్తులు




**సోలార్ యూనివర్సల్ పంప్స్ -- 2 యూనిట్లు, 5 దరఖాస్తులు.**

అభ్యర్థుల అర్హతలు, ఆర్థిక పరిస్థితులు , ఉపాధి అవకాశాలను పరిగణనలోకి తీసుకొని జాయింట్ ఐడెంటిఫికేషన్ కమిటీ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ ఆధారిత స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేసి, వారి కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని కమిషనర్ పేర్కొన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శక విధానంలో ఎంపిక చేపట్టి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ బి. శరత్ చంద్ర తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకుల అధికారులు, జిల్లా షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ అధికారులు, టి.ఎం.సి శ్రీనివాస్ , కమ్యూనిటీ ఆర్గనైజర్లు, సంబంధిత అధికారులు , దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సేవే మా లక్ష్యం లయన్స్ క్లబ్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా నాగర్‌కర్నూల్ పట్టణంలోని శ్రీపురం రోడ్డులో గల ప్రభుత్వ ఆర్ట్స్ ఉ కామర్స్ డిగ్రీ కళాశాల వద్ద లయన్స్ క్లబ్ సహకారంతో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టి జి స్ ఆర్ టి సి రిక్వెస్ట్ బస్సు స్టాప్ ను డిపో మేనేజర్ యాదయ్య ప్రారంభించారు,.కళాశాలలో సుమారు 400 మందికి పైగా విద్యార్థులు, అందులో అధిక శాతం మంది విద్యార్థినులు చదువుతున్నారు. కళాశాలకు సమీపంలో బస్ స్టాప్ లేకపోవడంతో విద్యార్థులు కిలోమీటర్ దూరం నడిచి వెళ్లాల్సి వచ్చేది. ముఖ్యంగా వేసవి కాలంలో, వర్షాకాలంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను గుర్తించిన కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, స్థానిక లయన్స్ క్లబ్ సభ్యులు ఆర్టీసీ అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించారు. ఎన్నో ప్రయాసల అనంతరం, లయన్స్ క్లబ్ గవర్నర్ రాధాకృష్ణ ఆర్థిక సహకారంతో బస్ స్టాప్ బోర్డును మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, “విద్యార్థుల భద్రత, సౌకర్యం దృష్ట్యా బస్ స్టాప్ చాలా అవసరం. ఎన్నో ఏళ్ల కల నేడు నెరవేరింది. దీనికి సహకరించిన ఆర్టీసీ అధికారులకు, దాత లయన్స్ క్లబ్ గవర్నర్ రాధాకృష్ణ కి, లయన్స్ క్లబ్ సభ్యులకు కళాశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, “విద్యార్థుల సేవే మా లక్ష్యం. ఈ చిన్న సహాయం వందల మంది విద్యార్థులకు ఉపయోగపడుతుందని సంతోషిస్తున్నాము” అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రాజేశ్వరి , లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి , అలాగే మాజీ అధ్యక్షులు తెప్ప శ్రీను, ప్రేమ్ కుమార్ రెడ్డి ఆర్టీసీ నాగర్ కర్నూలు డిపో మేనేజర్ యాదయ్య , కళాశాల అధ్యాపకులు, లయన్స్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మే 20. (లోకల్ గైడ్). నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్ ని, వారి స్ఫూర్తితో కార్యాలయంలో కలిసి కొన్ని కేంద్రాలలో ధాన్య సేకరణలో అక్రమాలు జరుగుతున్న విషయాన్ని ఆధారాలతో సహా వారికి అందించి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కనగల్ మండలం జి ఎడవెల్లి గ్రామంలోని ధాన్య సేకరణ కేంద్రంలో రెండు రకాల ట్రక్ షీట్లతో రైతులను మోసం చేస్తున్నారని.. రైతులకు ఇచ్చే ట్రక్ షీట్లో ఒక రకమైన తూకం,.. మిల్లర్ దగ్గర నుంచి మరో రకమైన తూకంతో ట్రక్ షీట్లు ఇస్తున్నారని, అందుకు సంబంధించిన ఆధారాలు కలెక్టర్ కి అందజేసి వీరిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.తిప్పర్తి మండలంలోని మర్రిగూడెం తిప్పర్తి ఇండ్లూరు మామిడాల.. తదితర ధాన్య సేకరణ కేంద్రాలకు, బయట రాష్ట్రం నుండి ధాన్యం వస్తుందని, స్థానికంగా ఉన్న నాయకులు, ధాన్యం సేకరణ నిర్వాహకులతో కుమ్మక్కై.. ఆ ధాన్యాన్ని కొంటున్నారని.. దీనిపై మా నాయకులు ఆధారాలతో బయటపెట్టిన ఇంతవరకు చర్యలు తీసుకోలేదని కలెక్టర్ కు తెలియజేశారు. అదేవిధంగా నల్గొండ మండలం అన్నపర్తి దాన్య సేకరణ కేంద్రాల్లో ఇంతవరకు 25% కొనుగోళ్లు కూడా జరుపలేదని,... కలెక్టర్ వెంటనే వీటిపై స్పందించి తగు చర్యలు తీసుకొని దాన్య సేకరణను వేగవంతం చేయాలని కోరారు. కలెక్టర్ వీటన్నిటిపై పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి, అన్నెపర్తి సర్పంచ్ మేక అరవింద్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు ఎలుక శ్రీనివాస్ రెడ్డి, కోట్ల జైపాల్ రెడ్డి పెటిక కరుణ్ జయరాజ్, ఆయా గ్రామాలకు చెందిన రైతులు వెంట ఉన్నారు

## కరెంట్ షాక్ తో కాడెద్దు మృతి



నారాయణపేట మే 20(లోకల్ గైడ్).:మాగనూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు నడిగేరి కిష్టప్పకు చెందిన కాడెద్దు విద్యుత్ ఘాతానికి గురై మరణించింది.దాంతో రైతు కిష్టప్ప తీవ్రంగా నష్ట పోయాడు.వ్యవసాయ పనుల్లో చేదోడు వాదోడుగా ఉన్న కాడెద్దు మృతి చెందడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిరుపేద రైతు కిష్టప్ప కు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ఆదుకొని ఆ రైతుకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా నాయకులు పుంజనూరు ఆంజనేయులు కోరారు.

## ఇందిరమ్మ కాలనీలో పోలీసుల కార్డెన్ సెర్చ్.

- తెల్లవారుజామునే ఇంటింటి తనిఖీలు.
- అనుమానితుల కదలికలపై ప్రత్యేక నిఘా.
- వాహనాలు, పత్రాలు పరిశీలించిన పోలీసులు
- ప్రజల్లో భద్రత భావం పెంచేందుకే కార్డెన్ సెర్చ్.
- కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి ప్రజలకు సూచనలు




లోకల్ గైడ్/ తాండూర్: వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు తాండూర్ పోలీసులు బుధవారం తెల్లవారుజామున విస్తృత స్థాయిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య మాట్లాడుతూ...శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, ఇందిరమ్మ కాలనీ మొత్తం జల్లెడ పట్టామన్నారు.తెల్లవారుజామున ప్రారంభమైన తనిఖీల్లో ఇంటింటికీ వెళ్లి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, పత్రాలను పరిశీలించారు. నివాసితుల వివరాలు సేకరించి, పలు అంశాలపై విచారణ నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు, సరైన



పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసినట్లు వెల్లడించారు. కాగా కాలనీలో ఎలాంటి అక్రమ కార్యకలాపాలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగానే ఈ కార్డెన్ సెర్చ్ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా ప్రజలకు భద్రత కల్పించాలనే ఉద్దేశంతో కార్డెన్ సెర్చ్ నిర్వహించాము. పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడు ప్రజల బాగోగుల కోసమే పని చేస్తుంది అని పేర్కొన్నారు. ప్రజలకు చట్టాల పైన అవగాహన కల్పించేందుకు వారికి అన్ని విధాలుగా రక్షణ కల్పించాలనే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ప్రజలు అనవసరమైన విషయాలలో జోక్యం చేసుకోకుండా మంచి విలువలతో కూడిన జీవితంతో ముందుకెళ్లాలని సూచించారు. ఒకసారి పోలీసు రికార్డులోకి ఎక్కితే జీవితంలో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. కావున వీలైనంత మాటకు ప్రజలు అలజడులు సృష్టించకుండా ప్రశాంతంగా జీవించాలని స్పష్టం చేశారు. ఒకవేళ అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ముఖ్యంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలని, బయటకు వెళ్లే సమయంలో ఎవరినైనా ఒకరిని తోడు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో వడదెబ్బ నుంచి రక్షించుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ డి. స్వర్ణ కుమారి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): వేసవిలో వడదెబ్బ నుంచి రక్షించుకొనేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ డి. స్వర్ణ కుమారి సూచించారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశానుసారం జిల్లా ప్రజలు వేసవి ఎండల నుంచి రక్షించుకొనుటకు తీసుకోవలసిన జాగ్రత్తలపై బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉందని, ఉదయం 10 గంటలు దాటిందంటే సూర్యుడు భగభగ మండిపోతున్నాడు. ఈ వేడి, వడగాలుల నుంచి రక్షించుకోకుండా ఏమాత్రం అలసత్వం వహించిన ఆసుపత్రి పాలు కావడం లేదా ప్రాణాంతకం కావచ్చునన్నారు . అందుకోసం ప్రతి ఒక్కరూ ఎండ వేడి నుంచి రక్షించుకొనుటకు జాగ్రత్తలు పాటించాలన్నారు. . ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీ మహిళలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎండ తీవ్రత, వడగాలులు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరు వడగాలుల నుండి ఎండ వేడిమి నుంచి రక్షించుకోవడం, తగు జాగ్రత్తలు పాటిస్తూ తమను తాము కాపాడు కోవడం ఎంతో అవసరమన్నారు.

### ఎండాల నుంచి తీసుకోవలసిన జాగ్రత్తలు:

ప్రతిరోజు క్రమం తప్పకుండా ఎక్కువ నీరు తాగాలి. రోజుకు కనీసం నాలుగు నుంచి ఐదు లీటర్ల నీరు తాగాలి. నీరు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.లేత వర్ణము తేలికైన కాటన్ దుస్తులు ధరించాలిపరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. శుభ్రంగా రెండు పూటలా స్నానం చేయాలి మితంగా భోజనం చేయాలి.ఇంట్లో కిటికీలు తెరిచి ఉంచాలిఫ్యాన్ వేసి చల్లగా ఉంచుకోవాలిబయట తిరిగి వచ్చిన వెంటనే కొద్దిసేపు నీడలో కూర్చోవాలి. దీంతో శరీరం చల్లబడడంతో పాటు శరీరంలోని అవయవాలు కూడా చల్లబడుతాయి. ఎండలో తిరిగిన వారు కనీసం ఐదు నుంచి పది నిమిషాల పాటు నీడలో సేద తీరిన తర్వాత స్వచ్ఛమైన నీరు తాగాలి.బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. సూర్య రష్మి ఎక్కువగా ఉన్న సమయంలో బయట తిరగకపోవడం మంచిది. ఒకవేళ వెళ్లాల్సి వస్తే టోపీ, స్కార్ఫ్ వంటివి వాడాలి. వదులైన కాటన్ దుస్తులు ధరించాలి.బయటకు వెళ్లినప్పుడు వెంట త్రాగునీటి వాటర్ బాటిల్ తీసుకొని వెళ్ళాలి.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండ వేడిమి ఎక్కువగా ఉంటుంది కాబట్టి బయటకు వెళ్లకపోవడమే మంచిది.రోడ్లమీద లభించే చల్లని రంగు పానీయాలు తాగరాదు.మాంసాహారం తగ్గించాలి మద్యం సేవించరాదు. నలుపు దుస్తులు, మందంగా ఉన్న దుస్తులు ధరించరాదు.

### వడదెబ్బ కు గురి అయిన వ్యక్తికి చేయాల్సిన ప్రథమ చికిత్స

1వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చాలి. 2. చల్లని నీటిలో ముంచిన తడి గుడ్డతో శరీరం తుడవాలి. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేవరకు తుడుస్తూ ఉండాలి.3. ఫ్యాను గాలి లేదా చల్లని గాలి తగిలేలా ఉంచాలి 4. ఉప్పు కలిపిన మజ్జిగ కానీ లేదా ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణం కానీ త్రాగించాలి. 5. వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రాగించకూడదు. 6. వీలైనంత త్వరగా దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి తరలించాలి.

## సమావేశంలోనైనా జర్నలిస్టుల ప్రధాన సమస్యలపై చర్చించి పరిష్కరించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.



( లోకల్ గైడ్ ): ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళయినా.. ఇంతవరకు కొత్త అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియ పూర్తికాలేదని, జీవో 252 జారీ చేసినా గత నాలుగు మాసాల్లో మూడు సవరణలు ఆరు అభ్యంతాలు, కోర్టు కేసులతో అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియ నత్తనడకనా కోసాగుతుందన్నారు. జర్నలిస్టుల ఇళ్ళస్థలాల సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. హెల్త్ కార్డులు లేక అనేకమంది జర్నలిస్టులు ఆరోగ్య సమస్యలతో ప్రైవేట్, కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం లభించక ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న, మధ్య తరహా పత్రికలకు గత రెండేళ్లుగా ప్రభుత్వం జారీచేసిన అడ్వర్టైజ్మెంట్స్ బిల్లులు ఇవ్వలేదని, బిల్లుల బకాయిలు చెల్లించకపోగా, అడ్వర్టైజ్మెంట్స్ ఇవ్వడం కూడా ఆపేసారని ఆయన ధ్వజమెత్తారు. రెండేళ్లుగా బిల్లులు రాక అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని, చాలా పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ళు జర్నలిస్టుల

## వెంకట్రావుపేటలో ఉచిత టీబీ నిర్ధారణ శిబిరం నిర్వహణ



తొగుట (లోకల్ గైడ్) మే 20:తొగుట మండ లంలోని వెంకట్రావుపేట గ్రామంలో బుధవారం పీహెచ్‌సీ సబ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత టీబీ నిర్ధారణ శిబిరం నిర్వహి ంచారు. శిబిరంలో దగ్గు, శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. టీబీ లక్షణాలు ఉన్న వారికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారు కవిత స్వామి గౌడ్, సిద్ధిపేట ఎస్‌టీఓ రఘుపతి, టెక్నీషియన్‌లు, ఎంఎల్హెచ్‌పీ డాక్టర్ సుభాషిణి, ఏఎన్‌ఎం లక్ష్మి, ఆశా వర్కర్లు భాగ్యలక్ష్మి, వినోద, యాదమ్మ, సునంద, పద్మ, శారద తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నారైల సంక్షేమం... రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సయోధ్యకు శ్రీకారం




నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), మే 20: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ ఏపీ పర్యటన కీలకంగా మారనుంది.మొదటి రోజు ఏపీ ఎన్నారై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో కమిటీ భేటీ అయినట్లు కమిటీ సభ్యులు, నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే డా : ఆర్. భూపతి రెడ్డి తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 50 లక్షల మేర వలసదారులు కల్గిన్నారు.రెండు రాష్ట్రాల పరస్పర సహకారంతో ఎన్నారై ల సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి జరుగనుంది.తెలంగాణ ప్రభుత్వ అడ్వైజరీ కమిటీని ఎపి ప్రభుత్వం సాదరంగా ఆహ్వానించింది. ప్రతి దేశంలో ప్రతినిధులను పెట్టే విధానం, ప్రత్యేక ఎపిఎన్ ఆర్ టి సొసైటీ ఏర్పాటు, జిల్లాకో ఎన్నారై సెల్ ఆలోచన ఆమోదయోగ్యమైనవి అనే ఆలోచనకు వచ్చారు.తెలంగాణ ఎన్నారై విధాన రూపకల్పనలో ఏపీ పర్యటన కీలకం కానుంది.రెండు రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ముందుకు సాగేలా ఇరుపక్షాల చొరవ ప్రశంసనీయం. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డా : ఆర్. భూపతిరెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై కమిటీ తొలి పర్యటన ఏపీలోనే కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్త ఎన్నారై విధివిధానాల రూపకల్పనలో ఆంధ్రప్రదేశ్ పర్యటన కీలకంగా మారనుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఆంధ్రప్రదేశ రాష్ట్రంలో పర్యటించారు. ఈ నెల 20,21 తేదీల్లో రెండు రోజుల పాటు సాగనున్న పర్యటనలో భాగంగా



మొదటి రోజు అడ్వైజరీ కమిటీ చైర్మన్ డా.బిఎం. వినోద్ కుమార్ , నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి నాయకత్వంలో ఏపీ ప్రభుత్వం ఎన్నారై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో భేటీ అయ్యారు. ఈ మేరకు గుంటూరు జిల్లా తాడేపల్లి లో గల అపనెట్ ఎపి ఎన్ ఆర్ టి సొసైటీ కార్యాలయంలో ఎన్నారై మంత్రి కొండపల్లి శ్రీనివాస్, అధ్యక్షులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేమూరు విజయ్ కుమార్, సిఈఓ కృష్ణ మోహన్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాల పై చర్చించారు. ఏపీ ప్రభుత్వం ఎన్నారై సంక్షేమానికి ప్రణాళికాబద్ధంగా చేపడుతున్న విధివిధానాలను మంత్రి,సదరు సిఈఓ కూలంకషంగా వివరించారు. ఎన్నారై ల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించే విధివిధానాల రూపకల్పనలో ఏపీ ప్రభుత్వం,తమ మంత్రిత్వ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం కమిటీ సభ్యులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. త్వరలోనే ఎపి ఎన్ ఆర్ టి టవర్ నిర్మాణం నిర్మాణ దశలో ఉందని, త్వరలోనే పూర్తి చూసుకుంటుందన్నారు. దాని ద్వారా దాదాపు 5 నుండి 10 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.రెండు తెలుగు రాష్ట్రాల నుండి సుమారుగా 50 లక్షల మంది వలసదారులున్నారని, దీని ద్వారా ప్రభుత్వానికి 30 వేల పైచిలుకు రెమిటెన్స్ రావడంతో పాటు విదేశాల్లో మన రాష్ట్రాల యొక్క ప్రాధాన్యతను పెంపొందించడంలో ఆస్కారం ఉంటుందన్నారు. వాళ్ళంతా మనవాళ్లే కాబట్టి వారి సంక్షేమం చూసుకోవాల్సిన బాధ్యత కూడా మనదే అని చెప్పారు. అటు మంత్రి తన వ్యక్తిగత జీవితంలో చదువు, ఉద్యోగం రీత్యా విదేశాల్లో గడిపిన కాలంలోని అనుభవాలను పంచుకున్నారు.ఈ మేరకు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభత్వ ఎన్నారై కొత్త పాలసీని రూపొందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ వివిధ రాష్ట్రాల పర్యటనలకు శ్రీకారం చుట్టిందన్నారు. అందులో తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కావడం ఆనందంగా ఉందన్నారు. రాబోవు రోజుల్లో తెలంగాణలో ఎన్నారై సంక్షేమానికి విధివిధానాల రూపకల్పనకు ఈ పర్యటన ఎంతో దోహదపడుతుందన్నారు .ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం ఎన్నారై ల కొరకు అమలు చేస్తున్న కార్యక్రమాలను కొనియాడారు. ఎన్నారై ల కొరకు ఇతర దేశాల్లో ప్రత్యేకంగా ప్రతినిధులను నియమించడం, ఎన్నారైలను ఏకతాటిపై తీసుకురావడానికి ఎపి ఎన్ ఆర్ టి సొసైటీ ఏర్పాటు చేయడం, ప్రతి జిల్లా కలెక్టరేట్ లో ఎన్నారై గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి రెవెన్యూ పోలీసు సిబ్బందిని కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు.24 గంటల పాటు సహాయ కేంద్రం,పంజాబ్ రాష్ట్ర స్ఫూర్తితో ఏపీ పోలీస్ ఎన్నారై సెల్ ఏర్పాటు, ప్రత్యేక మంత్రిత్వ శాఖ,పరిమితులు లేకుండా ప్రవాసాంధ్ర బీమా తదితర ప్రధాన అంశాలు ఆమోదయోగ్యంగాను, అభినందించదగినవి అని కొనియాడారు. అనంతరం తెలంగాణలో గల్ఫ్ కార్మికులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు . అనారోగ్య సమస్యలు మరి ముఖ్యంగా తెలియని నేరాలకు జైలు శిక్ష అనుభవించడం, బాధితుల కుటుంబ సభ్యుల ఎదుర్కొంటున్న ఇతరత్రా సమస్యలను గురించి వివరించారు. అనుకొని సంఘటనల్లో మృతి చెందితే పార్థివదేహాన్ని తరలించడంలో ఎదుర్కొంటున్న సమస్యను గుర్తుచేశారు. వీటన్నింటిని అధిగమించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అడుగులు వేస్తుందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ఎన్నారైలకు తలెత్తే సమస్యలను ఇరుపక్షాల సహకారంతో సమిష్టిగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. విదేశాలకు వెళ్లే ముందు పకడ్బందీగా ఇమ్మిగ్రేషన్ ప్రక్రియను చేపట్టాల్సిన అవసరముందని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఎపి ఎన్ ఆర్ టి ఛైర్మన్, ప్రభుత్వ సలహాదారులు వేమూరు రవికుమార్, సీఈఓ డా.కృష్ణ మోహన్, తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, నంగి దేవేందర్ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు లతో పాటు మాజీ ఐడీసీఎంఎస్ ఛైర్మన్ సాయిరెడ్డి, రాష్ట్ర గీత కార్మిక సహకారం కార్పొరేషన్ చైర్మన్ చంద్ర శేఖర్ గౌడ్, ప్రొఫెసర్లు జునుగురు శ్రీనివాస్, విజయ్ కొర్రా, ప్రవాసీ ప్రజావాణి కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద ప్రాంతాల్లో పోలీసుల ముమ్మర తనిఖీలు....





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో నార్కోటిక్స్ నిపుణులు,డాగ్ స్క్వాడ్‌తో బెల్లంపల్లి రూరల్ సిఐ సిహెచ్ హనోక్,టు టౌన్ ఎస్ఐ సిహెచ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.మాదక ద్రవ్యాల అక్రమ రవాణా,వినియోగం అరికట్టేందుకు బెల్లంపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల డిసిపి భాస్కర్ ఆదేశాల మేరకు,బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్ పర్యవేక్షణలో బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెల్లంపల్లి రైల్వే స్టేషన్,పాన్ షాపులు,ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు,లగేజీలు పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ నియంత్రణకు డాగ్ స్క్వాడ్,యాంటీ నార్కోటిక్ బృందాలతో కలిసి ముమ్మర తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు,ప్రయాణికుల సామాను,అనుమానాస్పద పార్సిల్స్,వ్యక్తులను ప్రత్యేకంగా పరిశీలించారు.శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్స్ సహాయంతో మాదక ద్రవ్యాల గుర్తింపుకు చర్యలు చేపట్టారు.ప్రయాణికులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించి,అనుమానాస్పద వ్యక్తులు,మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.మాదక ద్రవ్యాల అక్రమ రవాణా,నిల్వ,విక్రయాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా నిరోధించడం,ప్రజల భద్రతను కాపాడడం లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని,డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని గోప్యంగా అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి టూ టౌన్ పోలీసు సిబ్బంది,నార్కోటిక్స్ నిపుణులు,డాగ్ స్క్వాడ్ బృందం పాల్గొన్నారు.

## గంగాదేవి గుట్టను మళ్లీ త్రవ్వేందుకు ప్రయత్నం -గ్రామస్థుల అడ్డుకోవడంతో వెనుదిరిగిన కాంట్రాక్టర్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మే 20 : సింగరేణి మండలం గుట్టకింద గుంపు పంచాయతీ పరిధిలో ఉన్న గంగాదేవి గుట్టను గోదాం నిర్మాణం పేరుతో అక్రమంగా త్రవ్వి మట్టిని అమ్ముకునేందుకు సంబంధిత కాంట్రాక్టర్ మరోసారి ప్రయత్నించిన ఘటన కలకలం రేపింది.శుక్రవారం జేసీబీతో గుట్ట వద్దకు చేరుకున్న కాంట్రాక్టర్ పనులు ప్రారంభించగా,విషయం తెలుసుకున్న గ్రామస్థులు అక్కడికి చేరుకొని మట్టి తవ్వకాలను అడ్డుకున్నారు.దీంతో కాంట్రాక్టర్ జేసీబీతో అక్కడి నుంచి వెనుదిరిగిపోయాడు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. ప్రకృతి అందాలకు నిలువెత్తు నిదర్శనంగా ఉన్న పచ్చటి గంగాదేవి గుట్టను గోదాం పేరుతో త్రవ్వడం సహించబోమన్నారు.గుట్టను ధ్వంసం చేసి మట్టిని అక్రమంగా తరలించే ప్రయత్నాలను ఇకపై అడ్డుకుంటామని హెచ్చరించారు.వెంటనే సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు , గ్రామ సర్పంచ్, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ లైవ్ నెస్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రతి గ్రామంలో ఉపాధి హామీ క్రింద కనీసం 20 పనులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ చేయాలి

మెటీరియల్ కాంపోనెంట్ నిధులను వచ్చే 40 రోజుల్లో పూర్తిగా వినియోగించాలి

దివ్యాంగుల సదరం కేంద్రాల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించాలి

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్






ఖమ్మం, మే-20:లోకల్ గైడ్ :చేయూత పెన్షనర్ల లైవ్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ ఉపాధి హామీ పనులు, చేయూత ఫించన్ సర్వే, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలుపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్ష నిర్వహిస్తూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనలను క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ క్రింద కింద వేజ్, మెటీరియల్ కాంపోనెంట్ పనులను వేగవంతం చేసి, ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం 20 పనులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ చేయాలని సూచించారు. రోజువారీ కార్మికులసమీకరణ పెంచి, పనులను ఉదయం వేళల్లోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే 40 రోజుల్లో మెటీరియల్ కాంపోనెంట్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించాలని, వాటర్ హార్వెస్టింగ్ పనుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో వెంటనే అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామపంచాయతీ భవనాలు, వీఓ భవనాల నిర్మాణాల పురోగతిపై పూర్తి వివరాలతో నివేదికలను ఎంపీడీవోలు అత్యవసరంగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్ని భవనాలు మంజూరయ్యాయి, ఎన్ని పనులు ప్రారంభమయ్యాయి, ఎన్ని పూర్తయ్యాయి, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయనే వివరాలను నివేదికలో పొందుపరచాలని సూచించారు.మండలాల్లో నమోదైన జాబ్‌కార్డు కార్మికుల్లో కనీసం 25 శాతం మందిని వచ్చే 40 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పనుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూన్ చివరి నాటికి మెటీరియల్ కాంపొనెంట్ క్రింద ఎంత మేర నిధులు బుక్ చేయగలమనే అంశంపై ఈఈలు పూర్తి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి వెంటనే అమలు ప్రారంభించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ భవనాలు, పాఠశాల ప్రహరీ గోడలు, వీఓ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు వంటి శాశ్వత ఆస్తుల సృష్టిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చేయూత పెన్షన్ లబ్ధిదారుల లైవ్ నెస్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలని, నగదు రూపంలో పెన్షన్ పంపిణీపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. దివ్యాంగుల సదరం కేంద్రాల్లో అవసరమైన సౌండ్ ప్రూఫ్ పరికరాలు, ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలులో అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా చూడాలని అధికారులను సూచించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీరామ్, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, ఏపీఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 30 సంవత్సరాల కష్ట ఫలితం ఇప్పుడు దక్కింది : మహిళా కమిషన్ సభ్యురాలు ఎ సదాలక్ష్మీ

### నేడు మహిళా కమిషన్ సభ్యురాలు గా ప్రమాణం





రాజేంద్రనగర్, మే 20 ( లోకల్ గైడ్ ) : ముప్పై ఏళ్ళుగా సామాజిక, రాజకీయ రంగాలలో తాను చేసిన సేవలకు నేడు ఫలితం దక్కిందని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమితులైన ఎ సదాలక్ష్మి అన్నారు. మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమితులైన ఎ సదాలక్ష్మీ ని బుధవారం పలువురు విద్యార్థినీలు, ఉద్యోగులు, జర్నలిస్టులు రాజేంద్రనగర్ లో కలసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎ సదాలక్ష్మీ మాట్లాడుతూ, 1997 ఫిబ్రవరి 23న శ్రామిక విద్యాపీఠ్ ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవం సందర్భంగా తానే మాట్లాడిన తీరుకు మెచ్చి శ్రామిక విధ్యాపీఠ్ కు డైరెక్టర్ గా ఉన్న ఉషారాణి సహకారంతో సామాజిక చైతన్య కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానన్నారు. 1997 ఏప్రిల్ 22న రాజేంద్రనగర్ మునిసిపాలిటీ లో 100 మహిళా సంఘాలను ఏర్పాటు చేయడం లో కీలకపాత్ర పోషించడం జరిగిందన్నారు. 100 మహిళా సంఘాల ఏర్పాటు సందర్భంగా అదే సంవత్సరం నవంబరు లో అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సతీష్ చంద్ర, ఉషారాణి నేతృత్వంలో పెద్ద సభ ఏర్పాటు చేసి అభినం దించారన్నారు. 2000 సంవత్సరంలో గోల్ రీవైవల్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్ (గ్రేస్) అనే స్వచ్ఛంద సంస్థ ను స్థాపించి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం, వృద్ధుల సంక్షేమం కోసం, మహిళా సంఘాల ఏర్పాటు కోసం, విద్యావ్యాప్తి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ (సీడీఎస్) కు అదే సంవత్సరం లో రాజేంద్రనగర్ మునిసిపాలిటీ లో చైర్మన్ గా ఎన్నుకోబడి రూ.3 కోట్లతో రాజేంద్రనగర్ మునిసిపాలిటీ లో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. 2002 లో నగరంలోని 9 మునిసిపాలిటీలలో సెంటర్ ఫర్ అర్బన్ ఎన్విరాన్మెంట్ రీసోర్స్ స్కీమ్ కు ప్రతినిధిగా ఎంపిక కావడం జరిగిందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ లో అకాడమిక్ కౌన్సిలర్ గా పనిచేయడం జరిగిందన్నారు. జన్మభూమి కార్యక్రమాలలో పాల్గొన్నందుకు బెస్ట్ యూత్ అవార్డును గెలుపొందడం జరిగిందని సదాలక్ష్మీ తెలిపారు. 2014 లో దళిత యువ రత్న అవార్డు, 2018 లో ఏపీజే అబ్దుల్ కలామ్ ఎక్సెన్సీ అవార్డులను అందుకోవడం జరిగిందన్నారు. 2009 లో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. అప్పటి నుంచి పార్టీలో మహిళా కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలుగా, రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పనిచేయడం జరిగిందన్నారు. తన పనితీరు ను మెచ్చి ముఖ్యమంత్రి మహిళా కమిషన్ సభ్యురాలుగా ఇచ్చారన్నారు. ఈ నెల 21న ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. తనకు సహకరించిన ముఖ్యమంత్రి తో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి బట్టు మల్లు విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ్మా, సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

# తప్పులు లేని, అత్యంత పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అధికారులు, అన్ని రాజకీయపార్టీల నాయకులు కృషి చేయాలి - జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ఎలాంటి తప్పులు లేకుండా అత్యంత పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు అధికారులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కోరారు. బుధవారం ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జిల్లా యంత్రాంగం అత్యంత పారదర్శకంగా, ఖచ్చితమైన విచారణతో బాధ్యతాయుతంగా పని చేస్తుందని స్పష్టం చేశారు. రాజకీయ నాయకులు సైతం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందుకోసం ప్రతి రాజకీయ పార్టీ తక్షణమే తమ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించి, ప్రజాస్వామ్య బలోపేతంలో భాగస్వాములు కావాలని, అధికారులతో రాజకీయ నాయకులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని సూచించారు. జూన్ 15 నుండి బూత్ స్థాయి అధికారులకు పూర్తిస్థాయి శిక్షణ, బీఎల్ఓలచే ఇంటింటి సమగ్ర విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. బీఎల్ఓల పాత్ర అత్యంత కీలకం కొత్త ఓటర్ల నమోదు, జాబితా ప్రక్షాళనలో బూత్ స్థాయి అధికారుల పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. బీఎల్ఓలు ప్రతి ఇంటికీ వెళ్లి క్షుణ్ణంగా విచారణ చేసిన అనంతరం మాత్రమే కొత్త ఓటరు నమోదు ప్రక్రియ చేపడతారని, స్థానికంగా చనిపోయిన వారి పేర్లను తొలగించడం, వలస వెళ్లిన వారిని గుర్తించడంతో పాటు అర్హులైన కొత్త ఓటరు ఎవరూ కూడా జాబితాలో చేర్చే బాధ్యత బీఎల్ఓలపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. 1-10-2026 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండే ప్రతి యువతీ, యువకుడు తప్పనిసరిగా ఫామ్-6 ద్వారా కొత్త ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఓటర్ల జాబితాలో తప్పుల సవరణలు, మార్పులు, చేర్పుల కోసం ఫామ్-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఒక దృఢమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు నమోదు ప్రక్రియలో సహకరించాలని కోరారు.1. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే 'ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ.2. బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ క్రింది వ్యాఖ్యలు, సూచనలు, విజ్ఞప్తులను చేశారు. బహుళ అంతస్తులు ఎత్తైన భవనాల్లో నివసించే ఓటర్లకు ప్రస్తుతం వారి నివాసాలకు దూరంగా ఉన్న వేర్వేరు పోలింగ్ కేంద్రాలను కేటాయించినందున, అటువంటి భవనాల్లోనే కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు.్నరాబోయే జీ హెచ్ ఎం సి ఎన్నికల దృష్ట్యా, ఓటర్ల జాబితా నుండి నకిలీ నమోదులను తొలగించడం తో పాటు మరణించిన ఓటర్ల పేర్లను తొలగించాలని కోరారు.సంబంధిత ఎన్నికల నమోదు అధికారులకు ఆదేశాలు జారీ చేసి'బూత్ స్థాయి అధికారుల ఖాళీలు ర్పడిన వెంటనే వాటిని తక్షణమే భర్తీ చేసేలా చూడాలని కోరారు.ఒకే ఇంటి నంబరు కింద 50 మందికి పైగా ఓటర్లు ఉన్న గృహాలను గుర్తించి, భారత ఎన్నికల సంఘం ఈ సి ఐ మార్గదర్శకాల ప్రకారం ఆ కేసులను పరిశీలించి, అవసరమైన దిద్దుబాటు చర్యలు తీసుకునేలా సంబంధిత ఈ ఆర్ ఓ లకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.సర్ 2002 ఓటర్ల జాబితా నకళ్లను అన్ని రాజకీయ పార్టీలకు అందజేయాలని కోరారు.సర్ ప్రక్రియ ప్రారంభానికి ముందే, రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో బి ఎల్ ఓ ల పర్యవేక్షకులు బి ఎల్ ఏ ల కు సరైన శిక్షణ నిర్వహించాలని కోరారు. ఓటర్ల గణన పత్రాలను ఏదేని అనధికార వ్యక్తికి గుంపుగా కాకుండా కుటుంబ సభ్యులకు వ్యక్తిగతంగానే పంపిణీ చేయాలని ఈ ఆర్ ఓలందరికీ ఆదేశాలు ఇవ్వాలని కోరారు.ఓటర్ల గణన పత్రాల డేటా ఎంట్రీ (దత్తాంశ నమోదు) సమయంలో, నిర్దేశిత విధానాన్ని కచ్చితంగా పాటించాలని సూచించారు.డేటా ఎంట్రీ ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా, పారదర్శకత మరియు కచ్చితత్వాన్ని పాటించేలా చూడాలని కోరారు.జీ హెచ్ ఎం సి పరిధిలోకి వచ్చే పోలింగ్ కేంద్రాల వివరాలను నియోజకవర్గాల వారీగా అందజేయాలని కోరారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు చేసిన సూచనలు మరియు విజ్ఞప్తులను, ఈ సి ఐ మార్గదర్శకాలకు నుగుణంగా పరిశీలిస్తామని రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హామీ ఇచ్చారు. ఆ వివరాలు ఈ క్రింది విధంగా న్నాయి:ఈ సి ఐ మార్గదర్శకాల ప్రకారం, ఓటర్ల జాబితా నుంచి నకిలీ, మరణించిన ఓటర్ల పేర్లను తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నాము. ఓటర్ల జాబితా శుద్ధీకరణ నిమిత్తం ఈ ఆర్ ఓ లందరికీ తదనుగుణంగా ఆదేశాలు జారీ చేయబడతాయి. బహుళ అంతస్తుల, ఎత్తైన భవనాలలో సాధ్యమైన చోటల్లా కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకునేలా, సంబంధిత ఈ ఆర్ ఓలందరికీ అవసరమైన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఒకే ఇంటి నంబరు కింద 50 మందికి పైగా ఓటర్లు నమోదైన సందర్భాలను గుర్తించి, తగిన విచారణ అనంతరం ఈ సి ఐ మార్గదర్శకాల ప్రకారం సముచిత చర్యలు తీసుకునేలా, సంబంధిత ఈ ఆర్ ఓలందరికీ అవసరమైన ఆదేశాలు జారీ చేయబడతాయని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. సి ఈ ఓ ఆదేశాల మేరకు, రాబోయే వారంలో బి ఎల్ ఓ లు, బి ఎల్ ఓ పర్యవేక్షకులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుందని రాజకీయ పార్టీల ప్రతినిధులందరికీ తెలియజేశారు. తెలంగాణ/రంగారెడ్డి జిల్లాలో జరగబోయే సర్ (సంక్షిప్త సవరణ కార్యక్రమం), ఎన్నికల సంఘం (ఈ సి )జారీ చేసిన షెడ్యూల్, మార్గదర్శకాలకు కట్టుబడి కచ్చితంగా నిర్వహించబడుతుందని డి ఈ ఓ కలెక్టర్ హామీ ఇచ్చారు. జీ హెచ్ ఎం సి పరిధిలోకి వచ్చే పోలింగ్ కేంద్రాల నియోజకవర్గాల వారీ వివరాలు, అలాగే పోలింగ్ కేంద్రాల వారీగా బి ఎల్ ఓ, బి ఎల్ ఓ పర్యవేక్షకుల వివరాలను సంబంధిత ఈ ఆర్ ఓ ల నుంచి సేకరించిన అనంతరం, రాజకీయ పార్టీలతో పంచుకోవడం జరుగుతుందని రాజకీయ పార్టీల ప్రతినిధులందరికీ తెలియజేశారు. ఈ సమావేశంలో మర్రి శశిధర్ రెడ్డి, (బీజేపీ), అంబోజీశ్రీనివాస్, (బిజెపి), కొప్పుల నర్సింహా రెడ్డి, (బీజేపీ), వానిపల్లి శ్రీనివాస్ రెడ్డి, (బీజేపీ), తులసిముఖేష్ ముదిరాజ్, (బిజెపి),సరికొండ దుర్గేష్, బి ఆర్ ఎస్ ఈ ఆర్.యాదయ్య, వి.నవీన్ కుమార్, పి.ధర్మ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి శారద, ఆర్డీఓలు అనంత్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సరిత, ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



# మొక్కజొన్న, వడ్లను యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలి

-దళారీలను కట్టడి చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

-ఏఐకేఎంఎస్. ఖమ్మం జిల్లా నాయకులు భూక్య శివా నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మే 20 : రాష్ట్రంలో రైతులు పండించిన మొక్కజొన్న, వరి ధాన్యాన్ని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి వెంటనే గోదాములకు తరలించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేశారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్లలో దళారీలను కట్టడి చేసి రైతులు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించాలని కోరారు. అకాల వర్షాల కారణంగా మొక్కజొన్న, వడ్లు తడిసి రైతులు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. మార్కెట్లలో నిల్వ ఉంచిన ధాన్యం కూడా వర్షాలకు తడిసి పాడవుతోందన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా లారీలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, జిల్లాల్లో సరిపడా గోదాములు అందుబాటులో లేకపోవడంతో రైతులు పంటను నిల్వ చేసుకోలేకపోతున్నారని విమర్శించారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు వ్యాపారులకు తక్కువ ధరకే పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లాల్లో 60 శాతం పైగా ధాన్యం తక్కువ ధరలకు వ్యాపారుల చేతుల్లోకి వెళ్తోందని, దీని వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. వ్యాపారులు, మార్కెట్ చైర్మన్లు, సొసైటీ చైర్మన్లు, కొందరు అధికారులు, దళారులు కలిసి రైతుల శ్రమను దోచుకుంటున్నారని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలతో రైతులపై అదనపు భారం పడుతోందని, ఎరువులు, విత్తనాల ధరలు పెరగడంతో పాటు కొరత కూడా సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. బ్లాక్ మార్కెట్ పెరిగిపోతుండటంతో వ్యవసాయం మరింత సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. అమెరికా భారత ఎగుమతులపై 18 నుంచి 25 శాతం వరకు పన్నులు విధించడం వల్ల దేశ వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని, ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు 15 నుంచి 20 రోజులలోగా డబ్బులను వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే యాప్ నమోదు ప్రక్రియపై అవగాహన లేని రైతులకు అధికారులు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని కోరారు.

# సిద్దిపేటలో యువతతో సందడిగా "యూత్ పార్లమెంట్" కార్యక్రమం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మే 20: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా యువజన, క్రీడా వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట ఇండోర్ స్టేడియంలో యువతీ యువకులతో "యూత్ పార్లమెంట్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన క్రీడా వ్యవహారాల అధికారి, జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమ నిర్వహణకు జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం సహకరించింది. పార్లమెంట్ సమావేశాల తరహాలో జీరో అవర్, క్వశ్చన్ అవర్, బిల్లు ప్రవేశపెట్టే విధానం, ఓటింగ్, వాదనలు--ప్రతివాదనలు నిర్వహించడం ఆకట్టుకుంది. యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రసంగాలతో ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో స్పీకర్‌గా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు



ఎర్రన్నగారి రాంగోపాల్ రెడ్డి వ్యవహరించగా, ప్రధానమంత్రిగా శిరీష, ప్రతిపక్ష నాయకుడిగా రాజు, మంత్రులుగా రసజ్ఞ, ఆనంది, హరికృష్ణ, నగేష్, చందన పాల్గొన్నారు. వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్లుగా సౌమిత్, తన్వి, అఖిల, సాయి తదితరులు వ్యవహరించారు. కార్యక్రమంలో దాదాపు 70 మంది యువతీ యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదనంగా విద్యార్థులకు పెయింటింగ్, డాన్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం అధ్యక్షులు మామిడి పూర్ణచందర్ రావు, ఉపాధ్యక్షులు బండి సమ్మయ్య, గౌరవ సలహాదారు పబ్బతి శ్రీనాకర్ రెడ్డి, ఇంకేసాఫ్ అలీ, జ్యూరీ సభ్యులుగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బాలరాజు, డిగ్రీ లెక్చరర్ మనోహర్ పాల్గొన్నారు. అలాగే ఫిజికల్ డైరెక్టర్ ఉప్పలయ్య, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్యక్షురాలు సౌందర్య, ఉపాధ్యాయులు రాధారి నాగరాజు, సాదత్ అలీ, వెంకటస్వామి తదితరులు హాజరయ్యారు.

# విబిజీ రాంజీ రద్దు చేసి ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య .

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 20 .(లోకల్ గైడ్).జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం రోజున నల్గొండ కలెక్టర్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఉపాధి హామీ కార్మికులు గ్రామీణ ప్రాంతాల్లో సంపద సృష్టించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తు ఉపాధి హామీ చట్టం ద్వారా చెరువులో పూటికతీత గట్ల నిర్మాణాలు మట్టి పనులు వ్యవసాయ భూములకు రహదారులు అలాగే కాలువలు నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పడవగా ఉన్న భూమిని ఉపాధి హామీ ద్వారా సేద్యం లోకి తీసుకురావడం






జరుగుతుందని తెలియజేశారు పేదల భూము ల అభివృద్ధి మరియు మొక్కలు నాటడం వంటి పనుల ద్వారా ఉపాధి కూలీలు గ్రామీణ ప్రాంతాల్లో శాశ్విత ఆస్తులను పెంచుతు అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న ఉపాధి కార్మికుల పొట్ట గొట్టి పేదలకు ఉపాధి హామీ చట్టాన్ని దూరం చేసే కుట్రలో భాగంగా ఎత్తివేసి వి బి జి రామ్ జి అనే కొత్త చట్టాన్ని తెచ్చి కొత్త కొత్త జీవోలతో కార్మికులకు ఉపాధిని దూరం చేసే కుట్ర చేస్తుందని విమర్శించారు పనిచేసే ప్రదేశాలలో మౌలిక వసతులు కల్పించడం లేదు దీనిని ఫలితంగా కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారు. చేసిన పనికి ఎంతో కూలి వస్తుందో చెప్పకుండా వారం వారం డబ్బులు పే స్లిప్పులు ఇవ్వకుండా కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నారు ఇప్పటికైనా ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు పనిచోట కనీస సౌకర్యాలు కల్పించలని ఉపాధి హామీలొ పనిచేస్తున్న కార్మికులకు మరియు సిబ్బంది కి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని .ఉపాధి హామీ చట్టంలోపని చేస్తున్న కార్మికులకు సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి 800 వందల రూపాయలు ఇవ్వాలి అలాగే ఈ కేవైసీ విధానాన్ని ఎత్తివేయాలి. పని ప్రదేశంలో త్రాగునీరు నీడ కోసం టెంట్ మెడికల్ వంటి సౌకర్యాలు కల్పించాలి. వి బి జి రాంజీ పథకాన్ని రద్దుచేసి యధావిధిగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని -- పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యశీ అందించి కార్మికులందరికీ ఉచిత బీమా సౌకర్యం కల్పించాలి మరణించిన కుటుంబాలకు 20 లక్షల రూపాయలు ఎక్స్రేషియా ఇవ్వాలని ,ఉపాధి కార్మికులకు పారా తట్టా గడ్డపార గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలి. వి బి జి రాంజీలో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు 4శీశాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని తెచ్చిన జీవోను రద్దుచేసి కేంద్రమే 90 శాతం నిధులు కేటాయించాలి.పట్టణ ప్రాంతాల్లో ఉన్న పేదలందరికీ ఉపాధి హామీ పనిఖ కల్పించి వారిని ఆదుకోవాలి.పని ప్రదేశములు రెండు పూటలా ఫోటో తీసే విధానం (ఫోటో క్యాప్చర్) రద్దు చేయాలి.ఉపాధి హామీ చట్టం వచ్చిన నాటి నుండి నేటి వరకు పనిచేస్తున్న ఉపాధి సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా అనంతరం కలెక్టర్కు మెమోరండం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన వెంకులు మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ జిల్లా నాయకులు చెరుకు పెద్దలు మన్నెం బిక్షం ఉడు గుండ్ల రాములు రెమిడాల పరశురాములు పెంటమల్ల సుకన్య మర్రి వెంకటయ్య రెమిడీల బిక్షం. కర్నాటి సుధాకర్ కట్ట అంజయ్య తెలకపల్లి శీను. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి వేడుక - ప్రజానాట్యమండలి ఆట పాట

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మే 20 : పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు,దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, చారిత్రాత్మక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట రథసారథి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా ప్రజానాట్యమండలి (పీ ఎన్ ఎం ) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ సంస్కృతి ప్రజల కష్టసుఖాలు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికుల జీవితం పై సమస్యలపై ఆటపాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి సుందరయ్యకు తన నివాళులర్పించారు. మంగళవారం రాత్రి ప్రజానాట్యమండలి పాటల పెద్దన్న, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ఎ . జగన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా పాటి మీద గుంపులో ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాటల శిక్షణా శిబిరం విజయవంతం కాగా ముగింపు రోజున కళాకారులు ప్రజా చైతన్య గీతాలు,కోలాటం,పల్లె సు, డబ్బుదళం వంటి కార్యక్రమాలు నిర్వహించగా పుచ్చలపల్లి సుందరయ్యకు ఇష్టమైన ప్రత్యామ్నాయ సంస్కృతిని పెంపొందించుకోవాలని సామ్రాజ్యవాద విషయ సంస్కృతిని విడనాడాలని ఎందుకు ప్రజానాట్యమండలి కార్యక్రమాలు ప్రజలకు ప్రజా ఉద్యమాలకు అండగా నిలుస్తాయని ప్రజలు అందుకు సిద్ధం కావాలని ఏ జగన్ పిలుపునిచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పూలమాల వేయగా, జెండాను ఏ జగన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజా సంస్కృతిని పెంపొందించాలని పుచ్చలపల్లి సుందరయ్య కోరే వారిని అదే భారతదేశ సంస్కృతిని కాపాడుతుందని విశ్వసించేవారు ఈ దేశ సంస్కృతి సాంప్రదాయాలు పండుగలు కార్మిక కర్షక శ్రమ సంస్కృతి నుంచి ఉద్భవించాయని దీనిని హిందూ మతంతో ఎటువంటి సంబంధం లేని మతాన్ని రాజకీయాలకు ఉపయోగించుకునే హిందుత్వం అనే రాజ్యాధికార సిద్ధాంతాన్ని ఆర్ఎస్ఎస్ బిజెపి తీసుకువచ్చి భిన్నత్వంలో ఏకత్వంలో బతికే భారతదేశాన్ని కులం పేరా మతం పేరా విభజించి పాలన చేస్తుందని దీనివలన అంబానీ అధానీలకు భారతదేశ సంపదను ప్రభుత్వ




రంగాన్ని తాకట్టు పెట్టి దోపిడీకి గురి చేస్తున్నదని అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తెచ్చిందని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వెన్ను విరిచి +- రాంజీ బిల్లుగా మార్చిందని, కనీసం మద్దతు ధర చట్టాన్ని పార్లమెంట్లో ప్రవేశపెట్టకుండా భారత దేశ రైతుల భవిష్యత్తును అమెరికాకు తాకట్టు పెడుతున్నదని విమర్శించారు. వీటికి వ్యతిరేకంగా పోరాడాల్సిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తను ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను మరిచి ప్రజలను భ్రమలకు గురి చేసే విధంగా వ్యవహరిస్తున్నదని ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో కార్మిక కర్షకుల మీదనే కాకుండా మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని ఎన్ని చట్టాలు తెచ్చిన మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు ఆగడం లేదని దీనికి నిదర్శనం వర్తమానంలో ఢిల్లీలో జరిగిన సంఘటనని ఇది మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద విధానాల ఫలితమేనని వీటికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని నున్న నాగేశ్వరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి, వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మెరుగు రమణ కొండబోయిన నాగేశ్వరరావు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేముల సదానంద్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండలరావు, పార్టీ డివిజన్ కమిటీ సభ్యురాలు కొండబోయిన ఉమామతి, ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు కరకపల్లి రాయమల్లు, పార్టీ మండల కమిటీ సభ్యురాలు సురబాక ధనమ్మ, శాఖ కార్యదర్శి సూరబాక సర్వయ్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ ధారావత్ వినోద్ కుమార్, బాజ్ మల్లయ్య గూడెం మాజీ సర్పంచ్ కరపటి రాంబాయమ్మ, బచ్చల బుజ్జమ్మ, బచ్చల వెంకటేశ్వర్లు,ధరావత్ రవికుమార్,ధరావత్ సరిత చీమలపాడు, బాజుమళ్ళాయిగూడెం,బోటి తండా తండా గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై కీలక సమన్వయ సమావేశం

లోకల్ గైడ్' ఖమ్మండిజిటల్ సభ్యత్వ నమోదు ద్వారా పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలి.కార్యకర్తలే పార్టీకి వెన్నెముక -- అంకితభావంతో పనిచేసిన వారికే భవిష్యత్తులో ప్రాధాన్యత.ఖమ్మం జిల్లా వేదికగా ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం మరింత ఉధృతం అవుతుంది.ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్‌లో ఖమ్మం, ఇల్లందు, మధిర, వైరా నియోజకవర్గాలకు సమన్వయ కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులతో విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది.పార్టీ చేపట్టబోయే డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సభ్యత్వ విస్తరణ, కార్యకర్తల భాగస్వామ్యం, జిల్లా రాజకీయ పరిస్థితులపై విస్తృత చర్చ జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా ఇంచార్జ్ తక్కినపల్లి రవీందర్ గారు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గారు మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు గారుమాజీ ఎమ్మెల్యే హరిప్రియ గారు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తొలిసారిగా అత్యాధునిక డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతుండడం పార్టీ ఆలోచనా విధానానికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామ స్థాయి కార్యకర్త నుంచి రాష్ట్ర స్థాయి నాయకత్వం వరకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ నిజమైన పార్టీ అభిమానులు, అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు సభ్యత్వం అందేలా పారదర్శకంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు.ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్త "పార్టీ సభ్యత్వమే లక్ష్యం -- పార్టీ విజయమే ధ్యేయం" అనే నినాదంతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు భవిష్యత్తులో తగిన గుర్తింపు, సముచిత అవకాశాలు తప్పకుండా లభిస్తాయని స్పష్టం చేశారు.గ్రూపు రాజకీయాలకు ఏమాత్రం తావు లేకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ నాయకత్వం సమిష్టి భావనతో పనిచేస్తుందని, వ్యక్తిగత స్వార్థాల






కంటే పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన నాయకులు ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భట్టి విక్రమార్క లు ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించి కేవలం కమిషన్లు, ప్రభుత్వ భూముల దోపిడీ రాజకీయాలకే పరిమితమయ్యారని విమర్శించారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం ఇప్పటివరకు "తట్టెడు మట్టి కూడా పోసిన దాఖలాలు లేవని" తీవ్రస్థాయిలో ఎద్దేవా చేశారు.నిరుపేదల గుడిసెలను కూలగొట్టి పేదల కన్నీళ్లు కార్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ముఖ్యంగా భూదాన్ బాధితుల విషయంలో అధికార పార్టీ అహంకార ధోరణితో వ్యవహరించిన సమయంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడి బాధితులకు మళ్లీ అక్కడే ఇంటి స్థలాలు లభించే వరకు పోరాటం కొనసాగించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని గుర్తు చేశారు.తెలంగాణ ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడాలని పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు ఇచ్చిన పిలుపు మేరకు ఖమ్మం జిల్లా వేదికగా ఉద్యమాలు, పోరాటాలు మరింత ఉధృతం అవుతాయని స్పష్టం చేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే బీఆర్ఎస్ ముఖ్య నాయకులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు, అరెస్టుల పర్వాన్ని కొనసాగిస్తోందని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను అణగదొక్కడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నా బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గదని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి నాయకత్వం శ్రీరామరక్షలా మారిందని, గత బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికీ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచివున్నాయని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధికి గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ నిధులు కేటాయించి అనేక ప్రాజెక్టులను పూర్తి చేసిందని, ప్రస్తుతం కొనసాగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైనవేనని గుర్తు చేశారు.జిల్లా ప్రజల శాశ్వత సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూపుదిద్దుకున్న సీతారామ ప్రాజెక్టు కేసీఆర్ గారి దూరదృష్టికి నిదర్శనమని, ఈ ప్రాజెక్టు పూర్తయితే ఖమ్మం జిల్లా చరిత్రలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే ఆ ప్రాజెక్టులను నత్తనడకన ముందుకు తీసుకెళ్తోందని విమర్శించారు.ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ హరి సింగ్, ఖమ్మం నగర మాజీ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఆర్‌జేసీ కృష్ణ, బానోతు మంజుల, గిరిబాబు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమ్మర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్


## జడ్చర్ల 3వ వార్డు రాజీవ్ నగర్ లో డ్రైనేజీల ఆకస్మిక పరిశీలన చేసిన మున్సిపల్ కమిషనర్ గిరీష్.



జడ్చర్ల మే 20 లోకల్ గైడ్.జడ్చర్ల పట్టణ కేంద్రంలోని మూడవ వార్డు రాజీవ్ నగర్ లో వర్షాభావ పరిస్థితుల్లో రాజీవ్ నగర్ కాలనీలో, ఇళ్లలోకి మీరు వచ్చి చేరుకున్న సమస్యను దృష్టిలో ఉంచుకొని, బుధవారం రోజు ఉదయం మూడవ వార్డు పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో ఆకస్మికంగా పర్యటించి డ్రైనేజీలను పరిశీలించిన జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ గిరీష్.వర్షాకాలం ముందస్తుగా డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ గిరీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్,వార్డు ఆఫీసర్ కృష్ణయ్య,నాగరాజు,3 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.అనంత కిషన్,జహంగీర్ పాషా,మరియు మణెమ్మ కాలని వాసులు,తది తరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంఘం జిల్లా కమిటీ సభ్యులకు ఘన సత్కారం

### కన్నాయిగూడెం జర్నలిస్టుల ఆధ్వర్యంలో అభినందనలు



కన్నాయిగూడెం : లోకల్ గైడ్ :ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం టి.యు.డబ్ల్యూ. (ఐజేయు) ఆధ్వర్యంలో జిల్లా కమిటీకి ఎన్నికైన సభ్యులకు ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు. మండలం నుంచి జిల్లా జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన సునార్కని శ్యామ్, జిల్లా ఈసీ సభ్యుడిగా ఎన్నికైన మల్లేష్‌లను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం సంఘం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి.యు.డబ్ల్యూ. (ఐజేయూ) కమిటీ సభ్యులు, స్థానిక జర్నలిస్టులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)గర్భధారణ పూర్వ,గర్భస్థ పిండ ప్రక్రియ నియంత్రణ లింగ ఎంపిక నిషేధ చట్ట ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత తెలిపారు.బుధవారం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశానికి హాజరై జిల్లాలో పని చేస్తున్న స్కానింగ్ కేంద్రాలు,స్త్రీ వైద్య నిపుణుల దగ్గర ఉన్న స్కానింగ్ మిషన్ల ద్వారా,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఉన్న స్కానింగ్ మిషన్ల ద్వారా అందిస్తున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం,అడగడం చట్టరీత్యా నేరమని తెలిపారు.భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని సూచించారు.ఇందులో భాగంగా గర్భిణీల పర్యవేక్షణ,అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ల పర్యవేక్షణ,తనిఖీలు,రికార్డులు,సి సెక్షన్ ఆడిట్,తల్లులకు మహిళా సంఘాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ప్రతి స్కానింగ్ సెంటర్ లో లింగ నిర్ధారణ పిసిపి యాంటీ యాక్ట్ పుస్తకం,స్కానింగ్ మిషన్ల వివరాలు ప్రదర్శించాలని,స్కానింగ్ కేంద్రంలో ఎలాంటి ఫోటోలు ఉండరాదని,స్కానింగ్ కు వచ్చే గర్భిణులకు పూర్తి సౌకర్యాలు కల్పించాలని,లింగ నిర్ధారణపై అవగాహన కార్యక్రమాల గోడ ప్రతులను అతికించాలని,ఆసుపత్రి సర్టిఫికెట్లు,సేవల సంబంధిత రుసుముల వివరాలు గోడపై ప్రదర్శించాలని తెలిపారు.నూతన స్కానింగ్ మెషిన్ కొనడానికి ముందుగానే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలని,పాత మిషన్ తీసివేయాలన్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి అనుమతి తీసుకోవాలని,మూసివేసిన స్కానింగ్ సెంటర్ లో ఉన్న పరికరాలు,యంత్రాలను విక్రయించినట్లయితే కొనుగోలు చేసిన వారి సమాచారం అందించాలని తెలిపారు.జిల్లాలో భ్రూణ హత్యల నివారణకు కమిటీ సభ్యులందరు సహకారం అందించాలని తెలిపారు.స్కానింగ్ కేంద్రాలను సందర్శించి లోపాలు ఉన్న వారికి మెమోలు ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ అరుణశ్రీ,డాక్టర్ శ్రీదేవి,డాక్టర్ సుధాకర్,డాక్టర్ అభినవ్,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్,డిపిఓ ప్రశాంతి,సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు,సీనియర్ అసిస్టెంట్ హారిక,పలువురు వైద్యులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాకలో 108 మందికి రూ.26 లక్షల సీఎంఆర్ఎఫ్

### చెక్కుల పంపిణీ చేసినా:ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక (లోకల్ గైడ్) మే 20:దుబ్బాక నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 108 మంది లబ్ధిదారులకు సుమారు రూ.26 లక్షల ఆర్థిక



సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించడంలో సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటోందని తెలిపారు.ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో బైక్ దొంగ అరెస్ట్....

## 4మోటార్ సైకిళ్లు స్వాధీనం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మందమర్రి పట్టణంలో వరుస ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని మందమర్రి పోలీసులు ఎంతో చాకచక్యంగా బుధవారం అరెస్ట్ చేశారు.నిందితుడి వద్ద నుండి సుమారు 2లక్షల విలువైన 4మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.మందమర్రి సిఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం,శాంతినగర్‌కు చెందిన గటాడి లక్ష్మీనారాయణ ఒక పెట్రోల్ బంక్‌లో వర్కర్‌గా పనిచేస్తున్నాడు.సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో దొంగతనాల బాట పట్టాడని,పెట్రోల్ బంక్‌కు వచ్చే వాహనాలను గమనిస్తు,పట్టణంలో ఎక్కడైనా ఒంటరిగా,తాళం వేయకుండా నిర్లక్ష్యంగా పార్క్ చేసి ఉన్న బైక్‌లను లక్ష్యంగా చేసుకునేవాడని తెలిపారు.ఎవరూ లేని సమయం చూసి మాస్టర్ కీ లేదా ఇతర పద్ధతులతో లాక్ తీసి బైకులను దొంగిలించి పరారయ్యేవాడని,గత కొంతకాలంగా మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా బైకులు మాయమవుతుండటంతో బాధితుల ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు.ఉన్నతాధికారుల ఆదేశాలతో స్థానిక పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,బుధవారం విశ్వసనీయ సమాచారం రావడంతో పోలీసులు పట్టణంలో ముమ్మర తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న లక్ష్మీనారాయణను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు దొంగతనాలు వెలుగులోకి వచ్చాయని,మందమర్రి పరిధిలో తానే ఈ దొంగతనాలకు పాల్పడినట్లు నిందితుడు ఒప్పుకున్నాడని,అతనిచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బంది 4కేసులకు సంబంధించిన 4బైకులను రికవరీ చేసినట్లు సిఐ తెలిపారు.స్ప్లెండర్ ప్రో (ఎపి01ఈడి 6088),స్ప్లెండర్ ప్లస్(ఎపి01ఎస్8969),హెచ్ఎఫ్ డీలక్స్(టిఎస్01ఈబి1329),హెచ్ఎఫ్ డీలక్స్(టిఎస్19 బి4031) బైక్ లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.వరుస దొంగతనాల కేసును సకాలంలో చేదించి,నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న మందమర్రి ఎస్సై నరేష్,సిబ్బంది రాకేష్,మహేష్,చైతన్యలను మందమర్రి సిఐ ప్రత్యేకంగా అభినందించారు.నిందితుడిని కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

### వాహనదారులు జాగ్రత్తగా ఉండాలి...

వాహనదారులు తమ ద్విచక్ర వాహనాలను ఎక్కడపడితే అక్కడ కాకుండా సురక్షితమైన ప్రదేశాల్లో,సిసి కెమెరాల నిఘా ఉన్న చోట పార్క్ చేయాలని కోరారు.కేవలం హ్యాండిల్ లాక్ మాత్రమే కాకుండా విధిగా అదనపు లాకులు(డబుల్ లాక్) వేసుకోవడం ద్వారా బైక్ దొంగతనాలను అరికట్టవచ్చని సిఐ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రహదారి సైడ్ డ్రైనేజీ కాలువ పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ బానోత్ బుల్లి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మే 20 : :సింగరేణి మండల పరిధిలోని వెంకట్యతండాలో మెయిన్ రోడ్డు సైడ్ డ్రైనేజీ కాలువ పనులను స్థానిక సర్పంచ్ బానోత్ బుల్లి బుధవారం ప్రారంభించారు.కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సంఘం నిధులతో 350 మీటర్ల మేర కాలువ పనులను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధిలో భాగంగా విడతల వారీగా పనులను చేపడుతున్నట్లు తెలిపారు.వేసవి రీత్యా నీటి ఎద్దడి లేకుండా ప్రణాళిక సిద్ధం చేసి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోతు దేవుల నాయక్,ఉప సర్పంచ్ బానోత్ రమేష్,వార్డు సభ్యురాలు సంగీత,వాంకుడోత్ కిషన్,రవి తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు....

## నిల్వ,రవాణా ప్రక్రియలు పకడ్బందీగా చేపట్టాలి...

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)వరి ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు.బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం రామారావుపేటలోని రైస్ మిల్,కోటపల్లి మండలం సర్వాయిపేటలోని గోదాం,వేమనపల్లి మండల కేంద్రంలోని గోదాములను సందర్శించి ధాన్యం కొనుగోలు,నిల్వ,తరలింపు ప్రక్రియలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు,నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు,టార్పాలిన్ కవర్లు,తేమ యంత్రాలు,ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు.వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని,కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు,గోదాములకు తరలించాలని సూచించారు.రైస్ మిల్లుల నిర్వాహకులు కొనుగోలు కేంద్రాలనుండి వచ్చిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని,ఇందుకు అవసరమైన హమాలీల సంఖ్యను పెంచుకోవాలని తెలిపారు.రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో త్వరితగతిన సాధించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.లారీల యజమానులు ధాన్యం తరలింపులో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.గోదాములకు తరలించిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని,తదుపరి ఆదేశాల ప్రకారం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన అభిమన్యు రెడ్డి.



జడ్చర్ల మే 20 లోకల్ గైడ్.జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని అగ్రహారం పొట్లపల్లి గ్రామపంచాయతీలో ఎర్రోళ్ల రమేష్ (26) సంవత్సరాలు అనారోగ్యంతో మరణించారు.ఈ విషయాన్ని బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడు అభిమన్యు రెడ్డికి తెలుపగా ఆయన వెంటనే స్పందించి సంతాపం తెలిపి యువసేన సభ్యుల ద్వారా 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫయాజ్,శ్రీరాములు, భరత్ రెడ్డి,ప్రభాకర్,శివలింగం,ఏజాస్,యాదగిరి,సత్యం,యాదయ్య,తిరుపతి రెడ్డి,బాలకృష్ణ, చెన్నయ్య,శ్రీశైలం,బుజ్జి,గ్రామస్తులు,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు,తది తరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా,వేగంగా నిర్వహించాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.బుధవారం జన్నారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం,మొర్రిగూడలోని రాఘవేంద్ర రైస్ మిల్ గోదాం,చింతగూడలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా అవసరమైన లారీలను వెంటనే సమకూర్చాలని,రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని,హమాలీలు,లారీల సమన్వయంతో ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల

### కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.పురుషోత్తం రెడ్డి

### కొందుర్గు మండల ప్రజలకు ఒక వరం

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో చురుకుగా సాగుతున్న పనులు

### ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను పరిశీలించిన పురుషోత్తం రెడ్డి కాంగ్రెస్ బృందం



( లోకల్ గైడ్ కొందుర్గ్)రాష్ట్రంలో పేద విద్యార్థులందరికీ మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుందని కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.పురుషోత్తం రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండల కేంద్రంలో సుమారు 200 కోట్లతో ప్రభుత్వం నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణ పనులను పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు పరిశీలించారు. ఇటీవలే స్లాబ్ కార్యక్రమం పూర్తి చేశారని మరిన్ని పనులు చకచకా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల రూపకల్పనకు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పట్టుదలతో నియోజకవర్గానికి పాఠశాల మంజూరు కాగా ఎంతో ఉదారతతో వెనుకబడిన కొందూరు మండలానికి ఈ పాఠశాలను కేటాయించి తన ప్రేమాభిమానాన్ని ఈ ప్రాంతంపై చాటుకున్నారని పురుషోత్తం రెడ్డి వివరించారు. పనులు ఎంతో నాణ్యతతో జరుగుతున్నాయని ఈ ప్రాంతాన్ని అత్యంత విద్యాభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఈ ప్రాంతం ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు. వీర్లపల్లి శంకర్ శాసనసభ్యుడిగా అయినప్పటి నుండి ఇప్పటివరకు కొందుర్గు ఉమ్మడి మండల అభివృద్ధికి తన వంతు కృషి



చేస్తున్నారని ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువస్తున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉమ్మడి మండలంలో లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులకు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని త్వరలోనే భూసేకరణ తదితర పనులు కొనసాగే అవకాశం ఉందని ఈ ప్రాంతం భవిష్యత్తులో ఎంతో ఆర్థిక, విద్యాసంపదలు వెల్లివిరుస్తాయని అన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలను పరిశీలించిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, మాజీ ఎంపీటీసీలు మల్లేష్ గౌడ్, అంజి రెడ్డి, సీనియర్ నాయకులు రాములు గౌడ్, ఎస్సీ సెల్ నరేందర్,నరేందర్ గౌడ్, రాజ్ కుమార్,మాదారి నర్సింలు, శ్రీనువాస్ రెడ్డి, శివకుమార్, సిద్ధు, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## దేశంలో రాజ్యాంగంపై నిరంతరం దాడి : రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : దేశంలో రాజ్యాంగంపై నిరంతరం దాడి జరుగుతోందని లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. రాహుల్ గాంధీ బుధవారం తన పార్లమెంటరీ నియోజకవర్గమైన రాయ్‌బరేలీలో పర్యటించారు. అక్కడ నిర్వహించిన -బహుజన స్వాభిమాన్ సభ'లో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో రాజ్యాంగంపై నిరంతరం దాడి జరుగుతోందని, అది కేవలం ఒక సాధారణ పత్రం కాదని, డా.బి.ఆర్. అంబేద్కర్, మహాత్మాగాంధీ, వీరపాసి వంటి మహనీయుల సిద్ధాంతాలకు, అలాగే కేరళలో నారాయణ గురు, కర్ణాటకలో బసవన్న వంటి సంస్కర్తల కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. బుద్ధుడు, గురునానక్, కబీర్ వంటి వారి గొంతుకలు కూడా రాజ్యాంగంలో ప్రతిబింబించాయని, అలాంటి పత్రాన్ని తప్పక పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలు కేవలం మహనీయుల విగ్రహాలకు నివాళులు అర్పించడమే కాకుండా, రాజ్యాంగంపై మరియు అది సూచించిన భావజాలంపై దాడులు జరిగినప్పుడు వాటిని రక్షించుకునేందుకు ఎదురుతిరగాలని ఆయన పిలుపునిచ్చారు. భారతదేశం ప్రతి ఒక్కరిదీ అని, ఏ కులానికో, ఒక వ్యక్తికో, బిలియనీర్‌కో లేదా సంస్థకో చెందినది కాదని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల చేసిన పొదుపు సూచనలను ప్రస్తావిస్తూ, రాబోయే నెలల్లో ద్రవ్యోల్బణం తీవ్రంగా పెరుగుతుందని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఆహార ధాన్యాలు అన్నింటి ధరలు పెరుగుతాయని రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. విదేశాలకు వెళ్లవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేసిన ప్రధాని, ఆ వెంటనే తానే స్వయంగా ఐదు దేశాల పర్యటనకు వెళ్లారని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచడం, కులగణన నిర్వహించకపోవడం, కొందరు పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా వ్యవహరించడం ద్వారా ప్రధాని మోడీ రోజుకు 24 గంటలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని మండిపడ్డారు. దేశ ప్రయోజనాలను పణంగా పెట్టి అంబానీ, అదానీ వంటి పెద్ద పారిశ్రామికవేత్తల లాభాలకే ప్రభుత్వం ప్రాముఖ్యతనిస్తోందని ఆరోపించారు. అంతకుముందు రాయ్‌బరేలీ పర్యటనలో భాగంగా రాహుల్ గాంధీ విప్లవకారుడు వీరపాసికి ఘనంగా నివాళులర్పించారు. మహనీయులను స్మరించుకుంటున్నాం కానీ, వారి సిద్ధాంతాలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవడంలో వెనుకబడుతున్నామని, ఈ ధోరణి మారాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## ప్రధాని మోడి ని ప్రశ్నించిన జర్నలిస్టుకు చేదు అనుభవం ..!



మెటా : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నార్వే పర్యటన వేళ .... నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో అనూహ్య ప్రశ్న సంధించి వార్తల్లో నిలిచిన నార్వే మహిళా జర్నలిస్టు హెల్లే లింగ్ చేదు అనుభవం ఎదురైంది. ఆమె సోషల్ మీడియా ఖాతాలను నిలిపివేస్తూ మెటా షాక్ ఇచ్చింది. ఈ విషయాన్ని ఆమె కూడా ధ్రువీకరించారు. హెలె లింగ్ ట్వీట్ చేస్తూ .... తన ఖాతా నిలిపివేయబడటానికి ముందు రోజంతా తన ఇన్‌స్టాను యాక్సెస్ చేయలేకపోయానని తెలిపారు. "పత్రికా స్వేచ్ఛ కోసం చెల్లించాల్సిన చిన్న మూల్యమే ఇది, కానీ ఇలాంటి అనుభవం ఇంతకు ముందెప్పుడూ ఎదురు కాలేదు," అని ఆమె తన సస్పెన్షన్ నోటీసు స్క్రీన్ షాట్ షేర్ చేశారు. మెటా యాజమాన్యంలోని ప్లాట్‌ఫామ్స్ ద్వారా తనను సంప్రదించడానికి ప్రయత్నిస్తున్న వినియోగదారులకు, తన ఇన్‌స్టా, ఫేస్‌బుక్ ఖాతాలు రెండూ సస్పెండ్ అయ్యాయని మరో పోస్ట్‌లో లింగ్ తెలియజేశారు. తాను వీలైనంత ఎక్కువ మంది భారతీయులకు స్పందించాలనుకున్నా, కానీ ఇప్పుడు అది లేట్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. కానీ తన ఖాతాలు తిరిగి యాక్టివ్ అవుతాయనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. తన పోస్ట్‌కు ఆమె మెటాను కూడా ట్యాగ్ చేస్తూ రాశారు. కాగా, ప్రధాని మోడి పత్రికా సమావేశంలో తన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదంటూ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ బాగా వైరల్ అయింది. ఆమె ఫాలోవర్లు కూడా పెరిగారు. దీనిపై బిజెపి శ్రేణులు లింగ్‌పై విరుచుకుపడగా, పలువురు నెటిజన్లు విభిన్నంగా స్పందించారు.

## జనగణనలో కులగణనను చేర్చకూడదన్న పిటిషన్ కొట్టివేత




న్యూఢిల్లీ : జనగణనలో భాగంగా కులగణనను చేర్చకూడదన్న పిటిషన్ ను సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వమైనా రాష్ట్రంలో ఎంతమంది వెనుకబడిన వర్గాల వారు ఉన్నారు, ఎతమందికి సంక్షేమం అవసరమో తెలుసుకోవాలని, ఇది విధానపరమైన అంశమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం పేర్కొంది. 2027 జనగణనలో కుల గణన తప్పనిసరిగా భాగంగా ఉండాలా వద్దా అని నిర్ణయించడం కోర్టు పరిధిలోకి రాదని తెలిపింది. జనగణనలో కులగణన తప్పు కాదని వ్యాఖ్యానించింది. పిటిషనర్ సుధాకర్ గుమ్మల స్వయంగా దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు పైవిధంగా స్పందించింది. ఈ సమాచారాన్ని రాజకీయ నేతలు, కార్పొరేట్ సంస్థలు దుర్వినియోగం చేసేందుకు అవకాశం ఉందని, కుల గణన సమాచారం సేకరింపు సమర్థనీయం కాదని పిటిషన్ పేర్కొంది. 2011 వరకు జనగణనలో కేవలం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారిని మాత్రమే లెక్కించేవారు. 2027 జనగణన రెండవ దశలో కుల గణనను చేర్చనున్నట్లు ప్రభుత్వం పార్లమెంటుకు తెలిపింది. మొదటి దశలో, ప్రతి ఇంటికి సంబంధించిన గృహ పరిస్థితులు, ఆస్తులు, సదుపాయాలకు సంబంధించిన హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ (హెచ్ ఎల్ ఒ) సమాచారాన్ని సేకరించారు. రెండవ దశ జనగణనలో జనాభా సంబంధిత, సామాజిక-ఆర్థిక, సాంస్కృతిక, ఇతర వివరాలను సేకరించనున్నారు. దేశంలో చివరి సారిగా సమగ్ర దేశవ్యాప్త కుల గణనను 1931లో వలస పాలనలో నిర్వహించారు.

## మహిళ జలసమాధి ఘటనలో మరో విషాదం

యశవంతపుర: కర్ణాటకలో కొడగు జిల్లాలోని దుబారె ఏనుగుల సంరక్షణాకేంద్రంలో సోమవారం వృద్ధ ఏనుగును మరో ఏనుగు కావేరి నదీతీరంలో తోసేయడం, దాని కింద నలిగిపోయి తమిళనాడు పర్యాటకురాలు మృతిచెందిన ఘటనలో మరో విషాదం చోటుచేసుకుంది. కిందపడిన ఏనుగు మార్తాండ తీవ్రమైన గాయాలతో మంగళవారం తెల్లవారుజామున చనిపోయింది. కంచన్ అనే ఏనుగు దాడి చేయడంతో మార్తాండ కడుపులోకి దంతాలు దిగబడిపోయాయి. చెవుల వెనుక, కాళ్ల మీద సైతం తీవ్రమైన గాయాలయ్యాయి. వెనువెంటనే సమీప ఏనుగుల సాయంతో మార్తాడను బురద నుంచి పైకి లేపిదీశారు. తర్వాత పశువైద్యులు చికిత్స మొదలెట్టినా ఫలితంలేకుండా పోయిందని అటవీశాఖ పశు వైద్యాధికారి డాక్టర్ ముజీబ్ బృందం మంగళవారం ప్రకటించింది. సౌమ్య స్వభావిగా పేరుగాంచిన మార్తాండ మైసూరు దసరా జ్ఞాపకాలను గుర్తుచేసుకుని అటవీ సిబ్బంది, మావటీలు, జంతు ప్రేమికులు తీవ్ర విచారం వ్యక్తంచేశారు. 53 ఏళ్ల మార్తాండ బరువు 4,500 కేజీలు. మూడేళ్ల క్రితం హసన్ జిల్లాలోని ఆలూర్‌లో దీనిని అధికారులు బంధించి సంరక్షణాకేంద్రానికి తీసుకొచ్చి దీని ఆలనాపాలన చూస్తున్నారు. దీనిపై దాడిచేసిన 26 ఏళ్ల కంజన్ గజరాజును 2014లో అదేజిల్లాలోని ఏసలూర్‌లో బంధించి ఇక్కడికి పట్టుకొచ్చారు. మార్తాండపై దాడిచేసిన చంపడంతో ఇకపై దానిని మైసూర్ దసరా ఉత్సవాలకు పంపబోమని అధికారులు స్పష్టంచేశారు.

# తీరికూర్చుని త్రిభాషా సూత్రం




దేశంలో హిందీ భాషకు ఆధిపత్య స్థానం కల్పించాలనుకుంటున్న ప్రతిసారీ దక్షిణాదిలో... ముఖ్యంగా తమిళనాడులో వివాదం తలెత్తుతుండగా కేంద్ర మాధ్యమిక విద్యా మండలి (సీబీఎస్ఈ) కొత్త ఎత్తుగడతో ఆ భాషను ప్రతిష్ఠించదల్చుకున్నట్టు కనబడుతోంది. అందువల్లే శుక్రవారంనాటి ఆ సంస్థ మార్గదర్శకాలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. జాతీయ విద్యావిధానం--2020కి అనుగుణంగా జారీ చేసినట్టు చెబుతున్న ఈ మార్గదర్శకాల ప్రకారం ఇకపై విద్యార్థులు మూడు భాషలు నేర్చుకోవడం తప్పనిసరి. అందులో ఒకటి విదేశీ భాష. మిగిలిన రెండూ 'స్థానిక భాషలు'. త్రిభాషా సూత్రంగా పిలిచే ఈ విధానం వాస్తవానికి కొఠారీ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా రూపొందిన జాతీయ విద్యావిధానం--1968 నాటిదే. కేంద్రంలో ఏ పార్టీ లేదా కూటమి అధికారంలో ఉన్నా ఏదోవంకన హిందీని తీసుకొచ్చే ప్రయత్నం చేయటం రివాజైంది. ఉభయ తెలుగు రాష్ట్రాలతోసహా చాలా రాష్ట్రాలు త్రిభాషా సూత్రాన్ని అనుసరిస్తున్నా, తమిళనాడు మాత్రం తమిళంతోపాటు ఇంగ్లిష్ బోధన ఉండే ద్విభాషా సూత్రానికే కట్టుబడి ఉంది. విద్యార్థి దశలో వివిధ భాషలపట్ల ఆసక్తి, అనురక్తి పెంచి ప్రోత్సహించటంలో తప్పేం లేదు. కానీ ఆ వంకన ఒక భాష ఆధిపత్యాన్ని నెలకొల్పుదామనుకోవటమే సమస్య. ఇప్పటికైతే తల్లిదండ్రులు విద్యాసంవత్సరం మొదలై రెండునెలలు గడిచాక హఠాత్తుగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబడుతున్నారు. పునరాలోచన చేయకుంటే ఇది భాషా వివాదంగా మారినా మారొచ్చు. వచ్చే జూలైనుంచి అమల్లోకి రాబోతున్న ఈ విధానం సమస్యాత్మకమైనది. అన్నిటా ఇప్పటికే భాగంగా మారిన ఇంగ్లిష్‌ను ఇది 'విదేశీ భాష' గా గుర్తిస్తోంది. మన ప్రభుత్వాల ఉత్తరప్రత్యుత్తరాలు, జీవోలు, చట్టాలు... అన్నీ ఇంగ్లిష్‌లో ఉంటాయి. న్యాయస్థానాల్లో వాదప్రతివాదాలు మొదలుకొని తీర్పులవరకూ దాని వాడకం విస్తృతం. ఇక ఐఐటీ, ఐఐఎంలాంటి ఉన్నతశ్రేణి సంస్థల్లో చెప్పనవసరం లేదు. ఉన్నత చదువులకైనా, ఉద్యోగావకాశాలకైనా అదొక తప్పనిసరి అవసరం. ఈ దశలో ఇంగ్లిష్‌ను 'విదేశీభాష'గా గుర్తించటం వల్ల మన విద్యార్థులు జర్మన్, ఫ్రెంచ్, జాపనీస్, కొరియన్ వంటి భాషలు నేర్చు కొనే అవకాశాన్ని కోల్పోతారు. ప్రపంచవ్యాప్తంగావున్న తీవ్ర పోటీ పర్యవసానంగా ఉద్యో గార్థులు వారి వారి రంగాల్లో నైపుణ్యం సాధిస్తే సరిపోదు. ఇంటర్వ్యూల్లో దాన్ని సమర్థ వంతంగా వ్యక్తం చేయగలగాలి. ఏ ఉత్పత్తికైనా ప్రపంచవ్యాప్త మార్కెట్ ఏర్పడిన వర్తమానంలో ఇంగ్లిష్‌తోపాటు మరో విదేశీ భాష వస్తేనే ప్రాముఖ్యత. కానీ సీబీఎస్ఈ తీరుతో ఇంగ్లిష్ విడనాడితేనే మరో విదేశీ భాష సాధ్యం. ఉత్తరాదిన త్రిభాషా సూత్రం ఎంచక్కా అమలవుతోంది. వారు హిందీతోపాటు సంస్కృతాన్ని 'స్థానిక భాష'గా నేర్చుకుంటారు. 'విదేశీ భాష'గా ఇంగ్లిష్ ఉండనే ఉంది! దక్షిణాదిన మాత్రం స్థానిక భాషతోపాటు ఎంచుకోవటానికి హిందీ లేదా సంస్కృతం ఉంటాయి. సినిమాల ప్రభావంవల్ల సహజంగా అత్యధికులు హిందీని ఎంచుకుంటారు. దక్షిణాది రాష్ట్రాలు హిందీకి దాదాపు అలవాటుపడినట్టే... అటువైపువారు సైతం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం, ఒరియావంటి భాషల్లో ఏదో ఒకటి నేర్చుకోవటం తప్పనిసరి చేస్తే వివక్ష కనబడేది కాదు. పైగా ఇటువైపువారికి ఉత్తరాదిన ఉద్యోగావ కాశాలు లభించేవి. ౦

కానీ ఆ పని చేయరు. తొమ్మిదో తరగతికి వర్తింపజేస్తూ తీసుకొచ్చిన ఈ నిర్ణయం తీవ్ర గందరగోళాన్ని సృష్టిస్తోంది. 6 నుంచి 8వ తరగతి వరకూ వేరే విధంగా చదివినవారు ఇప్పుడు హఠాత్తుగా సంస్కృతమో, హిందీయో నేర్చుకుతీరాలి. అసలు పాఠ్యపుస్తకాలే లేని ప్రస్తుత స్థితిలో, కీలక మలుపు అనదగిన పదో తరగతినాటికి పిల్లలంతా ఆ భాషల్లో ప్రావీణ్యత సాధించటం సాధ్యమేనా? ఇప్పటికే ఒక యూనిట్ టెస్ట్ కూడా పూర్తయింది. 'ప్రస్తుతానికి' తొమ్మిదో తరగతివారికి ఆరో తరగతి పాఠ్యపుస్తకం వినియోగించాలనీ, టీచర్లుండరు గనుక రిటైరైనవారి సేవలను వినియోగించుకోవాలనీ సీబీఎస్ఈ చెబుతోంది. 'ఎలా రాసినా...' ఆ మార్కుల్ని పట్టించుకోబోమన్న సన్నాయి నొక్కులు అదనం. కానీ అన్నిటా 90 శాతంపైగా సాధించిన విద్యార్థి మార్కుల జాబితాలో ఇదొక దిష్టిచుక్కగా మిగలదా? సీబీఎస్ఈ ఇంతకూ ఏం సాధించదల్చుకుంది? ఇప్పటికైనా తెలివి తెచ్చుకుని ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.

# మోసకారితనం!

రైతే దేశానికి వెన్నెముక అని ఘనంగా ప్రసంగాలు దంచే మోడీ ప్రభుత్వం, ఆచరణలో అన్నదాతలను అడుగడుగునా ఆశాభంగానికి గురిచేస్తోంది. పెట్టుబడులు, ఎరువుల ధరలు ఏటేటా 20 -- 30 శాతానికి పైబడి పెరిగిపోతుంటే, కనీస మద్దతు ధరల ప్రకటన మాత్రం ఇంకా అరకొరగానే అఘోరిస్తోంది. బుధవారం నాడు కేంద్ర ప్రభుత్వం 13 రకాల పంటలకు ప్రకటించిన మద్దతు ధరలు కంటితుడుపు చర్య కన్నా అధ్వానం. వాస్తవ పరిస్థితుల పట్టింపు లేకుండానే ఏదో తూతూమంత్రపు తంతుగా ఉంది. రెండు వారాల క్రితం ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిన లెక్కలు తాజాగానే ఉన్నాయి. ఆ భారాన్ని తట్టుకునే స్థాయిలోనైనా పంటలకు కనీస మద్దతు లేకపోవటం రైతుల పట్ల పాలకుల నిర్లక్ష్యాన్ని, నిర్వీచీతనాన్ని తేటతెల్లం చేస్తోంది. 2026-27 సీజనుకు గానూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు క్షేత్రస్థాయి పరిశీలనను గానీ, రైతు సంఘాల విజ్ఞప్తులను గానీ కొంతమాత్రంగానైనా ప్రతిబింబించటం లేదు. గతేడాదితో పోలిస్తే ఎరువులు, పురుగుల మందుల ధరలు 30 శాతం దాకా పెరిగాయి. ట్రాక్టరు, ఇతర యంత్ర ఉపకరణాల నిర్వహణ వ్యయం, అద్దెలూ పెరిగాయి. త్వరలో డీజిలు ధర పెరగనుందన్న వార్తలు వస్తూనే ఉన్నాయి. అమెరికా సృష్టించిన యుద్ధ బీభత్సం ఇప్పటికే ఎరువులు, ఇతర సామగ్రి ప్రియం అయిపోవటానికి కారణమైంది. ఎల్ నినో పరిస్థితులు ఏర్పడి, ఈ ఏడాది వర్షపాతం తగిన స్థాయిలో ఉండకపోవొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రైతాంగం పట్ల ప్రేమ ఉన్న ఏ ప్రభుత్వమైనా ఏం చేయాలి? దేశంలో 60 శాతం గ్రామీణ ప్రాంతానికి ఆదరువుగా నిలుస్తున్న వ్యవసాయానికి వెన్నుదన్నుగా నిలవాలి. రైతుకు భరోసా ఇచ్చే సహాయ సహకారాల ప్రణాళికతో ముందుకు రావాలి. కానీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ రైతులను మార్కెట్టుకు, పరిస్థితులకు వదిలేసి, చోద్యం చూస్తున్నాయి. కాబట్టే, ఇప్పటికే యుద్ధం కారణంగా నెలకొన్న పరిస్థితులకు వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు ఆగిపోయి, మన రైతులు దారుణంగా నష్టపోయారు. దానికి ముందు అమెరికా విధించిన టారిఫ్‌లకూ అన్నదాతలు బలయ్యారు. అప్పుడూ, ఇప్పుడూ మోడీ




ప్రభుత్వం కళ్లప్పగించి చూస్తోంది తప్ప, రైతులను ఆదుకునే ఆచరణకు పూనుకోలేదు. అలాంటి స్పృహ కొంత ఉన్నా, క్వింటా ధాన్యానికి గతేడాది కన్నా రూ.72లు మాత్రమే పెంచి, చేతులు దులుపుకొని ఉండేది కాదు. మొక్కజొన్నకు రూ.10 లు, పెసలుకు రూ.12 లు మాత్రమే విదిల్చి ఉండేది కాదు. కొన్ని పంటల ధరలు వందల్లో పెంపు కనిపిస్తున్నా, పెరిగిన ఖర్చుతో పోలిస్తే మద్దతు అనేది ప్రహసనంగానే అనిపిస్తోంది. నిజానికి ఆహార పంటల సాగు చాలా కాలంగా సంక్షోభంలో ఉంది. స్వామినాథన్ కమిషన్ సూచించిన మద్దతు ధర ఫార్ములా సి2 ప్లస్ 50 శాతం అనేది అమలు చేస్తే కొంతలో కొంత ఊరట. రైతు వివిధ రూపాల్లో పెట్టిన పెట్టుబడిని, ఇంటిల్లిపాది శ్రమను సాగు వ్యయంగా లెక్కించి, దానికి 50 శాతం జోడించి- పంట ధర నిర్ణయించాలనేది ఈ ఫార్ములా సారాంశం! పాలకులు దీనిని పట్టించుకోకపోగా, సాగు భారాన్ని మరింత పెంచే చర్యలు చేపడుతున్నారు. గతేడాది మోడీ ప్రభుత్వం ఎరువుల సబ్సిడీకి బడ్జెట్లో కేటాయించిందే తక్కువ అనుకుంటే, ఆ తరువాత 16 వేల కోట్ల మేర నిధులకు కోత పెట్టింది. అలాగే, మద్దతు ధరల అమలుపై ఎలాంటి పర్యవేక్షణా చేపట్టకుండా మార్కెట్ శక్తుల ఇష్టానుసారానికి వదిలేస్తోంది. లోపభూయిష్టమైన, నిర్లక్ష్యపూరితమైన ఈ బాధ్యతారాహిత్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ స్వస్తి పలకాలి. అభివృద్ధి చెందిన దేశాలు వ్యవసాయోత్పత్తులకు పెద్దఎత్తున రాయితీలు, ప్రోత్సాహకాలు ఇచ్చి ముందుకు సాగుతుంటే, భారత రైతాంగానికి భారాల ముకుతాడు వేయటం దారుణం. దేశ సౌభాగ్యానికి, ఆరోగ్యానికి రైతు ఒక కీలకమైన పాత్రధారి అని గుర్తించి, వ్యవసాయ రంగాన్ని బలంగా నిలబెట్టటానికి చిత్తశుద్ధితో వ్యవహరించాలి. గట్టి చేతలు లేని ప్రతి వట్టి మాటా మోసకారితనంగానే మిగులుతుంది!

# లోపభూయిష్టం 'సర్'

దేశంలో వివాదాస్పదమై ఇంకా సుప్రీం కోర్టు ముందున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియను ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు మరో 16 రాష్ట్రాల్లో, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో చేపడతామన్న భారత ఎన్నికల సంఘం ప్రకటన ఆందోళన కలిగిస్తోంది. ఎస్ ఐ ఆర్ మూలంగా పశ్చిమ బెంగాల్ లో 90 లక్షల మంది ఓట్లు తొలగించారు. ఆ రాష్ట్ర ఎన్నికలపై ఎస్ ఐ ఆర్ ప్రభావం మెండుగా ఉందని లోకం కోడై కూసింది. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ జరిగిన 105 సీట్లలో బిజెపి గెలవగా వాటిలో 35 సీట్లలో ఎస్ ఐ ఆర్ తొలగించిన ఓట్ల కన్నా తక్కువ మార్జిన్ తో బిజెపి గెలిచింది. ఇప్పుడా సీట్లలో ఓడిన అభ్యర్థులు కోర్టులో కేసులు దాఖలు చేస్తున్నారని వార్తలొస్తున్నాయి. ఓటర్ల జాబితా అక్రమాల్లో ఎస్ ఐ ఆర్ ను కారణంగా చూపితే ఆ కేసుల్ని విచారిస్తామని గతంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తే ప్రకటించియున్నారు కూడా! ఎస్ ఐ ఆర్ అమలులో లోపాలున్నాయన్న విషయం బహిరంగ రహస్యం. సాక్షాత్తు సుప్రీంకోర్టు బెంగాల్ లో ఎస్ ఐ ఆర్ ట్రిబ్యునళ్లకు విచారణాధికారులుగా న్యాయాధికారులను నియమించింది. అంతకు ముందు ఎస్ ఐ ఆర్ అమలు చేసిన బీహార్, తమిళనాడు, కేరళం తదితర రాష్ట్రాల్లోనూ అక్రమాలు జరిగాయి. అటువంటి ఎస్ ఐ ఆర్ ను ఇప్పుడు మూడవ దశ పేరిట అమలుకు పూనుకోవడం దారుణం. అంతేగాక బెంగాల్ ఎన్నికల ప్రక్రియ ఎంతో లోపభూయిష్టంగా జరిగిందన్నది నగ్న సత్యం. ఆ రాష్ట్ర సి ఈ ఓ గా పని చేసిన పెద్దమనిషి బిజెపి అధికారానికి వచ్చాక అమాంతం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కావడం అందుకో తార్కాణం. అసలు ఈ ఎస్ ఐ ఆర్ ను ముందుకు తెచ్చిన ప్రస్తుత ఎన్నికల ప్రధాన కమిషనర్ పార్లమెంటులో అభిశంసనను సైతం ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. ఏ విధంగా చూసినా ఎస్ ఐ ఆర్ ఒక వివక్షా పూర్వక ప్రక్రియ. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ కీలకమైనది.

ఎన్నికలకు ప్రాతిపదిక ఓటరు జాబితా. అది లోపరహితంగా ఉంటేనే ఎన్నిక సక్రమం అవుతుంది. అలాగే ఎన్నికల నిర్వాహకులు




నిరపేక్షంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. కానీ బిజెపి అధికారానికి వచ్చాక మిగతా రాజ్యాంగ వ్యవస్థల మాదిరిగా ఎన్నికల కమిషన్ ను కూడా తమ పరివారంతో నింపేసుకున్నారు. ఆ క్రమంలోనే సిఈసి నియామకం కూడా! అసలు నియామక ప్రక్రియలోనే తిరకాసు ఉంది. గురువారం నాడు జరిగిన విచారణలో సాక్షాత్తూ సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా వ్యాఖ్యల్లోనూ అది దాగుంది. ప్రధాని అధ్యక్షతన గల ఎంపిక కమిటీలో తటస్థులు ఒక్కరైనా లేరన్న నగ్న సత్యాన్ని ఆయన ప్రస్తావించారు. దానికి సమాధానం ఇవ్వాల్సిన అటార్నీ జనరల్ సుప్రీం కోర్టు మరో పార్లమెంటు ఛాంబర్ కాలేదని అడ్డగోలు వాదనలు చేయడం విస్తుగొలుపుతోంది. మొదటి రెండు రౌండ్లలో తీవ్ర అవకతవకలు జరిగిన ఎస్ ఐ ఆర్ అమలును వెంటనే ఉపసంహరించాలి. ఇప్పటికే పలు ఆరోపణల్లో చిక్కుకొని సుప్రీం కోర్టు ఎదుట కేసు, పార్లమెంటు ముందు అభిశంసన పెండింగ్ లో ఉన్న సి ఈ సి కి మూడవ దశ ఎస్ ఐ ఆర్ ప్రకటించే నైతిక అధికారం కూడా లేదన్న పరిశీలకుల వ్యాఖ్యల్ని ఎవరూ కొట్టి పారెయ్యలేరు. ఇతర రాష్ట్రాలన్నిటి ఎస్ ఐ ఆర్ అమలు అనుభవమూ అవకతవకల మయమే కనుక తెలుగు రాష్ట్రాల్లో దాని అమలును నిలిపివేయాలి. బిజెపి యేతర రాజకీయ పార్టీలు ఈ లోపభూయిష్ట విధానాన్ని ప్రతిఘటించాలి. ప్రజాస్వామ్యానికి మూలమైన ఎన్నికల ప్రక్రియను తొత్తడం చేసే ఎస్ ఐ ఆర్ ను ప్రజలు వ్యతిరేకించాలి. ఆ దిశగా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టాలి.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\
Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\